www.peoplesnews.in

# హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక

ప్రజల గొంతుక...

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 68 గురువారం, జూలై 23, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad





### ఓటరు జాబితాలో పేరు లేకపోతే

# ప్రభుత్వ పథకాలు రావు

## కొడంగల్‌లో 78 శాతం మాత్రమే ఎస్ఐఆర్‌లో నమోదు

**హైదరాబాద్ :** బీజేపీ, బీఆర్ఎస్‌లు చేసిన తప్పులను ప్రశ్నిస్తున్నందుకే తనపై కుట్ర చేస్తున్నారని సీఎం రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఆ రెండు పార్టీలు వేరు కావొచ్చు కానీ, వాళ్ల లక్ష్యం మాత్రం ఒక్కటేనని చెప్పారు. తాను ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తున్న కొడంగల్ నియోజకవర్గ కేంద్రంలో ఓటరు జాబితా సమగ్ర సవరణపై బీఎల్ఏలతో నిర్వహించిన సమావేశంలో సీఎం మాట్లాడారు. ఓట్లు తొలగిద్దామని చూస్తున్నారు : ప్రతి పేదవాడికి మంచి చేసేందుకు కృషి చేస్తున్నామన్న సీఎం రేవంత్ రెడ్డి, ఈక్రమంలో రోజుకు 18 గంటలు పనిచేసినా సమయం సరిపోవట్లేదన్నారు. కొడంగల్‌లో నేరుగా ఎదుర్కోలేక తనను దెబ్బతీసేందుకు కాంగ్రెస్‌కు ఓట్లు వేసిన వాళ్ల ఓట్లు తొలగించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కొడంగల్‌లో దెబ్బతీస్తే రాష్ట్ర స్థాయికి రాలేడు అని ఆలోచిస్తున్నారని చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీలు 90 శాతం కాంగ్రెస్‌కు ఓట్లు వేస్తారని, వారి ఓట్లు తొలగిద్దామని చూస్తున్నారని ఆరోపించారు. కొడంగల్‌లో 78 శాతం మంది సర్ ప్రక్రియలో పాల్గొన్నారని తెలిపారు. మిగిలిన 22 శాతం ఓట్లు నమోదు చేయించాలని అధికారులకు సూచించారు. 'సర్‌లో కేవలం మైనార్టీల ఓట్లే తొలగిస్తున్నారనే ఒక అపోహ ఉంది. బీజేపీ, బీఆర్?ఎస్? వాళు కలిసి ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల ఓట్లు తొలగిస్తున్నారు. ఎందుకంటే ఎస్సీలు, ఎస్టీలు, మైనార్టీలు 90 శాతం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తరు, లెక్క గట్టి గంప గుత్తగా తీసి ఈ ఓట్లను బయట పడేసి రేవంత్ రెడ్డి సంగతి చెప్పొచ్చని అనుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీని దెబ్బతీయాలని బీజేపీ, బీఆర్ఎస్‌లు ఒక్కటై పేదల ఓట్లు తొలగించే ప్రయత్నం చేస్తున్నాయి. ఎందుకంటే ఇక్కడ బీజేపీ ఉన్నది లేదు, ఊడేది లేదు. బీజేపీ, బీఆర్?ఎస్? ఒక్కటై మనతో కొట్లాడలని వాళ్ల కుట్ర. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ వాళ్లే బీజేపీకి ఓట్లు వేయించారు. వీటిన్నింటిని తిప్పి కొట్టాలంటే గ్రామంలో ఉన్న వారి వల్లనే అవుతుంది" –రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి ఆధారాలు చూపి నమోదు చేసుకోండి : ఓటర్లతో బీఎల్ఏలు ఎస్ఐఆర్ తప్పకుండా నమోదు చేయించాలన్న సీఎం, ఓటరు జాబితాలో పేరు లేకపోతే ప్రభుత్వ సంక్షేమ పథకాలు రావని చెప్పారు. గతంతో పోలిస్తే సరైన వివరాలు లేకపోతే పక్కన పెడతారన్న ఆయన అనుమానాస్పదంగా ఉంటే సరైన ఆధారాలు చూపి ఓటర్లుగా నమోదు చేసుకోవాలని సూచించారు. వచ్చే ఎన్నికల్లో ఓటు వేసే వారి జాబితా ఇప్పుడే నిర్ణయం అవుతోందని, కొడంగల్ నియోజకవర్గంలో అర్హులైన వారి ఓట్లు తొలగించేందుకు వీల్లేదని తేల్చి చెప్పారు.




### రాహుల్‌గాంధీ, విపక్షనేతల అరెస్టుకు నిరసనగా కాంగ్రెస్

# చలో లోక్‌భవన్



**హైదరాబాద్ :** ఢిల్లీలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఇతర ప్రతిపక్ష నాయకుల అరెస్టును నిరసిస్తూ హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ చేపట్టిన "చలో లోక్‌భవన్" ర్యాలీ స్వల్ప ఉద్రిక్తతకు దారితీసింది. నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం నుంచి లోక్‌భవన్ వరకు చేపట్టిన ర్యాలీని లోక్‌భవన్ సమీపంలో పోలీసులు మధ్యలోనే అడ్డుకుని కాంగ్రెస్ ముఖ్య నాయకులను అదుపులోకి తీసుకున్నారు. భారీ బందోబస్తు ఏర్పాటు చేసి లోక్‌భవన్ పరిసరాలను పూర్తిగా పోలీసులు తమ ఆధీనంలోకి తీసుకున్నారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ, ఇతర కాంగ్రెస్ నేతల అరెస్టుకు నిరసనగా ఏఐసీసీ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ నిరసన కార్యక్రమాలు చేపట్టింది. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నెక్లెస్ రోడ్డులోని ఇందిరాగాంధీ విగ్రహం వద్ద నుంచి లోక్‌భవన్ వరకు ర్యాలీ నిర్వహించారు. పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే దానం నాగేందర్ తదితరులు సంకెళ్లు వేసుకుని నిరసన వ్యక్తం కాంగ్రెస్ ర్యాలీని దృష్టిలో ఉంచుకుని నెక్లెస్ రోడ్డు నుంచి లోక్‌భవన్ వరకు పోలీసులు కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో మొదలైన ర్యాలీని లోక్‌భవన్ సమీపంలో ప్రధాన కూడలి వద్దే పోలీసులు అడ్డుకున్నారు. ముందే మూడంచెల భద్రతా ఏర్పాట్లు చేసిన పోలీసులు ర్యాలీని నిలిపివేశారు. పోలీసుల అడ్డుకట్టను దాటేందుకు కొందరు కార్యకర్తలు ప్రయత్నించడంతో స్వల్పంగా ఉద్రిక్తత నెలకొంది. వెంటనే పోలీసులు వారిని అదుపులోకి తీసుకుని అరెస్టు చేశారు. పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని అప్పటికే మోహరించిన పోలీసు బలగాలకు అదనంగా పంజాగుట్ట పోలీసు స్టేషన్ నుంచి సిబ్బందిని, మహిళా కానిస్టేబుళ్లను రప్పించి భద్రతను మరింత కట్టుదిట్టం చేశారు.

### అర్హులైన ఒక్క ఓటరు కూడా జాబితా నుంచి

# తొలగిపోకూడదు




**హైదరాబాద్ :** బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఎస్ ఐఆర్ ) కార్యక్రమాల పర్యవేక్షణ కమిటీతో బుధవారం నందినగర్‌లోని తన నివాసంలో సమీక్ష నిర్వహించారు. ఎమ్మెల్సీ ఎల్. రమణ ఆధ్వర్యంలోని కమిటీ రాష్ట్రవ్యాప్తంగా కొనసాగుతున్న ఎస్ఐఆర్ కార్యక్రమాల పురోగతి, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను కేటీఆర్‌కు వివరించింది. అనంతరం కమిటీకి ఆయన పలు కీలక సూచనలు చేశారు.

రాష్ట్రంలో లక్షల మంది ఓటర్ల పూర్తి వివరాలు అందుబాటులో లేకపోవడంతో వారిలో చాలామందిని నోటీసులు జారీ చేసే విభాగంలో చేర్చారని కేటీఆర్ పేర్కొన్నారు. అలాంటి ఓటర్లకు నోటీసులు అందిన వెంటనే పార్టీ శ్రేణులు వారికి అవసరమైన మార్గనిర్దేశం చేసి, అర్హులైన వారి పేర్లు ఓటరు జాబితా నుంచి తొలగిపోకుండా చూడాలని సూచించారు. ఈ మొత్తం ప్రక్రియలో అర్హులైన ఒక్క ఓటరు కూడా మిస్ కాకూడదని, అదే సమయంలో డూప్లికేట్ లేదా అనర్హ ఓటర్లు జాబితాలో ఉండకుండా చూడాలని కేటీఆర్ స్పష్టం చేశారు. ఆగస్టు 3వ తేదీ వరకు పార్టీ నాయకులు, కార్యకర్తలు పూర్తిస్థాయిలో ఈ కార్యక్రమంలో నిమగ్నం కావాలని సూచించారు. ఆగస్టు 10న డ్రాఫ్ట్ ఓటరు జాబితా విడుదలైన తర్వాత అసలు పని ప్రారంభమవుతుందని పేర్కొన్న కేటీఆర్, జాబితాలో పేర్లు ఉన్నవారు, లేనివారిని క్షుణ్ణంగా పరిశీలించాలని తెలిపారు. డూప్లికేట్ ఓటర్ల తొలగింపు, అర్హులైన వారి పేర్ల నమోదు కోసం క్లెయిమ్స్ అండ్ అబ్జెక్షన్స్ ప్రక్రియపై ప్రత్యేక దృష్టినియోజకవర్గ ఇంచార్జీలు, సభ్యత్వ ఇంచార్జ్‌లు, జనరల్ సెక్రటరీలు, కోఆర్డినేటర్లు పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఉండేలా, అనర్హులు లేదా డూప్లికేట్ ఓటర్లు చోటు చేసుకోకుండా చర్యలు తీసుకోవాలని కేటీఆర్ ఆదేశించారు.

### విద్యార్థులు, రాహుల్‌కు మద్దతుగా ప్రతి రోజు నిరసనలు



**సంగారెడ్డి, జులై 22:** మూడో సారి ప్రధానిగా నరేంద్ర మోదీ బాధ్యతలు చేపట్టిన తర్వాత కూడా యువతకు ఉద్యోగాలు ఇవ్వలేదని టీ పీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ టి. జగ్గారెడ్డి విమర్శించారు. బుధవారం సంగారెడ్డిలో విలేకర్లతో ఆయన మాట్లాడుతూ.. గత మూడు రోజులుగా ఢిల్లీలో నీట్ పేపర్ లీక్‌పై విద్యార్థులు ఆందోళనలు చేస్తున్నారని పేర్కొన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలంటూ వేలాది మంది యువత ఆందోళన బాట పట్టారని చెప్పారు. ఆందోళనకు దిగిన వారిని దారుణంగా రక్తం వచ్చేలా కొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ.. ప్రధాని మోదీ నివాసాన్ని ముట్టడిస్తే.. ఆయన్ని కూడా అరెస్ట్ చేశారని అన్నారు.

### దేశ వ్యవస్థ అక్రమాలకు అడ్డాగా మారింది- ఈ దశాబ్దంలో

# 152 పరీక్షల పత్రాలు లీక్

◆ **నీట్ అంశం, ప్రతిపక్షాల ఆందోళనలపై కాంగ్రెస్ ఎంపీ సమావేశం**



**ఢిల్లీ :** ఒకప్పుడు ప్రపంచంలోనే అత్యుత్తమమైనదిగా పేరుగాంచిన మన దేశ విద్యా వ్యవస్థ, నేడు అక్రమాలకు నిలయంగా మారిందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్? గాంధీ ధ్వజమెత్తారు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీకి వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసన తెలుపుతున్న వారిపై లాఠీఛార్జి చేయడం దారుణమన్నారు. అలాగే దశాబ్ద కాలంలో 152 పరీక్షల పత్రాలు లీక్ అయ్యాయని, 7.50 కోట్ల మంది విద్యార్థులు నష్టపోయారని ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు ఎంత నష్టపోయినా, ఈ ప్రభుత్వం లెక్కచేయట్లేదని మండిపడ్డారు. పారదర్శకమైన విద్యా వ్యవస్థ కావాలని, డిమాండ్లు పరిష్కరించాలని మాత్రమే యువత కోరుతోందని తెలిపారు. ఏఐసీసీ ప్రధాన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో రాహుల్ గాంధీ ఈ మేరకు వ్యాఖ్యానించారు. లాఠీఛార్జ్‌లో విద్యార్థులు గాయపడడం సహా వారి ఆక్రందనకు సంబంధించిన దృశ్యాలను మీడియాకు ప్రదర్శించారు. "గత పదేళ్లలో 152 సార్లు ప్రశ్నపత్రాల లీకేజీ ఘటనలు జరిగాయి, కానీ ఒక్కరికి కూడా శిక్ష పడలేదు. అంటే ఎవరో ఒకరు లేదా ఒక బృందం మన విద్యా వ్యవస్థను, అంటే దేశపు అత్యంత విలువైన ఆస్తిని నాశనం చేసి, మన విద్యార్థుల జీవితాలను దెబ్బతీశారు. మరి ప్రభుత్వం ఏం చేస్తోంది? శిక్షలు మాత్రం పడడంలేదు. నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంలో విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాల్సిందే. అలాగే, ఢిల్లీలో విద్యార్థులపై లాఠీఛార్జ్ చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి. ఈ మొత్తం వ్యవహారంపై ప్రధాని మోదీ విద్యార్థులకు క్షమాపణలు చెప్పాలి. పరీక్షల విధానంలో మార్పులు తీసుకురావాలి. నిరసనలో జరిగిన గాయాల గురించి బాధపడటం లేదు, ఇంకా ఎన్ని దెబ్బలకైనా సిద్ధం. కానీ, విద్యార్థులకు జరుగుతున్న నష్టం విషయంలోనే బాధ కలుగుతోంది. అందుకే విద్యార్థుల డిమాండ్లకు మద్దతుగా ఆందోళనలో పాల్గొన్నాం. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులపై లాఠీఛార్జ్ చేస్తున్నారు, జలఫిరంగులు వాడుతున్నారు. ఆందోళన చేసేవాళ్లు, ఉగ్రవాదులు, సంఘవిద్రోహ శక్తులు కాదు. విద్యార్థులంటే మన దేశ భవిష్యత్, మన ఆశలు."

### భోగాపురం ఎయిర్‌పోర్ట్

# ప్రారంభోత్సవానికి రండి



**న్యూఢిల్లీ, జులై 22:** ప్రధాన మంత్రి నరేంద్ర మోదీతో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆగస్టు 1న భోగాపురం విమానాశ్రయం ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ప్రధానిని ఆహ్వానించారు. ఎయిర్‌పోర్టు ప్రారంభోత్సవానికి వచ్చేందుకు ప్రధాని మోదీ అంగీకరించినట్లు తెలుస్తోంది. సుమారు 30 నిమిషాలకు పైగా చంద్రబాబు, మోదీ ముఖాముఖీ భేటీ అయ్యారు. దేశ, రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై ఇరువురి మధ్య సుదీర్ఘ చర్చలు జరిగినట్లు సమాచారం. చంద్రబాబుతో పాటు కేంద్రమంత్రులు రామ్మోహన్ నాయుడు, శ్రీనివాసవర్మ, ఎంపీలు లావు శ్రీకృష్ణ దేవరాయలు, కలిశెట్టి అప్పలనాయుడు కూడా ప్రధానిని కలిశారు. ప్రధానితో చంద్రబాబు భేటీ సందర్భంగా ఆసక్తికర సన్నివేశం జరిగింది. టీడీపీ ఎంపీ అప్పలనాయుడిని భోగాపురం విమానాశ్రయం ఉన్న స్థానిక ఎంపీ అంటూ ప్రధాని మోదీకి ఆత్మీయంగా పరిచయం చేశారు. 'అప్పలనాయుడు నాకు తెలుసు... ఆయన ప్రతిరోజూ సైకిల్‌పై పార్లమెంటుకు వస్తున్నారు' అంటూ ఎంపీని ప్రధాని అభినందించారు. ప్రధానితో భేటీ అనంతరం కేంద్ర మంత్రి పీయుష్ గోయల్‌తో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. సుమారు 50 నిమిషాలు పాటు జరిగిన సమావేశంలో ఏపీకి కొత్త పారిశ్రామిక ప్రాజెక్టులు, పొగాకు, ఆక్వా రైతుల సమస్యలపై చర్చించినట్లు తెలుస్తోంది. ఆపై కేంద్ర పట్టణాభివృద్ధి, గృహ నిర్మాణ శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో ముఖ్యమంత్రి చంద్రబాబు సమావేశమయ్యారు.

### లాఠీలు కాంగ్రెస్‌కు కొత్త కాదు. దేశాన్ని దోచుకుంటుంటే


# చూస్తూ ఊరుకోం



**వికారాబాద్, జులై 22:** అంబేద్కర్ అందించిన రాజ్యాంగం సాక్షిగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీపై కేంద్ర ప్రభుత్వ, పోలీసుల పాశవిక దాడికి ఖండిస్తున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. (బుధవారం) కొడంగల్ అంబేద్కర్ చౌరస్తాలో చేపట్టిన ధర్నా కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. నీట్ పరీక్ష పేపర్ లీక్‌తో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందన్నారు. బీజేపీ అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ప్రశ్నపత్రాలను ఆ పార్టీ నాయకులు అమ్ముకుని.. విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడారని మండిపడ్డారు. ధర్మేంద్ర ప్రధాన్‌ను అరెస్టు చేసి, పేపర్ లీక్ చేసిన వాళ్లను జైల్లో పెట్టాల్సింది పోయి.. విద్యార్థులపై పాశవిక దాడి జరిపారని ఫైర్ అయ్యారు. ఆడపిల్లలపై దాడి చేశారని.. విద్యార్థుల తలలు పగలగొట్టారని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. పదుల సంఖ్యలో విద్యార్థులు కనిపించడం లేదని, వారిని ఎక్కడికైనా తీసుకెళ్లారా? లేక కిడ్నాప్ చేశారో తెలియదన్నారు. విద్యార్థులకు మద్దతుగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ.. ప్రధాని ఇంటి ముందు నిరసన చేపట్టారని తెలిపారు. ప్రజాస్వామ్యంలో నిరసన తెలపడం అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన హక్కు అని చెప్పుకొచ్చారు. ఖర్గేను నియమించారు తప్ప పదవులు తీసుకోలేదని చెప్పుకొచ్చారు.

### బీజేపీ కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత..

# రామచందర్ రావు అరెస్ట్



**హైదరాబాద్, జులై 22 :** గాంధీభవన్ ముట్టడికి బీజేపీ పిలుపు ఇచ్చింది. ఈ నేపథ్యంలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు, ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో బీజేపీ నేతలు పోలీసుల చర్యలను వ్యతిరేకిస్తూ నిరసనకు దిగారు. నేతల అరెస్టుల సందర్భంగా పోలీసులకు, బీజేపీ కార్యకర్తలకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యాలయం పరిసర ప్రాంతాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో భద్రతను పోలీసులు మరింత కట్టుదిట్టం చేశారు. బీజేపీ నాయకుల అరెస్టుపై పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాగా, ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నివాసం ఎదుట నిన్న (మంగళవారం) కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆందోళన చేశారు. దీనికి నిరసనగా బీజేపీ అగ్రనేతలు గాంధీభవ న్‌ను ముట్టడించాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో బీజేపీ కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో అక్కడికి చేరుకోవడంతో హై టెన్షన్ నెలకొంది. ఇక, కరీంనగర్‌లో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కార్యాలయం వద్ద కూడా ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు, కార్యకర్తలు బండి సంజయ్ కార్యాలయం వైపు దూసుకెళ్లేందుకు ప్రయత్నించారు. ఈ నేపథ్యంలో అక్కడ భారీగా పోలీసులు మోహరించారు. కాంగ్రెస్ నేతలను అడ్డుకునే క్రమంలో కొంతసేపు ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి.

గురువారం,
జూలై 23, 2026 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 2

# వెంకటాపూర్‌లో రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసుల ప్రత్యేక చర్యలు

- ●బ్లాక్ స్పాట్‌ల వద్ద హెచ్చరిక ఫ్లెక్సీలు, సూచిక బోర్డుల ఏర్పాటు
- ●వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పోలీసుల విజ్ఞప్తి




**(వెంకటాపూర్,)ములుగు జిల్లా ప్రతినిధి జూలై 22 (పీపుల్స్ న్యూస్)**
ములుగు జిల్లాలో ఇటీవల పెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని జిల్లా ఎస్పీ శ్రీ రామ్నాథ్ కేకన్, ఐపీఎస్ ఆదేశాల మేరకు, ములుగు డీఎస్పీ రవీందర్ పర్యవేక్షణలో వెంకటాపూర్ మండలంలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మండల పరిధిలో తరచుగా ప్రమాదాలు జరుగుతున్న బ్లాక్ స్పాట్‌లను గుర్తించి, ఆయా ప్రాంతాల్లో వాహనదారులను అప్రమత్తం చేసేలా ప్రధాన మలుపుల వద్ద హెచ్చరిక ఫ్లెక్సీలు, సూచిక బోర్డులు ఏర్పాటు చేశారు. ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం, రహదారి భద్రతపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. అదేవిధంగా వెంకటాపూర్ మీదుగా ప్రయాణించే వాహనదారులకు పోలీసు అధికారులు ట్రాఫిక్ నియమాలు తప్పనిసరిగా పాటించాలని, అతివేగం, నిర్లక్ష్య డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని, హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ములుగు సీఐ దారం సురేష్, వెంకటాపూర్ ఎస్ఐ చల్ల రాజుతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ప్రజల సహకారంతోనే రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పోలీసులు పేర్కొన్నారు.

# ఫతేనగర్‌లో గంజాయి విక్రయాలపై ఎస్టీఎఫ్ దాడి.. 620 గ్రాముల గంజాయి స్వాధీనం.. మహిళ అరెస్ట్



**బాలానగర్ జులై 23 ( పీపుల్స్ న్యూస్)**
రంగారెడ్డి జిల్లా ఫతేనగర్ ప్రాంతంలో గంజాయి విక్రయాలు జరుగుతున్నాయనే విశ్వసనీయ సమాచారంతో స్పెషల్ టాస్క్ ఫోర్స్ (ఎస్టీఎఫ్) అధికారులు నిర్వహించిన దాడిలో 620 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో గంజాయి విక్రయాలకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న వానిక (40) అనే మహిళను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసినట్లు ఎస్టీఎఫ్ సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. అధికారుల వివరాల ప్రకారం, ఫతేనగర్ ప్రాంతంలోని ఓ ఇంట్లో గంజాయిని నిల్వ ఉంచి స్థానికులకు విక్రయిస్తున్నారనే సమాచారం అందడంతో ఎస్టీఎఫ్ బృందం పక్కా ప్రణాళికతో దాడులు నిర్వహించింది. ఇంటిని తనిఖీ చేయగా సుమారు 620 గ్రాముల గంజాయి లభ్యమైంది. వెంటనే గంజాయిని స్వాధీనం చేసుకుని, నిందితురాలిని అదుపులోకి తీసుకున్నారు. ప్రాథమిక విచారణ అనంతరం నిందితురాలు వానికను, స్వాధీనం చేసు కున్న గంజాయితో పాటు తదుపరి చట్టపరమైన చర్యల కోసం మల్కాజిగిరి ఎక్సైజ్ పోలీస్ స్టేషన్ అధికారులకు అప్పగించినట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన ఎక్సై జ్ అధికారులు గంజాయి ఎక్కడి నుంచి తీసుకొచ్చారు, ఎవరెవరికి విక్రయిస్తున్నారు, ఈ వ్యవ హారం వెనుక మరెవరైనా ఉన్నారా అనే కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తున్నారు. మాదకద్రవ్యాల అక్ర మ రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, ఇలాంటి కార్యకలా పాలకు పాల్ప డేవా రిపై కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. స్థానిక ప్రజలు తమ పరిస రాల్లో అనుమానాస్పదంగా మాదకద్రవ్యాల విక్రయాలు లేదా అక్రమ కార్యకలాపాలు గమనిస్తే వెం టనే పోలీసులకు లేదా సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

# ధ్వంసం అయిన చీకుపల్లి వద్ద ఏర్పాటుచేసిన తాత్కాలిక రహదారి

- ●ఇసుక వాగు బ్రిడ్జి మీద ప్రస్తుతం రాకపోకలు నిలిపివేత
- ●సంఘటన స్థలాన్ని సందర్శించిన ఏ.ఎస్.పి మనన్ భట్,ఐపిఎస్
- ●ప్రమాదాల జరగకుండా రోడ్డు మీద భారీ కేడ్లు ఏర్పాటు చేయించిన ఏఎస్పీ
- ●ప్రజలు సహకరించాలని వెల్లడి














**ములుగు జిల్లా ప్రతినిధి జూలై 22 (పీపుల్స్ న్యూస్)**
వాజేడు మండలంలోని చీకుపల్లి గ్రామ పరిధిలో గల ఇసుక వాగు మీద శాశ్వత వంతెన నిర్మాణం జరుగుతున్నందున, రాకపోకలకు వీలుగా దాని పక్కన నుంచి తాత్కాలిక రోడ్డు నిర్మాణం ఏర్పాటు చేయబడింది. గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల ఇసుక వాగు లో వరద నీరు చేరి, ఆ వరద ప్రభావం వల్ల తాత్కాలికంగా ఏర్పాటు చేసిన రోడ్డు దెబ్బతిని ప్రమాదకరంగా మారింది. ఈ సంఘటన తెలుసుకున్న ఏటూరునాగారం ఏఎస్పీ మనన్ భట్ ఐపిఎస్ అధికారులతో కలిసి సందర్శించారు. అట్టి తాత్కాలిక నిర్మాణం ప్రస్తుతం రాకపోకలకు అణువు కాదని, ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని, వెంటనే ఇరువైపులా భారీకేడ్లు ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ మాట్లాడుతూ రహదారి నిర్మాణ పనులు పునరుద్ధరించే వరకు ఇరువైపులా రాకపోకలు నిషేధించామని, తిరిగి త్వరలోనే రహదారిని వాడుకలోకి తీసుకొస్తామని, అందువల్ల ప్రజలందరూ సహకరించాలని కోరారు.
ఈ సందర్భంగా వెంకటాపురం సిఐ రమేష్, వాజేడు ఎస్ఐ సతీష్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డుపై నాట్లు వేసి నిరసన తెలిపిన గాంధీనగర్ గ్రామస్తులు..

- రెండేళ్లు గడిచిన కొత్తపల్లి
- గాంధీనగర్ రోడ్డు పూర్తికాక ప్రజల ఆగ్రహం.

**రేగొండ,జులై 22(పీపుల్స్ న్యూస్)**
రోడ్డు నిర్మాణా పనులకు శంకుస్థాపన చేసి రెండేళ్లు పూర్తికావస్తున్న రోడ్డు పనులు పూర్తి కాకపోవడంతో చిన్నపాటి వర్షానికి రోడ్డు బురదమయం కావడంతో గాంధీనగర్ గ్రామస్తులు వరి నాటు వేసి నిరసన తెలిపారు. గోరుకొత్తపల్లి మండలంలోని గాంధీనగర్ గ్రామస్తులు బుధవారం రోడ్డు పూర్తి కాకపోవడంతో రోడ్డుపై నాట్లు వేసి ప్రభుత్వానికి నిరసన వ్యక్తం చేశారు. వివరాల్లోకి వెళితే గోరికొత్తపల్లి మండలం కొత్తపల్లి–గాంధీనగర్ గ్రామ ప్రజలకు ప్రయాణానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కోటి 63 లక్షలతో రోడ్డు నిర్మాణ పనులకు ఎంతో ఆర్భాటంగా రెండేళ్ల కిందట శంకుస్థాపన చేయడంతో గాంధీనగర్ ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. తీరా రోడ్డు నిర్మాణ పనులు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్న సంధాన ఉండడంతో రాకపోకలకు కంకర రోడ్డుపై నరకయాతన పడుతున్నట్లు గ్రామస్తులు విచారం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో రెండు రోజుల నుంచి చిన్నపాటి వర్షాలు పడడంతో రోడ్డు గుంతల మయం కావడంతో పాటు నీరు నిలిచి ఉండి ప్రయాణానికి ఇబ్బందులు ఎదురవడంతో గ్రామస్తులు



పార్టీలకతీతంగా నాయకులు రోడ్డు నిర్మాణ పనులకు నిరసనగా రోడ్డుపై మహిళలు యువకులు నాట్లు వేసి నిరసన తెలిపారు. ఎన్నికల ముందు ప్రధాన రహదారికి సుదూర మార్గంలో ఉన్న గాంధీనగర్ గ్రామంలో రోడ్ల పరిస్థితి దయనీయంగా ఉందని ఇప్పటి స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కు గ్రామస్తులు మొరపెట్టుకున్నారన్నారు. దీంతో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు రోడ్లు వేయిస్తానని నమ్మ పలికి ఇప్పటివరకు రోడ్లు వేయించకపోవడంతో ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు గ్రామంలో ఉన్న రోడ్లు జలమయమై గుంతలు గుంతలు గా మారడంతో స్థానిక మాజీ సర్పంచ్ దండ బోయిన సంతోష్ ఆధ్వర్యంలో గ్రామంలోని మహిళలు ప్రజలు ప్రధాన రహదారిపై నాట్లు వేసి నిరసన వ్యక్తం చేశారు. అంతేకాకుండా శిలాఫలకానికి పూలమాలలు వేసి నిరసన తెలిపారు. ఇప్పటికైనా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు గాంధీనగర్ గ్రామాన్ని సందర్శించి గ్రామంలో గల రోడ్లు మరియు పొలాలకు వెళ్లే రహదారులను పరిశీలించి తమ గ్రామానికి న్యాయం చేయాలని గ్రామ ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు. నిరసన అనంతరం స్థానిక మాజీ సర్పంచ్ సంతోష్ మాట్లాడుతూ రోడ్డు సమస్యపై ఇప్పటికే ఎమ్మెల్యే గండ్రకు చాలాసార్లు ప్రజలు దృష్టికి తీసుకెళ్లామని, రోడ్డు పనులు మాత్రం పూర్తి కావడం లేదని ఆయన విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా గ్రామంలోని కాంగ్రెస్ నాయకులు రోడ్డు దుస్థితి ఎమ్మెల్యే గండ్రకు తీసుకెళ్లి అధికారులతో మాట్లాడి రోడ్డు పనులు పూర్తి చేయాలని సంతోష్ గ్రామ ప్రజలు యువకులు కోరుతున్నారు.

# “నిజాయితీకి సెల్యూట్.డబ్బు పోయింది నమ్మకం దొరికింది.

.?9,700 కాదు.. ప్రజల నమ్మకం తిరిగి వచ్చింది.
.రోడ్డుపై దొరికింది.. యజమానికి చేరింది.
.డబ్బు రోడ్డుపై..నమ్మకం గుండెల్లో.
.పోగొట్టుకున్న సొమ్ము తిరిగి వచ్చింది..
వ్యవస్థపై నమ్మకం రెట్టింపు అయింది.
.పస్రా ఎస్సై తాజుద్దీన్.. కానిస్టేబుల్ మధు.



**ములుగు జిల్లా ప్రతినిధి జూలై 22( పీపుల్స్ న్యూస్)**
పోలీసు అంటే కేవలం చట్టమే కాదు – మానవత్వం అని పస్రా పోలీస్ స్టేషన్ సిబ్బంది మరోసారి నిరూపించారు. కన్నాయిగూడెం మండలం కొత్తూరు గ్రామానికి చెందిన సోయం వీరబాబు గోవిందరావుపేట – ఎల్.బి. నగర్ వెళ్తుండగా ద్విచక్ర వాహనంపై నుండి కిందపడ్డాడు.ప్రమాదంలో గాయాలవడంతో అంబులెన్స్ లో హాస్పిటల్ కు తరలించారు. ఆ సమయంలో ఆయన వద్ద ఉన్న ?9,700 నగదు రోడ్డుపై పడిపోయింది.అదే సమయంలో విధి నిర్వహణలో ఉన్న పస్రా ఎస్సై తాజుద్దీన్ మరియు కానిస్టేబుల్ మధుకర్ రోడ్డుపై పడి ఉన్న నగదును గమనించారు.సమయస్ఫూర్తితో ఆ నగదును భద్రపరిచి ఎవరిదో తెలుసుకునేందుకు వెంటనే విచారణ చేపట్టారు.రెండు రోజుల తర్వాత వీరబాబు పోలీస్ స్టేషన్ కు రావడంతో, ఆధారాలతో సహా నిర్ధారించి ?9,700 నగదును తిరిగి అప్పగించారు.22/07/2026 న పస్రా ఎస్సై సమక్షంలో బాధితుడికి సొమ్ము అందజేశారు.పోగొట్టుకున్న డబ్బు తిరిగి రావడంతో వీరబాబు ఆనందం వ్యక్తం చేస్తూ తాజుద్దీన్ నిజాయితీకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ ఘటనపై స్థానికులు పోలీస్ శాఖ పట్ల నమ్మకం, గౌరవం పెరిగిందని ప్రశంసించారు.కష్టంలో ఉన్న సామాన్యుడికి అండగా నిలవడమే పోలీసుల ఉద్దేశమని ఈ సంఘటన చాటిచెప్పింది.

# నమ్మకానికి మారుపేరు... నాణ్యతకు చిరునామా. ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్:

- ●జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏకైక సిఎన్ జి గ్యాస్ సేవలు సద్వినియోగం చేసుకోండి.
- ●సునీత పిల్లింగ్ స్టేషన్ లో సిఎన్ జి సేవలు ప్రారంభం.
- ●భూపాలపల్లి ఆర్టీవో కార్యాలయం పక్కనున్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ విశ్వసనీయ సేవలకు వాహనదారుల ప్రశంసలు.
- ●నాణ్యమైన పెట్రోల్, డీజిల్‌తో వినియోగదారుల విశ్వాసాన్ని గెలుచుకున్న ఇంధన కేంద్రం
- ●కాళేశ్వరం మార్గంలో ప్రయాణికులు, రైతులు, వ్యాపారులకు ప్రధాన ఇంధన కేంద్రంగా గుర్తింపు
- ●దేశ ఇంధన భద్రతకు వెన్నెముకగా ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ సేవలునమ్మకమే బ్రాండ్... నాణ్యతే గుర్తింపు




**భూపాలపల్లి, జిల్లా ప్రతినిధి జూలై 22( పీపుల్స్ న్యూస్)**
ఒక పెట్రోల్ బంక్ విజయాన్ని నిర్ణయించేది కేవలం ఇంధన విక్రయాల పరిమాణం కాదు... వినియోగదారుల్లో అది సంపాదించుకున్న విశ్వాసం. ఆ విశ్వాసాన్ని నిలబెట్టుకుంటూ భూపాలపల్లి ఆర్టీవో కార్యాలయానికి ఆనుకుని, పరకాల ప్రధాన రహదారిపై ఉన్న ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీఎల్) పెట్రోల్ బంక్ నాణ్యతకు చిరునామాగా నిలుస్తోంది.స్థానిక వాహనదారుల నుంచి దీర్ఘదూర ప్రయాణికుల వరకు, రైతుల నుంచి వ్యాపారవేత్తల వరకు అనేక మంది ఈ పెట్రోల్ బంక్ సేవలను వినియోగిస్తున్నారు. మర్యాదపూర్వక సేవలు, ప్రమాణాలకు అనుగుణమైన ఇంధనం, పారదర్శక వ్యవహారశైలి ఈ బంక్‌కు ప్రత్యేక గుర్తింపును తీసుకొచ్చాయి.భూపాలపల్లి, చేల్పూర్, కాటారం, కాళేశ్వరం, వరంగల్, హనుమకొండ ప్రాంతాలతో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుంచి కాళేశ్వరం వైపు ప్రయాణించే వాహనదారులకు ఈ ఇంధన కేంద్రం ఒక విశ్వసనీయ గమ్యస్థానంగా మారింది. “నాణ్యతతో కూడిన ఇంధనం నమ్మకమైన సేవ” అనే భావనను ఈ బంక్ ఆచరణలో చూపిస్తోందని వినియోగదారులు పేర్కొంటున్నారు.

**దేశ ఇంధన రంగానికి వెన్నెముక,ఇండియన్ ఆయిల్...**
ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఐఓసీఎల్) భారత ప్రభుత్వానికి చెందిన మహారత్న ప్రభుత్వ రంగ సంస్థ. 1959లో ప్రారంభమైన ఈ సంస్థ నేడు దేశంలోనే అతిపెద్ద చమురు శుద్ధి, ఇంధన మార్కెటింగ్ సంస్థగా ఎదిగింది. దేశంలోని కోట్లాది వాహనాలకు అవసరమైన పెట్రోల్, డీజిల్, విమాన ఇంధనం, ఎల్పీజీ, లూబ్రికెంట్లు వంటి ఉత్పత్తులను అందిస్తూ భారత ఆర్థిక వ్యవస్థకు కీలక ఆధారంగా నిలుస్తోంది.

**పెట్రోల్, డీజిల్ ఎలా తయారవుతాయి**
భూమి అడుగున లభించే ముడి చమురును (క్రూడ్ ఆయిల్)దేశీయ ఉత్పత్తితో పాటు విదేశాల నుంచి దిగుమతి చేసుకుంటారు. అనంతరం అత్యాధునిక రిఫైనరీల్లో శుద్ధి చేసి పెట్రోల్, డీజిల్, విమాన ఇంధనం, ఎల్పీజీ తదితర ఉత్పత్తులను తయారు చేస్తారు.ఇండియన్ ఆయిల్‌కు చెందిన కోయాలి (గుజరాత్), పానిపట్ (హర్యానా), మథుర (ఉత్తరప్రదేశ్), హల్దియా (పశ్చిమ బెంగాల్), బరౌనీ (బీహార్), డిగ్బోయ్, గువాహటి, బొంగైగావ్ (అస్సాం), పారాదీప్ (ఒడిశా) వంటి ఆధునిక రిఫైనరీల నుంచి తయారైన ఇంధనం పైప్‌లైన్లు, రైల్వే ట్యాంకర్లు, రోడ్డు ట్యాంకర్ల ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న డిపోలకు, అక్కడి నుంచి పెట్రోల్ బంకులకు చేరుతుంది.

**ఎందుకు ఇండియన్ ఆయిల్‌పై ప్రజల విశ్వాసం**
ఇండియన్ ఆయిల్ దేశంలో అతిపెద్ద ఇంధన పంపిణీ వ్యవస్థను నిర్వహిస్తోంది. కఠిన నాణ్యత ప్రమాణాలు, అత్యాధునిక ప్రయోగశాలల ద్వారా ఇంధన పరీక్షలు, దేశవ్యాప్తంగా వేలాది రిటైల్ అవుట్‌లెట్లు, డిజిటల్ చెల్లింపులు, శుభ్రమైన సేవలు, వినియోగదారుల పట్ల బాధ్యతాయుత వైఖరి సంస్థకు విశ్వసనీయతను తీసుకొచ్చాయి.

**భూపాలపల్లిలో నాణ్యతకు చిరునామా**
భూపాలపల్లి జిల్లాలో నాణ్యమైన ఇంధనం, విశ్వసనీయ సేవల గురించి అడిగితే చాలామంది వాహనదారులు ముందుగా గుర్తుచేసుకునే పేరు ఆర్టీవో కార్యాలయం పక్కనున్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్. నాణ్యత, సరైన కొలతలు, వినియోగదారులకు మర్యాదపూర్వక సేవలు అందించడం ద్వారా ఈ బంక్ స్థానికంగా మంచి పేరును సంపాదించుకుంది.
వాహనదారులకు సూచనలుగుర్తింపు పొందిన పెట్రోల్ బంకుల నుంచే ఇంధనం నింపించుకోవాలి,వాహనానికి సూచించిన గ్రేడ్ ఇంధనాన్నే వినియోగించాలి,ఇంధనం నింపించే సమయంలో పరిమాణం, బిల్లు పరిశీలించడం మంచిది.వాహనాన్ని క్రమం తప్పకుండా సర్వీసింగ్ చేయిస్తే ఇంధన వినియోగం మెరుగుపడుతుంది.
ప్రభుత్వ రంగ మహాసంస్థ. భూపాలపల్లి ఆర్టీవో కార్యాలయం పక్కనున్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్:
ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ కేవలం ఇంధనాన్ని విక్రయించే సంస్థ మాత్రమే కాదు. దేశ ఇంధన భద్రతకు, ఆర్థికాభివృద్ధికి, కోట్లాది ప్రజల నిత్య ప్రయాణాలకు బలమైన ఆధారంగా నిలిచిన ప్రభుత్వ రంగ మహాసంస్థ. భూపాలపల్లి ఆర్టీవో కార్యాలయం పక్కనున్న ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ కూడా అదే విశ్వసనీయతను ప్రతిబింబిస్తూ, నాణ్యతతో కూడిన సేవలను అందిస్తూ ప్రజల మన్ననలు పొందుతోంది.
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏకైక సిఎన్ జి గ్యాస్ సేవలు.సునీత పిల్లింగ్ స్టేషన్ లో లభించును. సిఎన్జి గ్యాస్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చిన ఘనత కూడా చెల్పూర్ సునీత ఫిల్లింగ్ స్టేషన్ కే దక్కింది.వాహనాల గ్యాస్ సేవలను లభించడం పట్ల వాహనదారులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. అధికారికంగా కార్లు ఆటోల సౌకర్యార్థం సిఎన్ జి గ్యాస్ సేవలు ప్రారంభమయ్యాయి, వాహనదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుంటున్నారు. మెగా కంపెనీ ఆధ్వర్యంలో గ్యాస్ సేవలు వాడుకలోకి వచ్చాయి, గతంలో గ్యాస్ వినియోగించే వాహనాలు వరంగల్ వెళ్లాల్సి వచ్చేదని జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో మొట్టమొదటిసారిగా సునీత ఫిల్లింగ్ స్టేషన్ ను ఎంపిక చేసి గ్యాస్ సేవలను ప్రారంభించడం సంతోషంగా ఉందని వాహనదారులు పెట్రోల్ బంక్ యజమానులను అభినందిస్తున్నారు.

## తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ మొగుళ్ళపల్లి మండల అధ్యక్షుడుగా చదువు అన్నారెడ్డి



**మొగుళ్ళ పల్లి ప్రతినిధి జూలై 22 (పీపుల్స్ న్యూస్)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల తెలంగాణ ఉద్యమకారుల జేఏసీ మండల అధ్యక్షుడిగా ముల్కలపల్లి గ్రామానికి చెందిన సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షుడు..బీఆర్ఎస్ పార్టీ మాజీ మండల అధ్యక్షుడు..మలిదశ తెలంగాణ ఉద్యమానికి మండలంలో ఊపిరి పోసిన చదువు అన్నారెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనారు. బుధవారం మొగుళ్ళపల్లి మండల కేంద్రంలోని శ్రీ సాయి లక్ష్మి గార్డెన్ లో జరిగిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సమావేశంలో తెలంగాణ ఉద్యమకారులంతా చదువు అన్నారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారని, ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు పున్నం రవి ప్రకటించారు. చదువు అన్నారెడ్డి 2001లో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటే లక్ష్యంగా ఆవిర్భవించిన టీఆర్ఎస్ పార్టీలో చేరి..టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడిగా కొనసాగుతూ...మండలంలోని అన్ని పార్టీలను కలుపుకొని తెలంగాణ పొలిటికల్ జేఏసీని ఏర్పాటు చేశారు. పొలిటికల్ జేఏసీకి నాయకత్వం వహిస్తూ..జేఏసీ మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైనారు. నాటి పొలిటికల్ రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు మండలంలో సకలజనుల సమ్మె, రోడ్లపై వంటావార్పు, రహదారుల అష్టదిగ్బంధనం, రిలే నిరాహార దీక్షల్లాంటి ముఖ్యమైన కార్యక్రమాలను చేపట్టి..ఉద్యమాన్ని ముందుకు నడిపించడంలో ఆయన విశేష కృషి చేశారు. ఆయన తెలంగాణ ఉద్యమానికి చేసిన సేవలను ఉద్యమకారులంతా గుర్తించారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ ఉద్యమకారులకు తగిన గుర్తింపునిచ్చి, వారి హక్కులను కాపాడేందుకు మరో పోరాటానికి సిద్ధమవుతున్న తరుణంలో..అన్నారెడ్డి సేవలను వినియోగించుకోవాలనే సంకల్పంతో ఉద్యమకారులంతా ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పున్నం రవి తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన చదువు అన్నారెడ్డి మాట్లాడారు. తనపై నమ్మకంతో ఈ బృహత్తరమైన అప్పగించిన తెలంగాణ ఉద్యమకారుల హక్కులను కాపాడేందుకు తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీలకు చెందిన తెలంగాణ ఉద్యమకారులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ నిషేధిత గుడుంబా స్థావరాలపై పోలీసుల ఉక్కుపాదం

**-గుడుంబా స్వాధీనం, ముగ్గురు వ్యక్తులపై కేసు నమోదు**



**భూపాలపల్లి జిల్లా ప్రతినిధి జూలై 22 (పీపుల్స్ న్యూస్)**
జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పర్లపల్లి గ్రామంలో ఎస్ఐ ముప్పు సురేష్ నేతృత్వంలో పోలీస్ సిబ్బంది గుడుంబా స్థావరాలపై ఉక్కుపాదం మోపారు. ప్రభుత్వం నిషేధించబడిన ఐడీ లిక్కర్ (గుడుంబా) తయారీ, నిల్వ రవాణా మరియు విక్రయాలపై కొనసాగుతున్న చర్యల్లో భాగంగా మంగళవారం, బుధవారం ఎస్ఐ ముప్పు సురేష్ ఆధ్వర్యంలో పర్లపల్లి గ్రామంలో పోలీసులు ప్రత్యేక తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో భాగంగా 3 వ్యక్తులు కథాల ప్రమీల వద్ద 4 లీటర్లు, దేవులపల్లి సరోజన వద్ద 3 లీటర్లు, జోరుక లలిత వద్ద 4 లీటర్ల ప్రభుత్వ నిషేధిత గుడుంబాను వారి నివాసాలలో అక్రమంగా విక్రయిస్తున్నట్లు గుర్తించి, వారి వద్ద నుండి మొత్తం 11 లీటర్ల గుడుంబా (అంచనా విలువ) 4,400 రూపాయల విలువ గల గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పట్టుబడిన 3 నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. ప్రభుత్వం నిషేధించిన గుడుంబా తయారీ, నిల్వ, రవాణా మరియు విక్రయాలకు పాల్పడే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గుడుంబా సంబంధిత అక్రమ కార్యకలాపాలపై సమాచారం తెలిసిన వారు వెంటనే సమీప పోలీస్ స్టేషన్ కు తెలియజేయాలని, సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. ప్రజలు గుడుంబాకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి సహకరించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

## గోరి కొత్తపల్లి మండల కళాకారుల సంఘం అధ్యక్షురాలుగా ఇటికాల లింగాబా లింగాభాయి.



**రేగొండ,జులై22(పీపుల్స్ న్యూస్)**
జానపద కళాకారుల సంక్షేమ సంఘం కృషికి నూతనంగా ఏర్పాటు చేస్తున్న సంఘాల బలోపేతానికి గోరి కొత్తపల్లి మండల అధ్యక్షురాలుగా ఇటికాల లింగాబాయి ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గోరి కొత్తపల్లి మండల కేంద్రంలో జానపద కళ సంఘం సభ్యురాలు బుధవారం శ్రీ సీతారామ సకల కలల జానపద సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పోల్సాని దేవేందర్ రావు, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొని నూతన కమిటీని నియమించారు. నూతనంగా మండల అధ్యక్షురాలుగా లింగాబాయి, ప్రధాన కార్యదర్శిగా బౌతు లక్ష్మయ్య, కోశాధికారి ఎడ్ల రాము, సహాయ కార్యదర్శిగా సమ్మక్క, సలహాదారులుగా పైల్ల కుమారస్వామి జిల్లా ఉపాధ్యక్షులు తాళ్లపల్లి సుధాకర్ , గడ్డం లక్ష్మయ్య, కార్యవర్గ సభ్యులు రంగు రవీందర్ గౌడ్, డి లలిత, అట్కపురం తిరుపతి, గువ్వ లక్ష్మి, చిలుక రమాదేవి లను నియమిస్తూ నేనొక పత్రాలను జిల్లా అధ్యక్షులు దేవేందర్ రావు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు దేవేందర్ రావు మాట్లాడుతూ.. నూతనంగా నియమిస్తున్న కమిటీ అధ్యక్షులు సభ్యులు కళాకారులను గుర్తించి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ముమ్మరంగా చేపట్టాలని ఆయన సూచించారు.కళాకారుల సంఘం కళాకారుల సంక్షేమం ఐక్యత కోసం కృషి, కళాకారుల సంఘాన్ని బలోపేతం చేస్తూ, కళాకారులను గుర్తించి ప్రభుత్వం పింఛన్ వంటి సంక్షేమ పథకాలకు ప్రాధాన్యత కల్పించాలని జిల్లా అధ్యక్షులు దేవేందర్రావు ప్రభుత్వాన్ని కోరారు.

# కేపీహెచ్‌బీలో గంజాయి విక్రయాలు.. నెల్లూరుకు చెందిన యువకుడు అరెస్ట్

**-- 470 గ్రాముల గంజాయి స్వాధీనం.. మత్తు పదార్థాలపై ఉక్కుపాదం మోపుతున్న ఎక్సైజ్ శాఖ...**

బాలానగర్ జులై 23 ( పీపుల్స్ న్యూస్) ఆంధ్రప్రదేశ్ ప్రాంతానికి చెందిన చెందిన ఓ యువకుడు నగరంలోని కేపీహెచ్‌బీ ప్రాంతంలో గంజాయి విక్రయాలకు పాల్పడుతున్న వ్యక్తిని బాలానగర్ ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేశారు. మత్తు పదార్థాల అక్రమ రవాణా, విక్రయాలపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తున్న ఎక్సైజ్ శాఖ అధికారులు పక్కా సమాచారంతో నిర్వహించిన తనిఖీల్లో ఈ విజయాన్ని సాధించారు. ఎక్సైజ్ అధికారుల వివరాల ప్రకారం, ఆంధ్రప్రదేశ్‌లోని నెల్లూరు జిల్లాకు చెందిన సి. అఖిల్ బాబు కేపీహెచ్‌బీ పరిసర ప్రాంతాల్లో గంజాయిని విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో బాలానగర్ ఎక్సైజ్ పోలీసులు ప్రత్యేక బృందంతో దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా నిందితుడిని అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా అతని వద్ద నుంచి 470 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. నిందితుడిపై సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. గంజాయి ఎక్కడి నుంచి తీసుకొచ్చాడు, ఎవరికి విక్రయిస్తున్నాడు, ఈ వ్యవహారంలో మరెవరైనా ఉన్నారా అనే కోణాల్లో విచారణ కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా బాలానగర్ ఎక్సైజ్ అధికారి హన్మంతరావు మాట్లాడుతూ, యువతను లక్ష్యంగా చేసుకుని మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడే వారిపై ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాల అక్రమ రవాణా, నిల్వలు, విక్రయాలపై నిరంతరం ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో మత్తు పదార్థాల విక్రయాలు




లేదా అనుమానాస్పద కార్యకలాపాలు గమనించిన వెంటనే ఎక్సైజ్ శాఖ లేదా పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు. ప్రజల సహకారంతో మత్తు పదార్థాల అక్రమ రవాణాను పూర్తిగా అరికట్టేందుకు చర్యలు మరింత ముమ్మరం చేస్తామని పేర్కొన్నారు.

# సింగరేణి మెడికల్ బోర్డులో కార్మికులకు చాలా అన్యాయం జరిగింది

**:- ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య**



రామగుండం,జులై 22 - ఈనెల 17, 18 తేదీలలో జరిగినటువంటి మెడికల్ బోర్డులో కార్మికులకు చాలా అన్యాయం జరిగిందని ఏఐటీయూసీ అధ్యక్షుడు వాసిరెడ్డి సీతారామయ్య, జనరల్ సెక్రెటరీ కొరిమి రాజ్ కుమార్ అన్నారు.ఇచ్చిన ఆదేశాల మేరకు సింగరేణిలోని అన్ని బొగ్గు బావులు డిపార్ట్మెంట్లో,ఓపెన్ క్యాస్ట్ లో మెమోరండం సమర్పించగా,ఇందులో భాగంగా జీడికే వన్ సిఎస్పీలో హెచ్ఓడి డిప్యూటీ జనరల్ మేనేజర్ పైడిశ్వర్ కి మెమోరాండం సమర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గడ్డం శ్రీనివాస్,జూనియర్ మైనింగ్ ఆఫీసర్ నరసింహారావు,కెమిస్ట్ మెరుగు శ్రీనివాస్,ఫిట్ సెక్రెటరీ బండి మల్లేష్,జిఎం కమిటీ మెంబర్ వెంకట రెడ్డి,అసిస్టెంట్ సెక్రటరీ బుడమే సమ్మయ్య, శ్రీనివాస్ రెడ్డి సీనియర్ అసిస్టెంట్,నరేందర్ సీనియర్ అసిస్టెంట్,ఆఫీస్ సూపర్ ఇండెంట్ వేణు,సేఫ్టీ కమిటీ వర్క్స్ కమిటీ సభ్యులు సర్దార్, లక్ష్మీనారాయణ,దామోదర్ రెడ్డి, కందుకూరు శంకర్, మిట్టపల్లి రవి,చాంద్ పాషా, సిహెచ్ సమ్మక్క,ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు,కాంట్రాక్ట్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు కేంద్రం కుట్ర.

**-రాహుల్ గాంధీ ప్రజాదరణను చూసి బీజేపీ భయపడుతోంది**

**-- ప్రకాష్ నగర్ డివిజన్ అధ్యక్షుడు దర్గా కరుణాకర్**

**--నీట్ పేపర్ లీక్‌కు బాధ్యత వహిస్తూ కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్..**

**-- 'చలో లోక్ భవన్' నిరసనలో కాంగ్రెస్ శ్రేణుల ఆందోళన.**




బాలానగర్ జులై 23 ( పీపుల్స్ న్యూస్) దేశంలో ప్రజాస్వామ్య విలువలను దెబ్బతీస్తూ, ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని ప్రకాష్ నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దర్గా కరుణాకర్ తీవ్ర స్థాయిలో ఆరోపించారు. ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీస్తున్న కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రజాదరణను చూసి బీజేపీ ప్రభుత్వం భయపడుతోందని, అందులో భాగంగానే ఆయనతో పాటు ఇతర ప్రతిపక్ష నాయకులపై అక్రమ కేసులు నమోదు చేసి అరెస్టులకు పాల్పడుతోందని విమర్శించారు. రాహుల్ గాం ధీతో పాటు ఇతర ప్రతిపక్ష నాయకుల అరెస్టులను ఖండిస్తూ, అలాగే నీట్ పేపర్ లీకేజీ ఘటనకు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) పిలుపు మేరకు బుధవారం నిర్వహించిన 'చలో లోక్ భవన్' నిరసన కార్యక్రమంలో దర్గా కరుణాకర్ పాల్గొన్నారు. టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో, టీపీసీసీ ఉపాధ్యక్షు లు, రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్, కూక ట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బండి రమేష్ సూచనలతో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ శ్రేణులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు, యువజన నాయకు లు వేలాదిగా హాజరయ్యారు. నెక్లెస్ రోడ్డులోని ఇందిరమ్మ విగ్రహం వద్ద భారీగా చేరుకున్న కార్యకర్తలు అక్కడి నుంచి రాజ్ భవన్ వైపు ర్యాలీగా సాగి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా దర్గా కరుణాకర్ మాట్లాడుతూ, నీట్ పేపర్ లీక్ ఘటనతో లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తును బీజేపీ ప్రభుత్వం ప్రమాదంలోకి నెట్టిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రింబవళ్లు కష్టపడి చదివి పరీక్షలకు సిద్ధమైన నిరుపేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థుల ఆశలను నీరుగార్చేలా వ్యవహరించిందని ఆరోపించారు. దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా నీట్ పరీక్ష పేపర్ లీక్ కావడం విద్యా వ్యవస్థపై ప్రజల విశ్వాసాన్ని దెబ్బతీసిందని, ఈ వ్యవహారంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. ఈ వైఫల్యానికి నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, ప్రజాస్వామ్యంలో ప్రతిపక్షాల పాత్ర అత్యంత కీలకమని, ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నించడం ప్రతిపక్షాల రాజ్యాంగబద్ధమైన హక్కు అని దర్గా కరుణాకర్ పేర్కొన్నారు. అలాంటి నాయకులపై అక్రమ చర్యలకు పాల్పడటం ప్రజాస్వామ్యానికి ముప్పుగా మారుతుందని, కేంద్ర ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోవాలని ఆయన హెచ్చరించారు.ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బేగంపేట రమేష్, హోసీ తోచర్, చిన్నబాబు, సాంబయ్య, శాంతి, మైనారిటీ నాయకులు పర్వేజ్, రమణ, పాల్ తదితరులు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ నిరసనను వ్యక్తం చేశారు.

# జాతీయ జెండా గౌరవాన్ని చాటిన విద్యార్థులు

**:- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా వ్యాసరచన పోటీలు**



రామగుండం,జులై 22 - జాతీయ జెండా దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థుల్లో దేశభక్తి,జాతీయ జెండాపై గౌరవభావాన్ని పెంపొందించే ఉద్దేశంతో లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని శతాబ్ది అధ్యక్షులు మాచీడి మహేందర్ గౌడ్ ఆధ్వర్యంలో ఎన్టీపీసీ జ్యోతి నగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో "జాతీయ జెండా -- దాని ప్రాముఖ్యత" అనే అంశంపై ఆరవ తరగతి నుండి పదవ తరగతి వరకు విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.ఈ పోటీల్లో సుమారు 60 మంది విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని దేశభక్తిని ప్రతిబింబించేలా తమ ఆలోచనలను వ్యాసాల రూపంలో వ్యక్తపరిచారు. విద్యార్థుల ప్రతిభ,జాతీయ జెండాపై వారి అవగాహన న్యాయ నిర్ణేతలను ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జయరాజు పాల్గొని, విద్యార్థుల్లో దేశభక్తి విలువలను పెంపొందించడంలో ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.పోటీలకు న్యాయనిర్ణేతలుగా ఉపాధ్యాయులు రాజేశ్వరి,స్వర్ణలత,మేరీ పాస్కల్,శ్రీనివాస్,శ్రీధర్,అనురాధ వ్యవహరించి విద్యార్థుల వ్యాసాలను పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ గోదావరిఖని శతాబ్ది అధ్యక్షులు మాచీడి మహేందర్ గౌడ్,కార్యదర్శి పైడా సాయికుమార్,క్లబ్ సభ్యులు చీర సంజీవరెడ్డి,కె.రవిచంద్ర తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఈ సందర్భంగా మాచీడి మహేందర్ గౌడ్ మాట్లాడుతూ "భారత జాతీయ జెండా ప్రతి భారతీయుడి ఆత్మగౌరవానికి, ఐక్యతకు,దేశభక్తికి ప్రతీక. భావితరాల్లో జాతీయ స్ఫూర్తిని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను లయన్స్ క్లబ్ నిరంతరం నిర్వహిస్తుందని" తెలిపారు.

# ప్రకృతి మార్పులకు అనుగుణంగా పంటల ఎంపిక అవసరం : వ్యవసాయాధికారి సాయి కిరణ్.

దౌల్తాబాద్ జూలై 22





వాతావరణ మార్పులకు అనుగుణంగా రైతులు సాగు ప్రణాళికలు రూపొందించుకోవాలని, ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో ప్రత్యామ్నాయ పంటల సాగుపై ప్రత్యేక దృష్టి సారించాలని మండల వ్యవసాయాధికారి సాయి కిరణ్ పేర్కొన్నారు. దౌల్తాబాద్, శేరిపల్లి బందారం గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో ఎల్‌నినో వాతావరణ పరిస్థితులు, ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు సంప్రదాయ పంటలతో పాటు తక్కువ నీటితో సాగుచేయగల పంటలను ఎంచుకోవాలని సూచించారు. ప్రకృతి పరిస్థితులను ముందుగానే అంచనా వేసుకుని సాగు ప్రణాళికలు రూపొందించుకుంటే నష్టాలను తగ్గించుకోవచ్చున్నారు. వాతావరణ పరిస్థితులను నిరంతరం పరిశీలిస్తూ రైతులకు అవసరమైన సూచనలు అందించేందుకు యంత్రాంగం సిద్ధంగా ఉందన్నారు. వర్షాభావ పరిస్థితులు ఏర్పడే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని జొన్న, సజ్జ, పెసర, మినుము, కంది వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రైతులకు సూచించారు. పంటల బీమా, నేల పరీక్షలు, నాణ్యమైన విత్తనాల వినియోగంపై అవగాహన పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమం లో సర్పంచులు ముచ్చమర్రి అనురాధ రమేష్, పెరుమాండ్ల నర్సింలు,ఏపీఓ రాజు,పంచాయతీ కార్యదర్శి అజయ్ కుమార్, ఉప సర్పంచులు ఆది బాలకృష్ణ, పెరుమాండ్ల రాములు, వార్డ్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కార్మికుల ఆర్టిజన్ల, అన్‌మ్యాన్ వర్కర్ల హామీలను వెంటనే అమలు చేయాలి.

**ఉద్యోగుల ఆగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ఎదుర్కోవాల్సి వస్తుంది.**

**బీఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న**

ములుగు, జిల్లా ప్రతినిధి జూలై 22 ( పీపుల్స్ న్యూస్) విద్యుత్ కార్మికుల ఆర్టిజన్ల, అన్‌మ్యాన్ వర్కర్ల ఏప్రిల్ 8 నుండి చేసిన సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికీ అమలు చేయకపోవడం దారుణమని బీఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న విమర్శించారు.. సమ్మె విరమింపజేసే సమయంలో ప్రభుత్వం పలు హామీలు ఇచ్చి, అనంతరం వాటిని పూర్తిగా విస్మరించిందని ఆయన ఆరోపించారు.రాష్ట్రవ్యాప్తంగా ఎస్ పి డి సి ఎల్. హైదరాబాద్ కార్యాలయాల వద్ద నిరసనలు చేపడుతున్న ఆర్టిజన్ల, అన్‌మ్యాన్ వర్కర్లను ఎక్కడికక్కడ పోలీసులు అరెస్టు చేయడం ప్రజాస్వామ్య విరుద్ధ చర్య అని అన్నారు. సమ్మె కాలానికి సంబంధించిన వేతనాలు కూడా ఇప్పటి వరకు చెల్లించకపోవడం ఉద్యోగుల



పట్ల ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు.ప్రభుత్వం తరపున ఇప్పటి వరకు ఎలాంటి అధికారిక ప్రకటన గానీ, సమస్యల పరిష్కారంపై స్పష్టమైన హామీ గానీ ఇవ్వలేదని భూక్య జంపన్న అన్నారు. విద్యుత్ సబ్‌స్టేషన్లలో టాడా వ్యవస్థలను ఏర్పాటు చేయడం వల్ల క్షేత్రస్థాయిలో ఎలాంటి ఉపయోగం లేదని, అయితే ఈ పనుల్లో కోట్ల రూపాయల అవినీతి జరిగిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయని పేర్కొన్నారు.జిల్లాల్లో జేసీఎం పోస్టులను భర్తీ చేయకపోవడంతో విద్యుత్ సిబ్బందిపై పనిభారం పెరిగి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే ఇచ్చిన హామీలను అమలు చేయడంతో పాటు సమ్మె కాలానికి సంబంధించిన వేతనాలను విడుదల చేసి, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే, ఆర్టిజన్లు, అన్‌మ్యాన్ వర్కర్ల ఆగ్రహానికి కాంగ్రెస్ ప్రభుత్వం మూల్యం చెల్లించక తప్పదని బీఆర్ఎస్ జిల్లా నాయకులు భూక్య జంపన్న హెచ్చరించారు.

# ఓటు మన హక్కు -- ఓటు మన భవిష్యత్తు: ఇంటింటికీ SI= అవగాహన కార్యక్రమం నిర్వహించిన తుంకి రమేష్



**అలియాబాద్, జూలై 22** అలియాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని అలియాబాద్ గ్రామం, లాల్గాడి మలక్పేట్ గ్రామాల్లో ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ -- ాౢ×=) కార్యక్రమాన్ని అలియాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంకి రమేష్ ఆధ్వర్యంలో నిర్వహించారు.
ఈ సందర్భంగా "ఓటు మన హక్కు -- ఓటు మన భవిష్యత్తు" అనే సందేశంతో బూత్ నెంబర్లు 117, 118, 119, 120, 125, 126, 127, 128, 129 పరిధిలో ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను పరిశీలించారు. ఓటరు జాబితాలో ప్రతి అర్హుడి పేరు తప్పనిసరిగా నమోదు కావాలని, పేర్లు, చిరునామా లేదా ఇతర వివరాల్లో మార్పులు ఉంటే వెంటనే సవరణలు చేయించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తుంకి రమేష్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత విలువైన హక్కు అని, ప్రతి అర్హుడూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకుని తన ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కో-ఆర్డినేటర్ బొల్లబోయిన నాగమణి, మాజీ సర్పంచ్ కంఠం కృష్ణారెడ్డి, చిలుగురి మల్లేష్, బండి సతీష్, అలాగే దీూాలు, దీూాలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ పై దాడిని ఖండించిన...కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జంగిటి విద్యానాథ్...!!

**జనగామ/బచ్చన్నపేట, జూలై 22 :**



ఢిల్లీలో నీట్ పరీక్ష పేపర్ లీకేజీ అంశం పై నిర్వహించిన నిరసన కార్యక్రమం సందర్భంగా లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ గాయపడిన ఘటనను... కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంగిటి విద్యానాథ్ తీవ్రంగా ఖండించారు. మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ ఘటన పై తన నిరసనను వ్యక్తం చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా జంగిటి విద్యానాథ్ మాట్లాడుతూ... దేశం కోసం త్యాగాలు చేసిన గాంధీ కుటుంబానికి చెందిన రాహుల్ గాంధీ పై దాడి జరగడం అత్యంత దురదృష్టకరమని అన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రతిపక్ష నాయకుల గొంతును అణచివేసే ప్రయత్నాలు ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన నీట్ పేపర్ లీకేజీ వంటి కీలక అంశం పై శాంతియుతంగా నిరసన తెలుపుతున్న సమయంలో జరిగిన ఈ ఘటనను ప్రతి ప్రజాస్వామ్యవాది ఖండించాలని ఆయన పిలుపునిచ్చారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రజాస్వామ్య స్ఫూర్తిని పరిరక్షించాలని జంగిటి విద్యానాథ్ డిమాండ్ చేశారు.

# ఎమ్మెల్యే వీరేశంకు శుభాకాంక్షలు తెలిపిన మున్సిపల్ ఛైర్మన్:



**చిట్యాల జులై 22 :** నకిరేకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ వేముల వీరేశం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంత్రి హోదా కల్పించడం పట్ల చిట్యాల మున్సిపల్ ఛైర్పర్సన్ పందిరి గీత రమేష్ , పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎద్దులపురి కృష్ణ వేముల వీరేశం మర్యాదపూర్వకంగా కలసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. నకిరేకల్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న ఆయనకు తగిన గుర్తింపు లభించిందని వారు కొనియాడారు. ?ఈ కార్యక్రమంలో
?కౌన్సిలర్లు దేశపాక లత రాజేష్, జెరిపోతుల సత్యనారాయణ, నాగిళ్ల సుధాకర్
?స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.
?ప్రభుత్వంలో మంత్రి హోదా దక్కడం ద్వారా నియోజకవర్గం మరింత శీఘ్రగతిన అభివృద్ధి చెందుతుందని నాయకులు ఈ సందర్భంగా ధీమా వ్యక్తం చేశారు.

# భూములన్నీ స్పష్టమైన హద్దులతో సర్వే చేస్తాం : తహసీల్దార్ రవి కిరణ్

**రాజాపేట, జూలై 22):** ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు, పట్టా భూములు అన్నీ స్పష్టమైన హద్దులతో సర్వే చేయబడతాయని తహసీల్దార్ రవి కిరణ్ అన్నారు. బుధవారం మండలంలోని లక్ష్మక్క పల్లి, బూరుగుపల్లి గ్రామాలలో 'భూ భారతి – భూ సర్వే అవగాహన సదస్సు' లో పాల్గొని మాట్లాడారు. ఈ సర్వే ద్వారా గ్రామాల్లోని ప్రభుత్వ, ప్రైవేట్ భూములను కొలత హద్దులతో సర్వే చేయబడతాయని స్పష్టం చేశారు. రైతులు అడిగిన ప్రశ్నలకు తహసీల్దార్ స్పష్టమైన సమాధానాలు ఇచ్చి, రీ–సర్వే ప్రక్రియపై అవగాహన కల్పించారు. సమావేశంలో స్థానిక సర్పంచ్ లు చింతల సంపత్, ఇండ్ల రాజయ్య, ఉప సర్పంచ్ మక్తల శ్రీకాంత్ రెడ్డి, మరియు వార్డు సభ్యులు, ఆర్ ఐ నరసింహులు, రైతులు, ఇరు గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అంతిమయాత్రలో పాల్గొన్న బిఆర్ఎస్ ములుగు నియోజకవర్గ

**- జిల్లా నాయకులు భూక్య జంపన్న**









**ములుగు జిల్లా ప్రతినిధి జూలై 22 ( పీపుల్స్ న్యూస్)**
ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం ఎల్లారెడ్డి పల్లె గ్రామ వాస్తవ్యులు కీర్తిశేషులు కొలనుపాక శ్రీరాములు బుధవారం స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ జిల్లా నాయకులు భూక్య జంపన్న ఎల్లారెడ్డి పల్లె గ్రామం చేరుకొని పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. అలాగే అంతిమయాత్రలో పాల్గొన్నారు.
ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ బిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షులు లింగాల రమణ రెడ్డి మాజీ సర్పంచ్ వీరబోయిన సాంబయ్య , మాజీ సర్పంచ్ ప్రసాద్ రెడ్డి , బేతి సతీష్ , వార్డు మెంబర్ బోయిన్ రవి , కొలనుపాక రవీందర్ సదయ్య , మెరుగు సతీష్ , మద్రి కేశవులు , చింతి రెడ్డి అనోజ్ రెడ్డి , కిషోర్ , వంశీ శంకర్ , దేవిడ్ తదితరులు పాల్గొన్నారు.

# చోరీకి పాల్పడుతున్న ఇద్దరు నిందితులు అరెస్టు

**1 కిలో 28.59 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం**





**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూలై 22 (పీపుల్స్ న్యూస్) :**
రాత్రి వేళ చోరీకి పాల్పడుతున్న ఇద్దరు నిందితులను బంజారాహిల్స్ పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 1 కిలో 28.59 గ్రాముల బంగారు ఆభరణాలు స్వాధీనం చేసుకున్నారు. ఈ సంఘటన బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. వివరాల ప్రకారం....... నిందితులైన మంగళ్‌హాట్ కు చెందిన సన్ కాంబ్లే హరీష్ ( 29 ), 'గురుకృపా ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్'లో సేల్స్ ఎగ్జిక్యూటివ్, సన్ కాంబ్లే ఆకాష్ ( 25 ) హైటెక్ సిటీలోని పిడబ్ల్యూసి ఐటీ కంపెనీలో ఆఫీస్ బాయ్, ఇద్దరూ సొంత అన్నదమ్ములు. 2023వ సంవత్సరంలో సన్ కాంబ్లే హరీష్ తన పాఠశాల స్నేహితుడి ద్వారా 'గురుకృపా ఎక్స్‌పోర్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్' హైదరాబాద్ శాఖలో సేల్స్ ఎగ్జిక్యూటివ్‌గా ఉద్యోగంలో చేరాడు. తన ఉద్యోగ బాధ్యతల్లో భాగంగా అతడు కృష్ణ పర్ల్స్, శ్రీ జ్యువెలర్స్, అపర్ణ జ్యువెలర్స్, జోయాలుక్కాస్, మనేపల్లి జ్యువెలర్స్ వంటి ప్రముఖ రిటైల్ జ్యువెలరీ షోరూమ్‌లను సందర్శించేవాడు. వారికి నిరంతరం నూతన డైమండ్ , గోల్డ్ డిజైన్లను చూపిస్తూ ఆర్డర్లు తీసుకునేవాడు. ఆ ఆర్డర్ వివరాలను ఆఫీసులో నమోదు చేసి, సంబంధిత జ్యువెలరీ షాపులకు డైమండ్, గోల్డ్ ఆభరణాలను డెలివరీ చేసి, వారి నుంచి చెక్కులను సేకరించి ఆఫీసులో సమర్పించేవాడు. కంపెనీకి చెందిన బంగారు ఆభరణాలను ఆఫీసు లాకర్‌లో భద్రపరిచేవారు. ఆర్థిక ఇబ్బందులు ఎదురవ్వడంతో, తన వ్యక్తిగత అవసరాలు , కోరికలు తీర్చుకోవడం కోసం ఆఫీసులోని బంగారు ఆభరణాలను దొంగిలించాలని హరీష్ పథకం రచించాడు. ఈ పథకాన్ని తన సోదరుడైన ఆకాష్‌తో పంచుకోగా, అతను కూడా ఇందుకు అంగీకరించాడు. తమ పథకం ప్రకారం ఈ నెల 16న నిందితులు ముందుగా ఆఫీసు ప్రాంగణంలో రెక్కీ నిర్వహించి చోరీకి యత్నించినప్పటికీ అది విఫలమైంది. మరుసటి రోజు 17న హరీష్ ఆఫీసు విద్యుత్ సరఫరాను నిలిపివేసి (పవర్ ఆఫ్ చేసి), బాత్రూమ్ గ్రిల్‌ను పగలగొట్టి అక్రమంగా ఆఫీసులోకి ప్రవేశించి లాకర్‌లోని బంగారు ఆభరణాలను దొంగిలించాడు. చోరీ చేసిన అనంతరం ఆ ఆభరణాలను తన సోదరుడు ఆకాష్‌కు అందించగా, ఆకాష్ వాటిని తన వద్ద దాచిపెట్టాడు. నేరం చేసే సమయంలో నిందితులు తమ గుర్తింపును దాచడానికి ప్రయత్నించారు. సమాచారం అందుకున్న జూబ్లీహిల్స్ జోన్ టాస్క్ ఫోర్స్ బృందం, బంజారాహిల్స్ పోలీసులతో కలిసి వేగంగా రంగంలోకి దిగింది. సీసీటీవీ ఫుటేజ్ , ఇతర సాంకేతిక ఆధారాల సహాయంతో మంగళ్‌హాట్ ప్రాంతంలో ఇద్దరు నిందితులను విజయవంతంగా గుర్తించి అరెస్ట్ చేశారు. వారి వద్ద నుండి దొంగిలించబడిన మొత్తం 1 కిలో 28.59 గ్రాముల బంగారు ఆభరణాలను ఏమాత్రం తగ్గకుండా పూర్ పూర్తిగా స్వాధీనం చేసుకున్నారు. ఈ నిందితుల అరెస్ట్ మరియు సొత్తు స్వాధీనం ప్రక్రియను కమిషనర్ టాస్క్ ఫోర్స్ జూబ్లీహిల్స్ జోన్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఛత్రాసింగ్ యాదేందర్, సబ్ ఇన్ స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మహమ్మద్ జాహెద్ వారి టాస్క్ ఫోర్స్ బృందం, బంజారాహిల్స్ పోలీసులతో కలిసి సంయుక్తంగా నిర్వహించారు.

# కులుసుంపురా పోలీసుల మానవత్వం

**నిరాశ్రయుడైన మానసిక వికలాంగునికి పునరావాసం**






**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూలై 22 (పీపుల్స్ న్యూస్) :**
పురానాపూల్ 100 ఫీట్ల రోడ్డు వద్ద క్రమం తప్పకుండా విధి నిర్వహణలో భాగంగా పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా, సుమారు 35 సంవత్సరాల వయస్సు కలిగిన ఒక మానసిక వికలాంగుడు దిక్కుతోచని స్థితిలో తిరుగుతుండటాన్ని కులుసుంపురా పోలీస్ పెట్రోలింగ్ బృందం మధ్యాహ్నం 2:00 గంటల ప్రాంతంలో గమనించింది. వెంటనే స్పందించిన పిసి కిరణ్ కుమార్ , హెచ్‌సి బషీర్ అతడి వద్దకు వెళ్లి మాట్లాడి, అతడి చిరునామా , కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకోవడానికి స్థానికంగా విచారణ చేపట్టారు. అయినప్పటికీ అతడికి సంబంధించిన ఎటువంటి సమాచారం లభించలేదు. సదరు వ్యక్తి తీవ్ర ఆకలితో ఉన్నాడని గ్రహించిన పోలీసులు వెంటనే అతనికి భోజనం ఏర్పాటు చేసి, సమాచారాన్ని తమ ఉన్నతాధికారులకు తెలియజేశారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు, ఆ వ్యక్తికి సరైన సంరక్షణ, చికిత్స , పునరావాసం కల్పించే నిమిత్తం అబ్దుల్లాపూర్ మెట్ పరిధిలోని 'ఆలేటి ఆటోమ్ వరల్డ్ అనాథ ఆశ్రమం'కు సురక్షితంగా తరలించి చేర్పించారు. సమయస్ఫూ ర్తితో స్పందించి మానవత్వాన్ని చాటుకున్న పిసి కిరణ్ కుమార్, హెచ్‌సి బషీర్‌ల సేవలను కులుసుంపురా పోలీస్ స్టేషన్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ ప్రత్యేకంగా అభినందించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ శైలికి , ప్రజా సంక్షేమానికి కులుసుంపురా పోలీసులు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటారని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

# గంజాయి అక్రమంగా రవాణా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠా గుట్టురట్టు

- ముగ్గురు నిందితుల అరెస్ట్ , 22.22 కిలోల ఎండు గంజాయి స్వాధీనం






**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో జూలై 22 (పీపుల్స్ న్యూస్) :**
గంజాయిని అక్రమంగా రవాణా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠాను బాలాపూర్ పోలీసులు గుట్టురట్టు చేసి ముగ్గురు నిందితులను అరెస్టు చేశారు. నగర కమిషనర్ టాస్క్ ఫోర్స్ (చార్మినార్ జోన్) బృందం , బాలాపూర్ పోలీసు స్టేషన్ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించిన తనిఖీల్లో అంతర్రాష్ట్ర గంజాయి విక్రేతల ముఠాను పట్టుకున్నారు. బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని షాహీన్‌నగర్, సాదత్ నగర్ బస్ స్టాప్ వద్ద నిర్వహించిన ఈ దాడిలో ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుండి 22.22 కిలోల ఎండు గంజాయి, 4 మొబైల్ ఫోన్లు ప్రయాణ సంచులను స్వాధీనం చేసుకున్నారు. వీటి మొత్తం విలువ సుమారు రూ. 12,00,000/- ఉంటుందని అధికారులు వెల్లడించారు. షాహీన్‌నగర్ కు చెందిన మీర్జా జాఫర్ బైగ్ అలియాస్ సద్దాం ( 35), ఆటో డ్రైవర్, కొత్తపేట కు చెందిన అవాద్ బిన్ అలీ యాఫై అలియాస్ అవాద్ ( 22 ) వాల్ పెయింటర్, కిషన్‌బాగ్ కు చెందిన సర్దార్ మన్ ప్రీత్ సింగ్ ధిల్లాన్ అలియాస్ ధిల్లాన్ (22) వెల్డర్ పనులు చేస్తుంటారు. బాలాపూర్ కొత్తపేటకు చెందిన మరొక పాత నేరస్థుడైన ఇబ్రహీం బామర్‌తో వీరి పరిచయం ఏర్పడింది. వీరందరూ కలిసి ఒడిశా రాష్ట్రంలోని బెర్హంపూర్ నుండి తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి, హైదరాబాద్‌లోని వినియోగదారులకు ఎక్కువ ధరకు విక్రయించి లాభపడాలని ప్లాన్ చేశారు. ఈ పథకం ప్రకారం ఈ నెల 17న నిందితులు ఒడిశా రాష్ట్రంలోని బెర్హంపూర్‌కు వెళ్లారు. అక్కడ జన్నీ అలియాస్ సన్నీ అనే వ్యక్తి వద్ద నుండి కిలో రూ. 5,000/- చొప్పున 22 కిలోల ఎండు గంజాయిని కొనుగోలు చేసి, మూడు బ్యాగులలో భద్రపరిచారు. అనంతరం రైలులో ఖమ్మం వరకు చేరుకున్నారు. ఈ నెల 20న మధ్యాహ్నం, ప్రధాన నిందితుడు ఇబ్రహీం బామర్ సూచనల మేరకు పోలీసులు దొరకకుండా ఉండేందుకు మీర్జా జాఫర్ బైగ్, అవాద్, మన్‌ప్రీత్ సింగ్ ఖమ్మంలో రైలు దిగి ఆర్టీసీ బస్సులో హైదరాబాద్‌కు బయలుదేరారు. ఇబ్రహీం బామర్ మాత్రం నేరుగా రైలులోనే హైదరాబాద్ చేరుకున్నాడు. హైదరాబాద్‌కు గంజాయి చేరిన తర్వాత, ఇబ్రహీం బామర్ సదరు గంజాయిని కొనుగోలుదారునికి అందజేయాలని ఆదేశించాడు. ఈ నెల 21న సాయంత్రం, నిందితులు ముగ్గురూ సాదత్ నగర్ బస్ స్టాప్ వద్ద గంజాయి బ్యాగులతో కొనుగోలుదారుని కోసం వేచి చూస్తుండగా, పక్కా సమాచారం అందుకున్న టాస్క్ ఫోర్స్ , బాలాపూర్ పోలీసులు దాడి చేసి వారిని అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో ప్రధాన నిందితుడు ఇబ్రహీం బిన్ సలీమ్ బామర్ అలియాస్ ఇబ్రహీం బామర్ మరియు గంజాయి సరఫరాదారుడు జన్నీ అలియాస్ సన్నీ (ఒడిశా) ప్రస్తుతం పరారీలో ఉన్నారు. వీరి కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. విచారణలో నిందితులు ముగ్గురూ పాత నేరస్థులని తేలింది. వీరిలో ప్రధాన నిందితుడైన మీర్జా జాఫర్ బైగ్ అలియాస్ సద్దాం బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీషీటర్‌గా ఉన్నాడు. ఇతనిపై గతంలో హత్యలు, హత్యాయత్నాలతో సహా 22 కేసులు ఉన్నాయి. అలాగే అవాద్ బిన్ అలీ యాఫై పై గతంలో 10 దొంగతనం కేసులు, సర్దార్ మన్ ప్రీత్ సింగ్ ధిల్లాన్ పై 2 హత్యాయత్నం కేసులు నమోదు కాబడ్డాయి. వీరిపై కేసు నమోదు చేసుకుని వీరి వద్ద నుంచి ఎండు గంజాయి: 22.22 కిలోలు, మొబైల్ ఫోన్లు: 04, ట్రాలీ బ్యాగులు: 02, బ్యాక్‌ప్యాక్ బ్యాగ్: 01 స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడిని చార్మినార్ జోన్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ ఎస్. సైదాబాబు పర్యవేక్షణలో, సబ్ ఇన్ స్పెక్టర్లు ఎం. మధు, ఎం. మహేష్, కె. రామారావు, పిసి ఎస్. బాల్ చందర్, టాస్క్ ఫోర్స్ సిబ్బంది , బాలాపూర్ పోలీస్ స్టేషన్ సిబ్బంది సంయుక్తంగా నిర్వహించారు.

# కొత్త పెన్షన్ల మంజూరులో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం

:- ఎంపిటిసిల ఫోరం మాజీ జిల్లా అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్



**పెద్దపల్లి,జూలై 22 ):-**
కొత్త పెన్షన్ల మంజూరులో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బిజెపి నాయకులు మరియు ఎంపిటిసిల ఫోరం పెద్దపల్లి మాజీ జిల్లా అధ్యక్షుడు మొలుమూరి శ్రీనివాస్ విమర్శించారు .బుధవారం రామగిరి మండలం సెంటనరీ కాలనీలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయినా కొత్త పెన్షన్లు మంజూరు చేయకపోవడం విడ్డూరమని అన్నారు. వెంటనే అర్హులైన వారందరికీ కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని, లేనిపక్షంలో బిజెపి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. మహాలక్ష్మి పథకం కింద మహిళలకు నెలకు రూపాయలు 2,500 ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయకపోవడం బాధాకరమని పేర్కొన్నారు. భర్తలను కోల్పోయి వితంతువులుగా మారిన మహిళలు ,విడాకులు పొందిన మహిళలు,ఒంటరి మహిళలు,వృద్ధులు సంవత్సరాలుగా పెన్షన్ కోసం ఎదురుచూస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నిలబెట్టుకోలేకపోయిందని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే వృద్ధాప్య పెన్షన్‌ను రూ. 4,000కు,వికలాంగుల పెన్షన్‌ను రూ. 6,000కు పెంచుతామని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు ఆ హామీలను అమలు చేయలేదని ఆరోపించారు. అధికారం కోసం అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజలను పట్టించుకోవడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం పెన్షన్ల విషయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుని అర్హులైన వృద్ధులు,వికలాంగులు, వితంతువులు,ఒంటరి మహిళలకు వెంటనే కొత్త పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మహిళలు,వృద్ధులు, వికలాంగులు,ఒంటరి మహిళలతో కలిసి భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ మేరకు ప్రభుత్వం వెంటనే స్పందించి హామీల అమలుకు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# నేను సైతం” కార్యక్రమం ద్వారా మరిన్ని సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి

సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్







**సైబరాబాద్ కమిషనరేట్,క్రైమ్ బ్యూరో జూలై 22 (పీపుల్స్ న్యూస్) :**
. ప్రజల భాగస్వామ్యంతో “నేను సైతం” కార్యక్రమం ద్వారా మరిన్ని సీసీటీవీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ సూచించారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో “నేను సైతం” కార్యక్రమంలో భాగంగా సీసీటీవీ కెమెరాల జియో ట్యాగింగ్, పర్యవేక్షణ, నిర్వహణ, విస్తరణపై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, అధ్యక్షతన బుధవారం సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ ప్రధాన కార్యాలయ ఆడిటోరియంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో స్పెషల్ బ్రాంచ్ (ఎస్‌బీ) డీసీపీ వై.వి.ఎస్. సుధీంద్ర తో పాటు వివిధ విభాగాల అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నివారణ, నేరాల దర్యాప్తు, కీలక సమాచార సేకరణలో సీసీటీవీ కెమెరాలు అత్యంత కీలకమైన పాత్ర పోషిస్తున్నాయన్నారు. కమిషనరేట్ పరిధిలో ఇప్పటికే ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాలన్నింటినీ జియో ట్యాగింగ్ చేసి వాటి వివరాలను డిజిటల్ డేటాబేస్‌లో నమోదు చేయాలని, కొత్తగా ఏర్పాటు చేసే ప్రతి కెమెరాను కూడా వెంటనే జియో ట్యాగింగ్ చేయాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్‌లో సీసీటీవీ వ్యవస్థ పర్యవేక్షణ కోసం ప్రత్యేక అడ్మిన్‌ను నియమించి, కెమెరాలు నిరంతరం పనిచేసేలా పర్యవేక్షించాలని సూచించారు. పనిచేయని కెమెరాలను వెంటనే మరమ్మతులు చేయించి, ఇప్పటికే ఉన్న కెమెరాలను పోలీసు పర్యవేక్షణ వ్యవస్థతో అనుసంధానం చేయాలని తెలిపారు. చాలా చోట్ల మరుగున పడిన డీవీఆర్ ఆధారిత సీసీటీవీ వ్యవస్థలను ఆధునిక ఎన్‌వీఆర్ సాంకేతికతకు అప్‌గ్రేడ్ చేసే అంశంపై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ప్రత్యేక దృష్టి సారించారు. కమిషనరేట్ వ్యాప్తంగా డీవీఆర్ వ్యవస్థలను దశలవారీగా ఎన్‌వీఆర్ విధానానికి మార్చేందుకు అవసరమైన చర్యలను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ఇందుకు సంబంధించిన సాంకేతిక అనుమతులు, మౌలిక సదుపాయాల కల్పన, పోలీస్ స్టేషన్ల నుంచి ప్రధాన కంట్రోల్ సెంటర్ వరకు నెట్‌వర్క్ అనుసంధాన ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. పోలీస్ స్టేషన్లలోని సీసీటీవీ నెట్‌వర్క్‌ను సెంట్రల్ కంట్రోల్ వ్యవస్థతో అనుసంధానం చేయడం ద్వారా ప్రత్యక్ష పర్యవేక్షణ, వీడియో రికార్డింగ్, ఫుటేజీ నిల్వ, అవసరమైన సమయంలో ఆధారాల సేకరణ, విశ్లేషణ మరింత వేగంగా, సమర్థవంతంగా నిర్వహించవచ్చని తెలిపారు. సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసిన వెండర్లు కెమెరాల నిర్వహణ, సాంకేతిక లోపాల పరిష్కారం, సేవల నిరంతర అందుబాటుపై పూర్తి బాధ్యత వహించాలని సీపీ స్పష్టం చేశారు. జియో ట్యాగింగ్ ప్రక్రియ, సాఫ్ట్‌వేర్ వినియోగం, కెమెరాల నిర్వహణపై అధికారులు, సిబ్బంది, వెండర్లకు ప్రత్యేక శిక్షణ, ప్రాక్టికల్ సెషన్లు నిర్వహించాలని సూచించారు. సాంకేతికతను సమర్థవంతంగా వినియోగిస్తూ సీసీటీవీ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేయడం ద్వారా నేరాలను అరికట్టడంతో పాటు, నేరాల దర్యాప్తు సామర్థ్యాన్ని పెంచి ప్రజలకు మరింత మెరుగైన భద్రతను అందించవచ్చని డా. ఎం. రమేష్ తెలిపారు. సీసీటీవీ కెమెరాల జియో ట్యాగింగ్, సెంట్రల్ మానిటరింగ్, డీవీఆర్ నుంచి ఎన్‌వీఆర్ వ్యవస్థకు మార్పు ద్వారా నేరాలపై మరింత సమర్థవంతమైన పర్యవేక్షణ సాధ్యమవుతుందని, తద్వారా నేరాలు గణనీయంగా తగ్గుముఖం పడతాయని ఆయన పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో “నేను సైతం” కార్యక్రమాన్ని మరింత విస్తరించి, నివాస గృహాలు, అపార్ట్మెంట్లు, వ్యాపార సంస్థలు, పరిశ్రమలు, విద్యాసంస్థల్లో నాణ్యమైన సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు చేసి పోలీసులతో అనుసంధానం చేయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ప్రజల సహకారం, ఆధునిక సాంకేతికత కలిసివస్తే సైబరాబాద్ కమిషనరేట్‌ను మరింత సురక్షితమైన ప్రాంతంగా తీర్చిదిద్దడం సాధ్యమవుతుందని కమిషనర్ పేర్కొన్నారు.

# మంత్రి పదవి పై హర్షం వ్యక్తం చేసిన ఏర్పుల పరమేష్



**చిట్యాల,జూలై 23 ):** నకిరేకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ వేముల వీరేశంకు రాష్ట్ర మంత్రివర్గంలో చోటు రావడంపై చిట్యాల పట్టణానికి చెందిన 9వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ ఏర్పుల పరమేష్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుధవారం నకిరేకల్ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో వేముల వీరేశం ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# విద్యుత్ బిసి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో వీరేశం కు ఘన సన్మానం




**చిట్యాల,జూలై 23**
నకిరేకల్ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ వేముల వీరేశం రాష్ట్ర మంత్రివర్గంలో నియమితులైన సందర్భంగా బుధవారం నకరేకల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం డివిజన్ ప్రధాన కార్యదర్శి దామనూరు ఈశ్వర్ ఆధ్వర్యంలో మంత్రి వీరేశంను కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా దామనూరు ఈశ్వర్ మాట్లాడుతూ నకిరేకల్ నియోజకవర్గ అభివృద్ధికి ప్రజా సంక్షేమానికి అహర్నిశలు శ్రమిస్తున్న ఎమ్మెల్యే వీరేశం సేవలను అధిష్టానం గుర్తించి మంత్రి పదవి ఇవ్వడం అభినందనీయమన్నారు. ప్రభుత్వ విప్ మంత్రి వేముల వీరేశం నాయకత్వంలో నకిరేకల్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమ్మటి వెంకన్న, సమ్మెట సైదులు, శ్రీనివాస్, రవికుమార్, బుచ్చి రాములు, లక్ష్మీనారాయణ, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# సర్ ప్రక్రియ నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలి

:- ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**రామగుండం,జులై 22**
రామగుండం నియోజకవర్గంలో సర్ ప్రక్రియ నిర్ణీత గడువులోపు పూర్తి చేయాలని ఎం ఎల్ ఏ రాజ్ ఠాకూర్ అన్నారు. వివిధ శాఖల అధికారులతో ఎన్ టి పి సి మిలీనియం హాల్ లో మేయర్ మహంకాళి స్వామి,అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు ), కమీషనర్ జె. అరుణ శ్రీ తో కలిసి బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భశీగా ఆయన మాట్లాడుతూ సింగరేణి,ఎన్ టి పి సి లో కార్మికులు షిఫ్ట్ కు హాజరైన సమయంలో సర్ ప్రక్రియపై అవగాహన కల్పించాలని,ప్రజా స్వామ్యంలో ఓటు వజ్రాయుధం కాబట్టి ఏ ఒక్క ఓటు కూడా అనవసరంగా పోకుండా చూడాల్సిన సామాజిక బాధ్యత కూడా బూత్ లెవెల్ అధికారులపై ఉందని తెలిపారు. అలాగే అంటువ్యాధులు వ్యాపించకుండా అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య ఆరోగ్య శాఖాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సింగరేణి కాలనీలలో శానిటేషన్ పై దృష్టి సారించాలని,పిచ్చి చెట్లు,అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించాలని, పేద వాళ్ళు సింగరేణి స్థలంలో ఇల్లు నిర్మించుకుంటే సింగరేణి అధికారులు అభ్యంతరం వ్యక్తం చేయవద్దని తెలిపారు. సింగరేణి సంస్థ ఓబి మట్టి కుప్పల్లో పెద్ద సశీఖ్యలో మొక్కలు నాటాలని అక్కడ వెదురు మొక్కలు ఏపుగా పెరగడానికి అవకాశం ఉందని, పందులు పెంచుకోవడానికి సింగరేణి స్థలాలు కేటాయించాలని కోరారు. పుష్కరాల పనులపై కూడా దృష్టి సారించాలని అన్నారు. రామగుండం నగర మేయర్ మాట్లాడుతూ సింగరేణి ప్రాంతాల్లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని,క్వార్టర్ల వెనుక వైపు చెత్త జమ కాకుండా చూడాలని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), కమిషనర్ జె.అరుణ శ్రీ మాట్లాడుతూ వర్షపు నీళ్లు ఒడిసి పట్టడానికి పెద్ద మొతఅభ్యంతరం వ్యక్తం చేయవద్దని తెలిపారు. సింగరేణి సంస్థ ఓచూడాలని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు), బి మట్టి కుప్పల్లో పెద్ద సశీఖ్యలో మొక్కలు నాటాలని అక్కడ వెదురు మొక్కలు_ంలో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పలు విభాగాల అధికారులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## ఎజెండాలో నీట్‌పై చర్చ ఎందుకు లేదు !



తప్పు జరిగినప్పుడు ప్రభుత్వంలో ఎవరు ఉంటే వారినే నిందిస్తారు. వారిమీదే విమర్శలు గుప్పిస్తారు. పాలన బ్రహ్మాండంగా చేస్తుంటే..పకడ్బందీగా చర్యలు తీసుకుని ఉంటే నీట్ పేపర్ ఎందుకు లీక్ అవుతుంది. ఎందుకు దుర్మార్గులు పేపర్ అమ్ముకునేందుకు సాహసిస్తారు. ఇలా చేయడం వల్ల ఎందరో విద్యార్థుల జీవితాలు చిన్నాభిన్నం అయ్యాయి. కొందరు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. ఇదంతా కూడా ప్రభుత్వ వైఫల్యంగానే చూడాలి. అన్ని రాష్ట్రాలు తమంత తాముగా ఎంసెట్ నిర్వహించుకుని, పక్కగా ప్రవేశ పరీక్షలు నిర్వహిస్తే, దానిని కాదని నీట్‌ను ప్రవేశ పెట్టారు. కేంద్రం ఆంధీనంలోని ఎన్‌టిఎ నీట్ నిర్వహణలో ఎందుకు తప్పుచేసింది. ఎందుకు నిర్లక్ష్యంగా వ్యవహరించింది. నిజానికి పేపర్లు లీక్ చేసిన వారిని, అమ్ముకున్న వారిని బహిరంగంగా ఉరితీయాలి. ఇకపోతే ప్రస్తుతానికి వస్తే...పేపర్ లీక్‌లో విద్యామంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సోనమ్ వాంగ్‌చుక్ డిమాండ్ చేస్తూ వచ్చారు. దీక్షకు దిగారు, కాక్రోచ్ పార్టీ మొదటి డిమాండ్ ఇదే తమ డిమాండ్ అని ప్రకటించింది. ఢిల్లీలో ఆందోళనకు పిలుపును ఇచ్చింది. అయినా ప్రభుత్వం మొద్దునిద్ర వీడలేదు. దీనిపై ప్రధాని స్పందించలేదు. నిరంతరం విదీశీ పర్యటనలతో గడుపుతున్న ప్రధాని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల గురించి మాట్లాడడం లేదు. పార్లమెంట్ సమావేశాలకు ముందే ప్రధాని స్పందించి, సిజెపి నేతలను పిలిచి మాట్లాడడం, నీట్‌పై తీసుకుంటున్న చర్యలను వివరించడం జరిగివుంటే బాగుండేది. నిజానికి సమస్యలను పరిష్కరించడం అన్నది ప్రజల కోసమే కదా. మరి ఎందుకు పెద్దగా స్పందించలేదన్నదే సమస్య. ఇకపోతే కాక్రోచ్ పార్టీ చేస్తున్న ఆందోళనలను హైజాక్ చేసేందుకు కాంగ్రెస్ , రాహుల్ గాంధీ యత్నించారనే చెప్పాలి. విద్యార్థుల ఆందోళనలో దూరడం ద్వారా సమస్యకు రాజకీయం పులిమారు. రాహుల్‌కు సమస్యల పట్ల చిత్తశుద్ధి కనిపించడం లేదు. పార్లమెంటులో చర్చించి, ప్రభుత్వాన్ని నిలదీయాల్సిన పెద్దమనిషి రాజకీయ డ్రామాకు తెరతీసారు. ఇకపోతే అధికార పార్టీ నేతలు చేస్తున్న వాదనలో పసలేదు. నీట్ పేపర్ లీక్ అంశంపై కాంగ్రెస్ పార్టీ విద్యార్థుల భవిష్యత్తుతో రాజకీయాలు చేస్తోందని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వం పార్లమెంట్‌లో చర్చకు సిద్ధంగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ రాజకీయ ప్రదర్శనకే ప్రాధాన్యత ఇచ్చిందని ఆరోపించారు. ప్రధాని నివాసం ఎదుట రాహుల్ గాంధీ నేతృత్వంలో జరిగిన నిరసనపై స్పందించిన బీజేపీ జాతీయ అధ్యక్షుడు నితిన్ నబీన్, ఇది భారత రాజకీయ చరిత్రలో ఒక చీకటి రోజని పేర్కొంటూ ప్రజాస్వామ్య సంప్రదాయాలను కాంగ్రెస్ ఉల్లంఘించిందని విమర్శించారు. విమర్శించ డానికి ఎన్నయినా చెప్పవచ్చు. నిజానికి నీట్ అంశంపై చర్చను ఎజెండాలో పెట్టివుంటే సమస్య వచ్చి ఉండేది కాదు. ఎందుకు అజెండాలో పెట్టలేదో ముందుగా కేంద్రం వివరణ ఇవ్వాలి. మొత్తంగా ఇప్పుడు తప్పెవరిదంటే..అధికార పార్టీదే అని చెప్పాలి. సమస్యపై చిత్తశుద్ధి లేకపోవడం వల్లనే దేశ రాజధాని ఢిల్లీ ఆందోళనలతో అట్టుడుకుతోంది. సీజేపీ, కాంగ్రెస్ ధర్నాలతో హైటెన్షన్ నెలకొంది. విద్యార్థులపై లాఠిచార్జ్‌కు నిరసనగా.. ప్రధాని నివాసం దగ్గర 3 గంటలపాటు కాంగ్రెస్ మెరుపుధర్నా నిర్వహించింది. పార్లమెంటు వాయిదా తర్వాత పాదయాత్ర చేసిన కాంగ్రెస్ ఎంపీలు.. నేరుగా ప్రధాని నివాస దగ్గరకు వెళ్లి ధర్నా నిర్వహిచారు. నీట్ పేపర్ లీక్‌పై ప్రధాని, హోంమంత్రి, విద్యాశాఖ మంత్రి రాజీనామాకు రాహుల్ డిమాండ్ చేశారు. కాగా.. రాహుల్, ప్రియాంక సహా.. ఆందోళనకారులను అదుపులోకి తీసుకున్న పోలీసులు.. ఆ తర్వాత రాత్రి విడుదల చేశారు. 'చలో సంసద్' మార్చ్ సందర్భంగా కాక్రోచ్ జనతా పార్టీ నిరసనకారులపై పోలీసుల చర్యలు, కాంగ్రెస్ ధర్నా.. తర్వాత కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ మంగళవారం తొలిసారిగా స్పందించారు. ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ విద్యార్థులను రాజకీయ సాధనంగా వాడుకుంటున్నాయని ఆరోపించారు. నీట్ పేపర్ లీక్ వివాదానికి సంబంధించిన సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయకుండా, పార్లమెంట్ వర్షాకాల సమావేశాల్లో కాంగ్రెస్ గందరగోళం సృష్టించేందుకు ప్రయత్నిస్తోందని ప్రధాన్ ఆరోపించారు. పార్లమెంటులో నీట్ అంశంపై సవివరంగా చర్చించడానికి ప్రభుత్వం సుముఖత వ్యక్తం చేసినప్పటికీ, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసం వెలుపల నిరసన చేపట్టారని కేంద్ర మంత్రి ఎక్స్‌లో పోస్ట్ చేశారు. సమగ్ర చర్చకు తాము సిద్ధంగా ఉన్నామని ప్రభుత్వం తెలియజేసినప్పటికీ, కాంగ్రెస్ ప్రజాస్వామ్య చర్చ కన్నా రాజకీయ ప్రదర్శనకే ప్రాధాన్యత ఇచ్చిందన్నారు. రాహుల్ గాంధీకి విద్యార్థులు అవసరం లేదు.. గొడవలు సృష్టించడమే లక్ష్యమంటూ పేర్కొన్నారు.. విద్యార్థుల భవిష్యత్తుతో కాంగ్రెస్ రాజకీయం చేస్తుందని ఆరోపించారు. విద్యార్థులకు సమాధానాలు, సంస్కరణలు, జవాబుదారీతనం అందించడానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అంటున్న ధర్మేంద్ర ప్రధాన్ ఇంతకాలం ఎందుకు స్పందించ లేదో చెప్పాలి. విపక్షంలో ఉన్నవారు ఎవ్వరైనా రాజకీయం చేస్తారు. బిజెపి కూడా అదే చేసేది. ప్రజాస్వామ్య నియమాలను, పార్లమెంటరీ సంప్రదాయాలను పాటిస్తే మంచిది. సమస్య ఏదైనా చర్చకు అవకావం రావాలి. ఎందుకంటే ఈ మధ్య కాలంలో పార్లమెంటులో సమర్థవంతంగా చర్చలు సాగడం లేదు. సమస్యలపై ప్రస్తావన జరగడం లేదు.ఇందుకు అధికార పక్షానిదే ప్రధాన బాధ్యత. విద్యార్థులు లేవనెత్తుతున్న సమస్యలపై ప్రభుత్వం చర్చించాలనుకుంటే ఎందుకు ఎజెండాలో పెట్టలేదో చెప్పాలి. ప్రజాస్వామ్యంలోప్రతిపక్ష పార్టీకి నిరసన తెలిపే హక్కు ఉంటుంది. పార్లమెంటులో చర్చలకు అవకాశం రానప్పుడు ఎవ్వరైనా వీధుల్లోనే నిరసనలు తెలుపుతారు. తాము అనుకున్నట్లుగానే పార్లమెంట్ నడవాలని పాలకపక్షం కోరుకోవడం సరికాదు. ప్రజలకు ఏది అవసరమో అది గుర్తించి, చర్చించి, పరిష్కరిస్తే మంచిది.నీట్‌పై చర్చించి, లీకులు లేకుండా, అన్ని రాష్ట్రాలకు ఆమోదయోగ్యంగా నిర్ణయం తీసుకుంటే మంచిది.

# ప్రధాని ఇంటిముందు ధర్నాకు కాంగ్రెస్ మాస్టర్ ప్లాన్

**● ఖర్గే నివాసానికి వెళ్లి...గుట్టుచప్పడు కాకుండా ధర్నా ● పోలీసులను ఆయోమయంలోకి నెట్టి కాంగ్రెస్ తీరు**



**న్యూఢిల్లీ,జులై22:** ఢిల్లీలోని లోక్ కళ్యాణ్ మార్గ్‌లో ఉన్న ప్రధాని మోదీ నివాసం ముందు మంగళవారం కాంగ్రెస్ నేతలు మెరుపు ధర్నా చేపట్టిన విషయం పక్కా ప్లాన్‌తో చేపట్టినట్లు తెలుస్తోంది. నీట్ పేపర్ లీకేజీతో పాటు సీజేపీ కార్యకర్తలపై లాఠీఛార్జ్ అంశంలో ఆ ధర్నా నిర్వహించారు. అయితే కట్టుదిట్టమైన లోక్ కళ్యాణ్ మార్గ్ కు కాంగ్రెస్ నేతలు అంతా ఎలా వెళ్లారని ఢిల్లీ పోలీసులు ఇప్పుడు ఆరా తీసే పనిలో పడ్డారు. వాస్తవానికి మంగళవారం కాంగ్రెస్ నేత మల్లిఖార్జున్ ఖర్గే బర్త్‌డే సెలబ్రేట్ చేసుకున్నారు. ఆ పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొనేందుకు ఖర్గే ఇంటికి కాంగ్రెస్ నేతలు వెళ్లారు. సెంట్రల్ ఢిల్లీలోని రాజాజి మార్గ్‌లో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఖర్గే నివాసం ఉన్నది. కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీ, కేసీ వేణుగోపాల్‌తో పాటు అనేక మంది ఎంపీలు తొలుత మల్లిఖార్జున్ ఖర్గే ఇంటికి వెళ్లారు. ఖర్గేకు 84వ పుట్టిన రోజు విషెస్ తెలిపారు. కానీ కాంగ్రెస్ నేతలు అకస్మాత్తుగా మరో ప్లాన్ వేశారు. రాహుల్ గాంధీ నేతృత్వంలో కాంగ్రెస్ నేతలు ప్రధాని ఇంటి వైపు ర్యాలీ తీశారు. ఖర్గే ఇంటికి కొన్ని మీటర్ల దూరంలోనే ప్రధాని మోదీ నివాసం ఉన్నది. అతి తక్కువ సమయంలోనే కాంగ్రెస్ ఎంపీలు .. ప్రధాని మోదీ గేటు ముందు చేరుకున్నారు. అక్కడే మెరుపు దాడికి దిగారు. సుమారు మూడు గంటల పాటు బైఠాయించారు. ఢిల్లీ పోలీసులు ఈ ఘటనతో షాక్ అయ్యారు. సెక్యూర్టీ ఉల్లంఘన జరిగినట్లు పోలీసులు భావిస్తున్నారు. కట్టుదిట్టమైన ప్రాంతంలోకి ఒకేసారి ఇంత మంది ఎలా వచ్చారని పోలీసులు ఆలోచిస్తున్నారు. అయితే ఖర్గే పుట్టినరోజు కావడం వల్ల ఆ ప్రాంతంలో భారీ సంఖ్యలో ఉదయం నుంచే జనం ఉన్నారని, రాజాజి మార్గ్‌లో అనేక వాహనాలను కూడా పార్క్ చేసినట్లు ఓ సీనియర్ పోలీసు అధికారి తెలిపారు.

7 లోక్ కల్యాణ్ మార్గ్ లొకేషన్‌లో కాంగ్రెస్ ఎంపీలు ధర్నాకు దిగడం పట్ల ఢిల్లీ పోలీసులు కన్ఫ్యూ జన్‌లో ఉన్నట్లు తెలిసింది.అయితే ఈ ఘటనకు ఎవరు బాధ్యత తీసుకుంటారో తెలియదు. కానీ ఢిల్లీ పోలీసు లు మాత్రం సెక్యూర్టీ ఉల్లంఘన జరిగినట్లు అంగీకరి స్తున్నారు. ఖర్గే ఇంటికి చేరిన కాంగ్రెస్ నేత లు.. పార్లమెంట్ సమీపంలో ఉన్న విజయ్ చౌక్‌కు ర్యాలీ తీస్తారని భావించినట్లు కొందరు పోలీసులు చెప్పారు.

# చలో సంసద్‌పై పోలీసుల లాఠిన్యం

**● అత్యవసర చర్చకు సుప్రీం తిరస్కరణ**

**న్యూఢిల్లీ,జులై22:** కాక్రోచ్ జనతాపార్టీ 'చలో సంసద్' మార్చ్‌లో భాగమైన నిరసనకారులపై పోలీసు లాఠీఛార్జ్‌కు వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలైంది. అయితే.. దాని అత్యవసర విచారణకు అత్యున్నత న్యాయస్థానం నిరాకరించింది. కోర్టు సమయాన్ని వృథా చేయొద్దని.. అలాగే పిటిషనర్ కూడా తన సమయాన్ని వృథా చేసుకోవద్దని ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ సూచించారు. నిరసనకారులపై పోలీసు చర్యకు సంబంధించిన వీడియోల గురించి పిటిషనర్ తరఫు న్యాయవాది ప్రస్తావించగా..'మాకు వీడియోలు చూసే సమయం లేదు' అని సీజేఐ వ్యాఖ్యానించారు. ఈ పిటిషన్ అత్యవసర విచారణకు దిల్లీ హైకోర్టు కూడా నిరాకరించిన సంగతి తెలిసిందే. ఈ అంశంలోకి తమను లాగొద్దని వ్యాఖ్యానించింది. దాంతో ఈ వ్యవహారం సుప్రీంకోర్టుకు చేరింది.

ఈ లాఠీఛార్జిపై కోర్టు పర్యవేక్షణలో దర్యాప్తు జరిపించాలని పిటిషనర్ కోరారు. నీట్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, విద్యా వ్యవస్థలో సంస్కరణలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) చేపట్టిన చలో పార్లమెంటు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీసింది. వేల మంది సీజేపీ మద్దతుదారులు పార్లమెంటువైపు దూసుకురావడం, బారికేడ్లను దాటి వెళ్లేందుకు ప్రయత్నించడంతో పోలీసులు అడ్డుకుని బాష్పవాయు గోళాలు ప్రయోగించడం, లాఠీఛార్జి చేయడంతో ఆ ప్రాంతం రణరంగాన్ని తలపించింది. పలుచోట్ల రాళ్లు రువ్వడం, ఘర్షణ పడటం, తోపులాటలతో అటు పోలీసులు, ఇటు ఆందోళనకారులు గాయపడ్డారు. చాలా మంది రక్తమోడుతున్న వీడియోలు వైరలయ్యాయి. వీటిని చూపుతూ విచారణ కోరారు. అయితే సుప్రీం ప్రధాన న్యాయమూర్తి వాటిని తిరస్కరించారు. అత్యవసరంగా చర్చించాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పారు.

# మేధో వలస

గగన్‌యాన్, చంద్రయాన్–4 లాంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులకు సంసిద్ధమవుతున్నవేళ ఇండియన్ స్పేస్ రీసెర్చ్ ఆర్గనైజేషన్ (ఇస్రో)లో సీనియర్ శాస్త్రవేత్తల వరస స్వచ్ఛంద రాజీనామాలు, ఉద్యోగ విరమణల నిర్ణయాలు దేశం మొత్తాన్ని కుదిపేస్తున్నాయి. ఇలా సీనియర్ల రాజీనామాలు ఇస్రోలో కొత్తేమీ కాదు. కానీ, ఒకేసారి నూట ఇరవై మంది, అది కూడా 'ఏ' గ్రూప్ శాస్త్రవేత్తలు, సాంకేతిక నిపుణులు రాజీనామాలు చేయడం మాత్రం కచ్చితంగా ఇదే మొదటిసారి. వీరంతా ఎందుకు రాజీనామాలు చేశారు? అసలు ఇస్రోలో ఏం జరుగుతోంది? ఈ పరిణామాలు దేనికి సంకేతం? ఇవి ఇప్పుడు అందరిని వేధిస్తున్న ప్రశ్న.నిజానికి 2020 వరకు అంతరిక్ష రంగానికి సంబంధించిన అన్ని విషయాల్లోనూ ఇస్రో ఆధిపత్యమే కొనసాగేది. కానీ 2023లో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన "భారత అంతరిక్ష విధానం" ఈ రంగాన్ని సమూ లంగా మార్చేసింది. ప్రయివేటు రంగానికి తలుపులు బార్లా తెరవడంతో అనేక స్టార్టప్‌లుపుట్టగొడుగుల్లా పుట్టు కొచ్చాయి. ఉపగ్రహాల తయారీ, రాకెట్ల నిర్మాణం, భూమి నుంచి అంతరిక్ష కార్యకలాపాలను పరిశీలించే కేంద్రాల నిర్వహణలో కార్పొరేట్ కంపెనీల పాత్ర గణనీయంగా పెరిగింది. ప్రయివేటీకరణ వల్ల ఇస్రోపై భారం తగ్గుతుందనే కుంటిసాకులు చెప్తున్నప్పటికీ, అసలు సవాలు అది కాదు. ఈ ప్రయివేటురంగ సంస్థలు అనుభవజ్ఞులైన ఇస్రో శాస్త్రవేత్తలకు భారీ వేతనాలు, మెరుగైన సదుపాయాలు కల్పించి తమ వైపు తిప్పు కుంటున్నాయి. దీనిపై కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రి జితేంద్రసింగ్ స్పందిస్తూ "ఎంతో మంది వెళ్తుంటారు.. వస్తుంటా రు" అని ఒక్క మాటలో తేల్చేశారంటే కేంద్ర ప్రభుత్వ వైఖరి ఎలా ఉందో స్పష్టమవుతుంది.అంతరిక్ష




రంగాన్ని ప్రయివేటు సంస్థలకు, దేశీ–విదేశీ పెట్టుబడి శక్తులకు తెరిచి ఉంచుతూ కేంద్రం తీసుకున్న నిర్ణయాలు ఇస్రో స్వయం ప్రతిపత్తిని దెబ్బతీశాయి. లాభాపేక్షే పరమావధిగా పనిచేసే ప్రయివేటు కార్పొరేట్ సంస్థలు, ఇస్రోలో తయారైన మేధోసంపత్తిని భారీ ప్యాకేజీలతో తమ వైపు తిప్పుకుంటున్నాయి. ప్రభుత్వ రంగంలో శాస్త్రవేత్తల శ్రమకు తగిన గుర్తింపు, సరైన వేతనాలు, పరిశోధనలకు అవసరమైన బడ్జెట్ కేటాయింపులను ఉద్దేశపూర్వకంగానే తగ్గించడం వెనుక ప్రభుత్వ రంగాన్ని నిర్వీర్యం చేసే కుట్ర దాగి ఉంది. ప్రభుత్వ రంగాన్ని బలహీనపరిచి, ఆ తర్వాత "నిర్వహణ సాధ్యం కావడం లేదు" అనే మిషతో ప్రయివేటుకు అప్ప గించే క్రమబద్ధమైన దోపిడీ వ్యూహం ఇక్కడ స్పష్టంగా కనిపిస్తోంది.భద్రత, సార్వభౌమత్వంతో ముడిపడి ఉన్న అంతరిక్ష రంగాన్ని కేవలం లాభనష్టాల కోణంలో చూడటం చారిత్రక తప్పిదమవుతుంది. ప్రయివేటీకరణ వల్ల తాత్కాలికంగా నిధులు సమకూరినట్టు అనిపించినా, దీర్ఘ కాలంలో అది దేశ స్వయం సమృద్ధిని దెబ్బతీస్తుంది. జాతీయ ప్రయోజనాల కంటే కార్పొరేట్ లాభాలు ముఖ్యం కాదనే సత్యాన్ని పాలకులు గుర్తించి, అంతరిక్ష రంగంలో ప్రయివేటీకరణ దూకుడుకు బ్రేకులు వేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఈ వరుస రాజీనామాలు దేశ సార్వభౌమత్వానికి, ప్రజాస్వామ్య ఆర్థిక వ్యవస్థకు కేంద్ర పాలకులు చేస్తున్న ద్రోహాన్ని కండ్లకు కడుతున్నాయి.అనుభవజ్ఞులు వెళ్లిపోతే వారి స్థానాలు భర్తీ చేయడం అంత సులభం కాదు. రాజీనామాల నేపథ్యంలో ప్రభుత్వం ఎదుర్కోవలసిన పెద్ద సవాలిదే. అంతరిక్ష రంగంలో ప్రయివేటు రంగం పాత్ర పెరగాలన్నది ప్రభుత్వ విధానం. ఉపగ్రహాలు, రాకెట్ల తయారీ, భూమ్మీద నుంచి అంతరిక్ష వ్యవహారాలను పరిశీలించే కేంద్రాలు ప్రయివేటు రంగంలో పెంచాలన్నది ప్రభుత్వ ఆలోచన. అనుభవజ్ఞులైన, సామర్థ్యం గల శాస్త్రవేత్తలు ఇస్రో వదిలి వెళ్ల కూడదంటే వారి ఉద్యోగాల్లో ఎదుగుదలకు తగిన అవకాశాలు కల్పించాలి. పరిశోధన చేయడానికి ఎక్కువ స్వేచ్ఛ ఇవ్వాలి. విధాన నిర్ణయాల్లోనూ తగిన స్వతంత్రత ఉండాల్సిందే. ప్రభుత్వ రంగాన్ని పరిరక్షించాలన్న ధ్యాస ప్రభుత్వానికి ఉంటే ఇవన్నీ ఆశించవచ్చు. ప్రయివేటు రంగాన్ని ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం అయినప్పుడు వీటన్నింటికీ అవకాశం ఎక్కడ ఉంటుంది?రక్షణ విభాగంలోనే ప్రయివేటు రంగానికి పెద్దపీట వేస్తున్న దశలో ప్రభుత్వ రంగ వ్యవస్థల పరిరక్షణకు ప్రాధాన్యం ఉంటుందనుకోలేం. అయితే గగన్‌యాన్, చంద్రమండలం నుంచి నమూనాల సేకరణ, చంద్రయాన్–4 లాంటి భారీ కార్యక్రమాలు ఉన్నప్పుడు ఆ లక్ష్యాలు సాధించడం ఎలా అన్నది అసలు సమస్య. ప్రయివేటు రంగాన్ని ప్రోత్సహిం చడమంటే ప్రభుత్వ రంగం పీక నొక్కేయడం కాకూడదు.

# తొండం లేని వినాయకుడు- ప్రపంచంలోనే ఏకైక నరముఖ బాల గణపతి ఆలయం ఇదే!

సాధారణంగా వినాయకుని స్వరూపం అనగానే చిన్న చిన్న కళ్లు, పెద్ద చెవులు, అతి పెద్ద బొజ్జ, తొండంతో కూడిన స్వరూపం మన కళ్ల ముందు కదలాడుతుంది. సాధారణంగా గజముఖం తో దర్శనమిచ్చే దర్శనమిచ్చే వినాయకుడు ఒకచోట మాత్రం మనవాకారంలో దర్శనమివ్వడం విశేషం, అది కూడా తొండం లేకుండా! ఈ ప్రత్యేకమైన గణపతి ఆకారం ప్రపంచంలో మరెక్కడా ఉండదు.నరముఖ వినాయక ఆలయం ఎక్కడ ఉంది?మానవుని ముఖంతో తొండం లేకుండా ఉండే ఆది గణపతి ఆలయం తమిళనాడు రాష్ట్రంలోని తిలతర్పణపురి గ్రామంలో ముక్తీశ్వర ఆలయ ప్రాంగణంలో వెలసి ఉంది. ఈ దేవాలయంలో మానవ రూపంలో వినాయకుడు దర్శనమిస్తాడు. ఈ గుడి తొండం లేని ఏకైక దేవాలయంగా ప్రపంచ ప్రసిద్ధి గాంచింది. మానవ రూపంలో కనిపించే ఈ దేవుడిని 'నర ముఖ' గణపతిగా పిలుస్తారు. ఈ క్షేత్రంలో పరమేశ్వరుడు ముక్తీశ్వరర్?గా స్వర్ణవల్లి సమేతుడై వెలసి ఉన్నాడు.



తిలతర్పణపురి పేరు ఇలా వచ్చింది

పూర్వం శ్రీరాముడు దశరథ మహారాజు మరణానంతరం భారతదేశమంతా తిరిగి ఎన్నో చోట్ల పిండాలు పెట్టినప్పటికీ తన తండ్రికి ముక్తి లభించకపోవడంతో శివుని ప్రార్థించగా పరమశివుడు ఇక్కడ ఉన్న కొలనులో స్నానం చేసి తన తండ్రికి పితృ తర్పణాలు వదిలి పెట్టమని చెప్పినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. శ్రీరాముడు తర్పణాలు విడిచిన క్షేత్రం కాబట్టి ఈ క్షేత్రాన్ని "తిలతర్పణపురి" అంటారు. తిలలు అంటే నువ్వులు, తర్పణాలు అంటే నీటిని విడిచి పెట్టడం, పురి అంటే స్థలం. శ్రీరాముడు తన పితృదేవతలకు సద్గతులు కల్పించడం కోసం నువ్వుల నీటిని విడిచి పెట్టిన ప్రదేశం కాబట్టి ఈ క్షేత్రానికి తిల తర్పణపురి అని పేరు వచ్చింది.లింగాలుగా మారిన శ్రీరాముని పూర్వీకులు

తిలతర్పణపురిలో రాములవారు తన తండ్రి అయిన దశరథునికి నాలుగు పిండాలు పెట్టగా ఆ వంశంలోని వారు లింగాల రూపంలో మారటం జరిగిందని ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. అందువల్ల ఈ ఊరిని తిలతర్పణపురిగా వ్యవహరించసాగారు.

పవిత్ర ధామంఈ ఆలయం ముఖ్యంగా భారతదేశంలోనే 7 మోక్ష ధామాలుగా భావించే కాశీ, రామేశ్వరం, శ్రీవాణ్యం తిరువెంకాడు, గయ, త్రివేణి సంగమంతో సరిసమానమైన పవిత్ర స్థలంగా ఖ్యాతి చెందింది.

పితృదోషాలు నుంచి విముక్తి

ఎవరైతే తమ పూర్వీకులకు పితృ కార్యక్రమాలు నిర్వహించలేక ఎన్నో బాధలతో ఇబ్బంది పడుతుంటారో వారు ఈ ఆలయాన్ని దర్శించి పెద్దలకు తర్పణాలు వదలటం ద్వారా ఆ దోషాల నుంచి విముక్తి పొందగలరు.

నరముఖ బాల గణపతి ప్రత్యేకత

అంతేకాక ఈ ఆలయంలో మరొక ప్రత్యేకత కూడా ఉంది. అదేమిటంటే ఇక్కడ నర ముఖంతో ఉన్న గణపతి బాల గణపతిగా పూజలందుకుంటున్నాడు. గర్భాలయంలో గణపతి తొండం లేకుండా బాలగణపతి రూపంలో మనిషి ముఖంతో వెలసి ఉండడం విశేషం. ఇలాంటి ఆలయం చాలా అరుదుగా ఉంటుంది. దీన్నే ఆది వినాయక ఆలయం అని కూడా పిలుస్తారు.

ఇతర ఉపాలయాలు

తిలతర్పణపురి క్షేత్రంలో నరముఖ గణపతి తో పాటు పరమేశ్వరుడిని, స్వర్ణవల్లి దేవిని, సరస్వతి దేవిని కూడా దర్శించుకోవచ్చు.

అగస్త్యుడు పూజించే గణపతి

ప్రతి మాసంలో పౌర్ణమి తరువాత వచ్చే సంకటహర చతుర్థి రోజు అగస్త్య మహర్షి స్వయంగా ఆది వినాయకుడిని పూజిస్తారని ఇక్కడి భక్తుల విశ్వాసం. ఈ నరముఖ గణపతిని పూజించడం వల్ల విద్యార్థులకు బుద్ధి బలం పెరుగుతుందని, అఖండ విజయాలు సాధిస్తారని నమ్మకం. అంతేకాదు నరముఖ గణపతి దర్శనంతో కుటుంబ సంబంధాలు బలపడతాయని, కుటుంబంలో సుఖశాంతులు నెలకొంటాయని, అష్టైశ్వర్యాలు సిద్ధిస్తాయని విశ్వాసం.

ఎలా చేరుకోవాలి?

తిలతర్పణపురి నరముఖ గణపతి ఆలయం తమిళనాడులోని కూతనూరు సరస్వతీ ఆలయానికి 3 కి. మీల దూరంలోను, తిరునల్లార్ శని భగవానుని ఆలయానికి 25కి.మీ ల దూరంలోను వెలసి ఉంది.

సిద్ధి బుద్ధిని ప్రసాదిస్తున్న ఈ నరముఖ గణపతి ఆలయాన్ని మనం కూడా దర్శించి తరిద్దాం.

ఓం శ్రీ మహాగణాధిపతయే నమఃఅంతేకాక ఈ ఆలయంలో మరొక ప్రత్యేకత

ముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంతవరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం .

# మటన్ ప్రియులకు అలర్ట్.. మాంసంలోని ఆ భాగాలను తింటే గుండె జబ్బులు తప్పవు.. వైద్యుల షాకింగ్ నివేదిక!



మటన్ ప్రియులు పొరపాటున ఈ పార్ట్ తిన్నారో... ఈ జబ్బుల ముప్పు


అంతర్జాతీయ వైద్య సంస్థ అయిన క్లీవ్‌ల్యాండ్ క్లినిక్ నివేదికల ప్రకారం... మటన్‌లోని అన్ని భాగాలలో ఒకే పరిమాణంలో కొవ్వు ఉండదు. మనం కొనుగోలు చేసే భాగాలను బట్టి అందులోని కేలరీలు , సంతృప్త కొవ్వుల శాతం మారుతుంటుంది. చెడు ముక్కలను ఎంచుకోవడం వల్ల అది మన శరీరంలో చెడు కొలెస్ట్రాల్‌ను విపరీతంగా పెంచుతుంది. కాబట్టి మటన్ తినేముందు చాలా జాగ్రత్తగా ఉండాలి. ఏ భాగంలో కొవ్వు , కేలరీలు ఎక్కువగా ఉంటాయి? మాంసాహార ప్రియులు ఎక్కువగా ఇష్టపడే మటన్‌లోని రొమ్ము (దీతీఋర్), పక్కటెముకలు (=అఎం) , మెడ (చీవఏఎ) భాగాలలో కొవ్వు , కేలరీలు అత్యధిక పరిమాణంలో ఉంటాయి. ఈ భాగాలు వండిన తర్వాత తినడానికి చాలా జ్యూసీగా, మృదువుగా , ఎంతో రుచికరంగా ఉన్నప్పటికీ, వీటిలో ఉండే అధిక కొవ్వు పదార్థాలు శరీరంలో ఎల్‌డీఎల్ (ాణూ -- చెడు కొలెస్ట్రాల్) స్థాయిలను చాలా వేగంగా పెంచుతాయి. కాబట్టి గుండె జబ్బులు ఉన్నవారు లేదా బరువు తగ్గాలనుకునే వారు ఈ భాగాలకు దూరంగా ఉండటం మంచిది.ఏ భాగాలు ఆరోగ్యకరమైనవి? మీరు తక్కువ కొవ్వు , ఎక్కువ ప్రోటీన్ పొందాలనుకుంటే మటన్ కొనేటప్పుడు సరైన భాగాలను ఎంచుకోవాలి. మేక వీపు భాగం, కాలు లేదా తొడ మాంసంలో కొవ్వు శాతం చాలా తక్కువగా ఉంటుంది. వైద్య పరిభాషలో దీనిని 'లీన్ మీట్' అంటారు. మీరు బరువు నియంత్రణలో ఉంచుకోవాలన్నా లేదా కొలెస్ట్రాల్, గుండె ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతున్నా కూడా ఈ తొడ లేదా కాలు భాగంలోని ముక్కలను ఎంచుకుని తినడం అత్యంత సురక్షితమైన మార్గం.

గుండెపోటు ప్రమాదం మటన్‌ను పరిమితికి మించి ఎక్కువగా తినడం వల్ల శరీరానికి తీవ్రమైన హాని కలుగుతుంది. మటన్‌లోని సంతృప్త కొవ్వులు రక్తనాళాల లోపలి పొరలలో (ూతీవతీఆవం) కొవ్వు గడ్డలుగా పేరుకుపోయేలా చేస్తాయి. దీనివల్ల కాలక్రమేణా రక్త ప్రసరణకు తీవ్ర ఆటంకాలు ఏర్పడి, అధిక రక్తపోటు, గుండెపోటు వచ్చే ప్రమాదం గణనీయంగా పెరుగుతుంది.

యూరిక్ యాసిడ్ , కీళ్ల నొప్పులు మటన్‌లో 'ప్యూరిన్లు' అనే రసాయన సమ్మేళనాలు అధికంగా ఉంటాయి. ఇవి శరీరంలో జీర్ణం అయినప్పుడు యూరిక్ యాసిడ్‌గా మారతాయి.

# పార్వతీదేవి ప్రతిష్టించిన మహా గణపతి- శని దోషాలు తొలగించే కమండల ఆలయ గురించి తెలుసా?





దక్షిణ భారతంలో వినాయకుని ఆలయాలు అనేకం ఉన్నాయి. తమిళనాట పిళ్ళయార్ గా పూజలందుకునే గణనాథుడు కర్ణాటకలో అనేక ప్రాంతాల్లో స్వయంభువుగా వెలసి ఉన్నాడు. ప్రతి దేవాలయానికి ఒక్కొక్క ప్రత్యేకత ఉంటుంది. ముఖ్యంగా పురాణ ప్రధానమైన దేవాలయాలే ఇందులో ఎక్కువగా కనిపిస్తాయి. ఈ నేపథ్యంలో కర్ణాటక రాష్ట్రంలో అతి ప్రాచీనమైన ఓ గణపతి ఆలయ విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

### వేల చరిత్ర కలిగిన కమండల గణపతి దేవాలయం

కర్ణాటకలోని చిక్కమగళూరు జిల్లా, కొప్ప తాలూకా కేసవే గ్రామంలో వెయ్యి సంవత్సరాల పురాతనమైన కమండల గణపతి దేవాలయం వెలసి ఉంది. దట్టమైన అటవీ ప్రాంతం మధ్యలో ప్రశాంతమైన వాతావరణంలో ఈ ఆలయం కొలువై ఉంది. సాక్షాత్తు పార్వతీదేవి ఇక్కడ వినాయకుని ప్రతిష్టించినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.

### ఆలయ స్థల పురాణం

కమండల గణపతి క్షేత్రం గర్భాలయంలో గణపతి విగ్రహం విశిష్టంగా ఉంటుంది. యోగముద్రలో కుర్చొన్న రీతిలో ఇక్కడ గణపతి విగ్రహం ఉండటం విశేషం. పూర్వం ఒకసారి పార్వతీదేవి శని దేవుని నుంచి తప్పించుకోవడానికి భూమిపైకి వచ్చి మైగవధే వద్ద వినాయకుని ప్రతిష్టించి తపస్సు చేసినట్లుగా ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది. పార్వతీదేవి స్వయంగా ప్రతిష్టించడం వల్ల, ఇక్కడి వినాయకుడిని దర్శించుకుంటే భక్తులకు శని దోషాలు తొలగిపోతాయని, పాపాలు నశిస్తాయని విశ్వాసం.

### కమండల తీర్థం

ఆలయ ప్రాంగణంలో ఉన్న పుష్కరిణిని కమండల తీర్థం అని అంటారు. ఈ పుష్కరిణిలోని ఏడాదిలో 365 రోజులూ నీరు చేరుతూనే ఉంటుంది. ఈ తీర్థం వెనక ఒక ఆసక్తి గొలిపే కథనం కూడా ఉంది. అదేంటో చూద్దాం.

### బ్రహ్మదేవుడు సృష్టించిన కమండల తీర్థం

పార్వతి దేవి ఇక్కడ తపస్సు చేయడానికి ముందు విఘ్నాలు రాకుండా గణనాథుని ప్రతిష్టించడానికి సిద్ధమవుతోంది. అయితే ఆ సమయంలో అక్కడ పూజాదికాలకు అవసరమైన నీరు లభించదు. అప్పుడు పార్వతీదేవి బ్రహ్మదేవుని ప్రార్థిస్తుంది. పార్వతీదేవి ప్రార్థనకు సంతసించిన బ్రహ్మదేవుడు ఇక్కడ భూమిలోకి బాణం వేసి నీటిని సృష్టించాడు. తామర పువ్వు ఆకారంలో బ్రహ్మ బాణంతో ఏర్పడిన పవిత్ర తీర్థం ఆనాటి నుంచి నిరంతరాయంగా ఇప్పటికీ అదే ఆకారంలో ప్రవహిస్తూ ఉండడం విశేషం. బ్రాహ్మీ నది పుట్టుక కూడా ఇక్కడి నుంచే మొదలైందని చెబుతారు.

### కమండల తీర్థం పేరు ఇలా వచ్చింది.

పార్వతీదేవి తపస్సుకు మెచ్చి బ్రహ్మ దేవుడు తన కమండలంలోని పవిత్ర జలాన్ని పార్వతీదేవి తపస్సుకు మెచ్చి చల్లగా, అదే ఈ కమండల తీర్థంగా మారిందని మరో కథనం ద్వారా తెలుస్తోంది. ఈ పుష్కరిణి కమలం ఆకారంలో ఉంటుంది.

### యోగముద్రలో వెలసిన కమండల గణపతి

గర్భాలయంలో యోగముద్రలో దర్శనమిచ్చే గణపతిని దర్శించుకోవడం సకల శుభకరమని విశ్వాసం. వర్షాకాలంలో కమండల పుష్కరిణిలోని నీరు గణపతి పాదాలను స్పృశిస్తాయని అంటారు. అందుకే ఈ గణపతిని కమండల గణపతి అని అంటారు. ఆ సమయంలో గణపతిని దర్శించుకొంటే చేసిన సకల పాపాలు పోతాయని చెబుతారు.

### కమండల తీర్థ మహత్యం

బ్రహ్మచే సృష్టించబడిన కమండల తీర్థానికి ఎంతో మహత్యం ఉంది. కమండల తీర్థ పుష్కరిణిలో ఏడాదిలో 365 రోజులు నీరు చేరుతూనే ఉంటుంది. ఈ తీర్థంలో స్నానం చేస్తే ం నుంచి విముక్తి లభిస్తుందని అంటారు.

### జ్ఞానవృద్ధి కలిగించే పుష్కరిణి తీర్థం

విద్యార్థులు కమండల తీర్థ పుష్కరిణి నీటిని త్రాగితే చదువులో ముందుంటారని, జ్ఞాపకశక్తి పెరుగుతుందని అంటారు. అంతేకాదు ఈ తీర్థాన్ని సేవిస్తే సంగీతం, కవిత్వం, రచన వ్యాసంగం వంటి కళల్లో కూడా నిష్ణాతులు అవుతారని స్థానికులు చెబుతారు.

### విల్లుకడితే కోరికలు తీరుతాయి

కమండల గణపతి ఆలయంలో యోగ ముద్రలో ఉన్న గణనాథుని దర్శించి, సేవించి భక్తితో విల్లు కడితే కోరిన కోర్కెలు తీరుతాయని విశ్వాసం. ఈ ఆలయానికి 18 కి.మీ. దూరంగా ఉన్న మృగవధేలో పార్వతీదేవి స్నానం చేసినట్లుగా చెబుతారు. అందుకే ఈ క్షేత్రాన్ని దర్శించడానికి వచ్చే భక్తులు మృగవధే ప్రదేశానికి వెళ్లి అక్కడ ప్రశాంతమైన వాతావరణంలో కొంతసేపు ధ్యానం చేసుకోవడం వలన మనశ్శాంతి పొందుతారు.

### పూజోత్సవాలు

కమండల గణపతి ఆలయంలో ప్రతిరోజూ ఉదయాన్నే గణపతికి అభిషేకం, అర్చనలు జరుగుతాయి. అయితే ఆలయ సంప్రదాయం ప్రకారం ఇక్కడ ప్రతిరోజూ మధ్యాహ్నం 12 గంటల వరకు మాత్రమే ప్రత్యేక పూజలు జరుగుతాయి, ఆ తర్వాత ఆలయాన్ని మూసి వేస్తారు. ఇక పర్వదినాల్లో, గణేష్ నవరాత్రులు ఇక్కడ ఘనంగా నిర్వహిస్తారు.

### ఎలా చేరుకోవాలి?

కర్ణాటక రాష్ట్ర రాజధాని బెంగళూరు నుంచి 359 కిలోమీటర్ల దూరంలో, చిక్ మగళూరు జిల్లాలోని కొప్ప బస్టాండ్ నుంచి కేవలం 4 కిలోమీటర్ల దూరంలో ఈ దేవాలయం ఉంటుంది. కమండల గణపతి దర్శనంతో శని దోషాలు తొలగుతాయని, కమండల తీర్థంతో విద్యార్థులకు జ్ఞానవృద్ధి కలుగుతుందని విశ్వాసం.మనం కూడా కమండల గణపతిని దర్శించి సకల దోషాలు తొలిగించుకుని జ్ఞానమనే ఐశ్వర్యాన్ని పొందుదాం.

# పవర్‌ఫుల్ శివక్షేత్రం- ఒక్కసారి పూజ చేస్తే రాహూ, కేతువులు దోషాలు పోవడం- సంతానం కలగడం ఖాయం!




: కుటుంబంలో సంతానోత్పత్తికి, వంశవృద్ధికి కలిగే ఆటంకాలను సమూలంగా తొలగించే ఒక అద్భుతమైన పుణ్యక్షేత్రం తిరుపాంబురమ్. రాహువు, కేతువు అనే ఇద్దరు నాగరాజులు ఒకే శరీరంగా కలిసి, పరమశివుని గురించి తపస్సు చేసి శాపవిమోచనం పొందిన మహా శక్తివంతమైన క్షేత్రం తిరుపాంబురమ్! ఈ మహిమాన్వితమైన క్షేత్ర విశేషాలు ఈ కథనంలో తెలుసుకుందాం.

### తిరుపాంబురమ్ పాంబురేశ్వరుని ఆలయం ఎక్కడుంది?

తమిళనాడులోని తిరువారూర్ జిల్లాలో ఉన్న తిరుపాంబురమ్ పాంబురేశ్వరుని ఆలయం నాగదోష నివారణకు, వంశవృద్ధికి అత్యంత ప్రసిద్ధి చెందిన పుణ్యక్షేత్రం. ఈ క్షేత్రాన్నే శ్రీ శేషపురీశ్వర దేవాలయం అని కూడా అంటారు. ఈ క్షేత్రంలో రాహువు, కేతువు వేర్వేరుగా కాకుండా ఒకే శరీరంగా కలిసి పరమశివుడిని పూజిస్తున్న రూపంలో దర్శనమివ్వడం విశేషం. పౌరాణిక ప్రాశస్త్యం కలిగిన ఈ క్షేత్రం గురించి మరిన్ని విశేషాలు తెలుసుకుందాం.

### స్థల పురాణం – పౌరాణిక నేపథ్యం

ఒకసారి వినాయకుడు తన తండ్రియైన పరమశివుడిని పూజిస్తుండగా, శివుని మెడలో ఆభరణంగా వెలసి ఉన్న నాగరాజు ఆ పూజ తనకే జరుగుతోందని గర్వపడింది. నాగరాజు ఆలోచనను గ్రహించిన శివుడు ఆగ్రహించి, భూలోకంలోని సర్పాలన్నీ తమ శక్తులను కోల్పోయేలా శపించాడు.

### నాగదోష విముక్తి

అప్పుడు శాపవిమోచనం కోసం ఆదిశేషుడు, రాహు–కేతువులు, ఇతర ముఖ్య సర్పాలు మహాశివరాత్రి రోజున భూలోకానికి వచ్చాయి. అవి ఒకే రోజున నాలుగు ప్రసిద్ధ నాగక్షేత్రాలను దర్శించాయి. ఈ నాగశ్రేష్ఠాలన్నీ ఉదయం కుంభకోణం నాగేశ్వర ఆలయాన్ని, మధ్యాహ్నం తిరునాగేశ్వరం నాగనాథస్వామి ఆలయాన్ని, సాయంత్రం తిరుపాంబురమ్ పాంబురేశ్వరుని ఆలయాన్ని దర్శించగా, చివరకు తిరుపాంబురమ్ పాంబురేశ్వరుని ఆలయంలో వీరికి శాపవిమోచనం కలిగి శక్తులు తిరిగి వచ్చాయని పురాణం వచనం. అటు తర్వాత ఆ నాగులన్నీ రాత్రి నాగూరు నాగనాథ స్వామి ఆలయాన్ని కూడా సందర్శించి వెనుతిరిగాయంట!

### రాహు–కేతు ఏక శరీర దర్శనం

సాధారణంగా ఇతర ఆలయాలలో వెలసిన నవగ్రహాల్లో రాహువు, కేతువు విడివిడిగా దర్శనమిస్తారు. కానీ తిరుపాంబురమ్ పాంబురేశ్వరుని ఆలయంలో రాహుకేతువులు ఇద్దరు ఒకే శరీరంగా కలిసి శివుడిని పూజిస్తున్న రూపంలో భక్తులకు దర్శనమిస్తారు. అందువల్ల జాతకంలో ఉండే ఎంతటి తీవ్రమైన నాగదోషాలైనా ఇక్కడికి వచ్చి పూజిస్తే తొలగిపోతాయని నమ్ముతారు.

### వంశవృద్ధిని ప్రసాదించే నాగ పూజ

ఎవరి ఇంట్లో అయినా, వంశంలో అయినా వంశం ముందుకు సాగక పోవడానికి రాహు–కేతు దోషాలు లేదా నాగదోషాలు కారణమైతే, ఈ క్షేత్రానికి వచ్చి 'నాగదోష నివారణ పూజ' చేయడం వల్ల అత్యుత్తమ ఫలితాలు లభిస్తాయని పురాణాలు చెబుతున్నాయి.

### సర్పాల శరణాలయం

తిరుపాంబురమ్ పాంబురేశ్వరుని ఆలయ ప్రాంగణంలో ఈనాటికీ పాములు యథేచ్ఛగా తిరుగుతుంటాయి. కానీ అవి ఎవరికీ హాని కలిగించవు. ఒకవేళ పొరపాటున మనం అత్యుత్సాహంతో ఆ పాములకు ఇబ్బంది కలిగించడానికి ప్రయత్నిస్తే వాటి ఆత్మరక్షణ కోసం అవి కరిచినా ఆ విషం శరీరానికి ఎక్కక పోవడం ఇక్కడి విస్తుగొలిపే ఆధ్యాత్మిక వింత.

### పూజా ఫలం

మనశ్శాంతి, వివాహ అడ్డంకులు తొలగిపోవడం, పుత్ర భాగ్యం, సంతాన ప్రాప్తి, వంశాభివృద్ధి కోరుకునే వారు తప్పక దర్శించాల్సిన అతి ముఖ్యమైన క్షేత్రం ఇది. ఒక్కసారి ఈ క్షేత్రాన్ని దర్శించి నాగదోష నివారణ పూజలు జరిపిస్తే అన్ని అడ్డంకులు తొలగిపోయి, ఆ తిరుపాంబురమ్ పాంబురేశ్వరుని అనుగ్రహంతో వంశం పచ్చగా వర్ధిల్లుతుంది.సంతాన సౌభాగ్యం కలుగుతుంది.

కుబుసం విడిచే నాగులు

తిరుపాంబురమ్ పాంబురేశ్వరుని ఆలయంలోని శివలింగం సన్నిధిలో కానీ, అమ్మవారి సన్నిధిలో కానీ వారానికి కనీసం మూడు సార్లు పాములు తమ కుబుసాన్ని వదిలి వెళ్తుంటాయి.

### ఆలయ ప్రాంగణం సువాసన భరితం

ప్రతి మంగళవారం, శుక్రవారం, ఆదివారాల్లో ఆలయ ప్రాంగణమంతా మల్లెపూలు లేదా మొగలి పువ్వుల సువాసనలతో పరిమళభరితంగా మారుతుంది. ఈ సమయంలో అదృశ్య రూపంలో సర్పాలు వచ్చి స్వామిని పూజిస్తాయని భక్తుల విశ్వాసం.

### ఆలయ విశేషాలు

తిరుపాంబురమ్ పాంబురేశ్వరుని క్షేత్రంలో గర్భాలయంలో శివుడు స్వయంభూ లింగంగా శ్రీ పాంబురేశ్వరుడు, శేషపురీశ్వరుడు అనే పేరుతో కొలువై ఉన్నాడు. ఇక్కడ పార్వతి దేవి శ్రీ వండార్ పూంగుజలి అమ్మన్, భ్రమరాంబిక దేవిగా దర్శనమిస్తుంది.

### పవిత్ర తీర్థం – దేవతావృక్షం

తిరుపాంబురమ్ పాంబురేశ్వరుని ఆలయ ప్రాంగణంలో ఆదిశేష తీర్థం పేరుతో పవిత్ర కోనేరు ఉంది. ఈ కోనేరులో స్నానం చేసినా, నీటిని శిరస్సున చల్లుకున్నా సర్పభయం ఉండదని విశ్వాసం. అలాగే ఆలయ ప్రాంగణంలో ఉన్నజమ్మి చెట్టును ఆలయ వృక్షమని, వన్ని వృక్షం అని పిలుస్తారు.

### ఎలా చేరుకోవాలి?

కుంభకోణం నుంచి కారైకాల్ చేరుకునే రోడ్డు మార్గంలో తిరుపాంబురమ్ క్షేత్రం వెలసి ఉంది. కుంభకోణం నుంచి ఈ క్షేత్రానికి చేరుకోవడానికి మెరుగైన రవాణా సదుపాయాలున్నాయి. నాగదోషాలు, కాలసర్ప దోషాలు తొలగించే అత్యంత శక్తివంతమైన ఈ క్షేత్రాన్ని మనం కూడా సందర్శించి దోషాల నుంచి విముక్తి పొందుదాం. ఓం శ్రీ నాగనాథాయ నమఃముఖ్య గమనిక : పైన తెలిపిన వివరాలు కొందరు నిపుణులు, వివిధ శాస్త్రాల్లో పేర్కొన్న అంశాల ఆధారంగా అందించినవి మాత్రమే. వీటిలో అన్నిటికీ ఆధునిక శాస్త్రీయ ఆధారాలు లేకపోవచ్చుననే విషయాన్ని పాఠకులు గమనించాలి. దీన్ని ఎంత వరకు విశ్వసించాలనేది పూర్తిగా మీ వ్యక్తిగత విషయం.

# కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను భర్త్ రఫ్ చేయాలి

- విద్యార్థులపై దాడి దుర్మార్గం
- హనుమకొండలో న్యాయవాదుల నిరసన



**హనుమకొండ,** బిజెపి పాలనపై నిరసిస్తూ ప్రజాస్వామ్యయుతంగా ధర్నా చేస్తున్న దేశ విద్యార్థుల మీద ఢిల్లీ పోలీసుల దాడిని ఖండిస్తూ హన్మకొండలో అదాలత్ సెంటర్ అమరవీరుల స్థూపం వద్ద బుధవారం న్యాయవాదులు నిరసన చేసారు. ఈ సందర్భంగా సీనియర్ న్యాయవాదులు బైరపాక జయాకర్, పులిసత్యనారాయణ, సాయిని నరేందర్, గంధం శివ, దాక్టర్ జిలుకర శ్రీనివాస్, వలీ ఉల్లా కాద్రీ మాట్లాడారు. మాజీ బార్ కౌన్సిల్ సభ్యులు బైరపాక జయాకర్ మాట్లాడుతూ విద్యార్థులు శాంతియుత నిరసన చేస్తే మోడీ ప్రభుత్వం పోలీసులతో విచక్షణారహితంగా దాడి చేయడం హేయమైన చర్య అని అన్నారు. నీట్ పేపర్ లేకేజికి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు. సీనియర్ న్యాయవాది పులి సత్యనారాయణ మాట్లాడుతూ గత నెల రోజులుగా పోరాడుతున్న విద్యార్థులను తీవ్రవాదులుగా, దేశ ద్రోహులుగా ముద్రవేసి దారుణంగా దాడులు చేయడం సహించరాని నేరమని అన్నారు. దేశంలోని న్యాయవాదులంతా విద్యార్థులకు మద్దతుగా వుండాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రధాని నరేంద్ర మోడీ రాజీనామా చేయాలని, విద్యాశాఖ మంత్రిని భర్తరఫ్ చేయాలని గంధం శివ డిమాండ్ చేశారు. ఈ నిరసనలో పాల్గొన్న ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాయిని నరేందర్ మాట్లాడుతూ నిరాహార దీక్ష చేస్తున్న వాంగ్ చుక్, నిరసన చేస్తున్న విద్యార్థులతో బేషరతుగా నరేంద్ర మోడీ, అమితాషాలు చర్చలు జరపాలని, పరీక్ష పత్రాల లీకుకు బాధ్యత వహించి ప్రభుత్వం దిగిపోవాలని డిమాండ్ చేశారు. మెడికల్ ప్రవేషాల కోసం నిర్వహించే నీట్ ను రద్దు చేసి రాష్ట్ర ప్రభుత్వాలకే మెడికల్ సీట్ల భర్తీ హక్కులు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వాలపై కేంద్ర పెత్తనం వల్లనే పేపర్లు లేకులు అయి విద్యార్థుల భవిషత్తుతో చలగాటం ఆడుతున్నారని అన్నారు. పేపర్ లీక్ కు బాధ్యతగా కేంద్ర విద్యా శాఖ మంత్రి, విద్యార్థులపై దాడికి బాధ్యతగా నరేంద్ర మోడీ, అమిత్ షా లు రాజీనామా చేయాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమాన్ని వి సి కె పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, న్యాయవాది దాక్టర్ జిలుకర శ్రీనివాస్ సమన్వయం చేయగా, న్యాయవాదులు వలీ ఉల్లా ఖాద్రీ, కూనూరు రంజిత్ గౌడ్, ఇజ్జగిరి సురేష్, పెండ్యాల అనిల్ కుమార్, సన్నీ, గోదా బిక్షపతి, ఎగ్గడి సుందర్ రామ్, సాయి పవన్, బి ఎస్ పాణి, రాజబాపు, యోగీ రావణ్, బరుపటి వినయ్ కుమార్, డాక్టర్ కొంగ వీరాస్వామి, కుమార్, యుగేందర్, అక్షయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రౌడీ షీటర్ల కదలికలపై నిరంతర నిఘా ఉండాలి

- ప్రాపర్టీ కేసుల పై ప్రత్యేక దృష్టి సారించాలి
- సీసీటీఎన్ఎస్ 2.0 కేసుల వివరాలు సకాలంలో నమోదు చేయాలి
- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు
- దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేసిన ఎస్పీ




**భద్రాద్రి కొత్తగూడెం :** రౌడీ షీటర్ల కదలికలపై నిరంతర నిఘా ఉండాలని ప్రాపర్టీ కేసుల పై ప్రత్యేక దృష్టి సారించాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్‌లో బుధవారం ఎస్పీ రోహిత్ రాజు వార్షిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు కార్యాలయ నిర్వహణ రికార్డులు సిబ్బంది నిర్వహిస్తున్న విధులు తదితర అంశాలను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులు పెండింగ్ దర్యాప్తుల పురోగతి నేరాల నియంత్రణ చర్యలపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రాపర్టీ కేసుల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి సారించి దొంగిలించబడిన ఆస్తులను త్వరితగతిన స్వాధీనం చేసుకొని బాధితులకు అప్పగించేలా దర్యాప్తు చేపట్టాలని సూచించారు. రౌడీ షీటర్లు హిస్టరీ షీటర్ల కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సీసీటీఎన్ఎస్ లో నమోదయ్యే కేసులు దర్యాప్తు పురోగతి ఇతర వివరాలను సకాలంలో నమోదు చేసి ఎప్పటికప్పుడు నవీకరించాలని సూచించారు. పెండింగ్ కేసులను త్వరితగతిన పూర్తి చేసి బాధితులకు న్యాయం అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అక్రమ ఇసుక రవాణాపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకోవాలని మట్కా జూదం కోడి పందాలు పేకాట బెట్టింగ్ గంజాయి రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలను పూర్తిగా అరికట్టాలని ఆదేశించారు. ప్రజలు సైబర్ నేరాల బారిన పడకుండా గ్రామాల్లో నిరంతరం అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి బాధితుడితో బాధ్యతగా వ్యవహరించి త్వరితగతిన సేవలు అందించాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్‌లో పనిచేస్తున్న అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో అధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డీఎస్పీ అరుణ్ కుమార్, దుమ్ముగూడెం సీఐ వెంకటప్పయ్య, ఎస్‌బీ-2 ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్, చర్ల సీఐ రాజు వర్మ, ఎస్‌ఐలు శ్యాంప్రసాద్, జగన్మోహన్ చారి, పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# స్త్రీ నిధి రుణాల రికవరీకి ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగాలి

- జిల్లా కలెక్టర్ అంకిత్



**భద్రాద్రి కొత్తగూడెం :** జిల్లాలో స్త్రీ నిధి రుణాల రికవరీని యుద్ధ ప్రాతిపదికన చేపట్టి వచ్చే రెండు నెలల్లో కనీసం 60 శాతం రికవరీ సాధించేలా ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అంకిత్ అధికారులను ఆదేశించారు.

బుధవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా స్థాయి స్త్రీ నిధి సమీక్ష కమిటీ సమావేశంలో స్త్రీ నిధి డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీకాంత్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ(డీఆర్‌డీఏ) ప్రాజెక్టు డైరెక్టర్ విద్యాచందనతో కలిసి జిల్లాలో స్త్రీ నిధి రుణాల రికవరీ పెండింగ్ బకాయిలు మండలాల వారీ పురోగతి భవిష్యత్ కార్యాచరణపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ జిల్లాలో స్త్రీ నిధి రుణాల రికవరీ ఆశించిన స్థాయిలో లేదని మండల స్థాయిలో పెండింగ్ బకాయిలు అధికంగా ఉన్నాయని అన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా జిల్లాలో స్త్రీ నిధి రుణాల రికవరీ శాతం కేవలం 13.5 శాతం మాత్రమే ఉండగా, రాష్ట్రంలో జిల్లా 31వ స్థానంలో ఉండటం ఆందోళనకరమని పేర్కొన్నారు. ఈ పరిస్థితిని మార్చేందుకు అధికారులు బాధ్యతాయుతంగా పనిచేసి రికవరీ పెంపుపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా 239 వీవోల వద్ద సున్నా కలెక్షన్లు నమోదయ్యాయని తెలిపారు. ముఖ్యంగా భద్రాచలం, పాల్వంచ, ఇల్లందు, అశ్వరావుపేట ప్రాంతాల్లో రికవరీ శాతం తక్కువగా ఉందని పేర్కొంటూ ఈ ప్రాంతాల్లో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఇంటింటికీ వెళ్లి రుణ గ్రహీతలను కలిసి అవగాహన కల్పించాలని ఆదేశించారు. బకాయిలు ఉన్న ప్రతి మహిళా సంఘాన్ని గుర్తించి రుణాల సకాల చెల్లింపుపై సభ్యులకు అవగాహన కల్పిస్తూ వసూళ్లను వేగవంతం చేయాలని సూచించారు. వచ్చే రెండు నెలల్లో కనీసం 60 శాతం రికవరీ సాధించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక అమలు చేయాలని ప్రతి రోజు ఏపీఎంలు మండల సమాఖ్య అధ్యక్షులు రికవరీ పురోగతిపై నివేదికలను సమర్పించాలని ఆదేశించారు. మండల స్థాయిలో రోజువారీ సమీక్షలు నిర్వహించి లక్ష్య సాధనకు చర్యలు తీసుకోవాలని మెరుగైన పనితీరు కనబరిచిన మండలాలను అభినందిస్తామని నిర్లక్ష్యం ప్రదర్శించిన వారిపై బాధ్యత నిర్ధారణ చేస్తామని స్పష్టం చేశారు. స్త్రీ నిధి డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీకాంత్ మాట్లాడుతూ స్త్రీ నిధి రుణాల రికవరీ పెంపు ప్రతి ఒక్కరి బాధ్యతగా భావించి అధికారులు సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మండలాల వారీగా ప్రత్యేక రికవరీ ప్రణాళిక రూపొందించి వీవోలు ఏపీఎంలు మండల సమాఖ్యలు ప్రతిరోజూ రికవరీ కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. బకాయిలు ఉన్న స్వయం సహాయక సంఘాల సభ్యులను వ్యక్తిగతంగా కలిసి రుణాల చెల్లింపుపై అవగాహన కల్పించాలని అవసరమైతే ప్రత్యేక గ్రామసభలు నిర్వహించాలని సూచించారు. సకాలంలో రుణాలు చెల్లించే సంఘాలను ప్రోత్సహించడంతో పాటు జాప్యం చేస్తున్న సంఘాలకు ప్రత్యేక కౌన్సెలింగ్ నిర్వహించాలని తెలిపారు. రికవరీలో వెనుకబడిన మండలాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తూ రోజువారీ పురోగతిని సమీక్షిస్తామని చెప్పారు. సకాలంలో రుణాల చెల్లింపు వల్ల మహిళా సంఘాల ఆర్థిక విశ్వసనీయత పెరిగి భవిష్యత్తులో అధిక మొత్తంలో రుణాలు పొందే అవకాశం ఉంటుందని వివరించారు. అనంతరం జిల్లాలో నిర్మాణంలో ఉన్న వీవో భవనాల పురోగతి సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటు మహిళా సంఘాల ఆధ్వర్యంలో పెట్రోల్ బంకుల స్థాపనకు సంబంధించిన అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించి సంబంధిత అధికారుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ పనులను నిర్ణీత గడువులో పూర్తి చేసి మహిళా సంఘాలకు మరింత ఆదాయ వనరులు కల్పించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో లీడ్ బ్యాంకు మేనేజర్ రామిరెడ్డి, డిపిఓ అనూష, అడిషనల్ డిఆర్డిఏ నీలేష్, సంబంధిత అధికారులు, ఏపీఎంలు, మండల సమాఖ్య అధ్యక్షులు, వీవోలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల్లో బీఆరెస్ కు ఆదరణ పెరుగుతుంది

-నాయకులు కొంచె శివరాజ్ ముదిరాజ్..



**శేరిలింగంపల్లి : జూలై 22 (పీపుల్స్ న్యూస్)** ప్రజలలో బీఆరెస్ పార్టీపై ఆదరణ పెరిగుతుందని మియపూర్ మక్త మహబూబ్ పెట్ బీఆరెస్ పార్టీ నాయకుడు కొంచె శివరాజ్ ముదిరాజ్ అన్నారు. బుధవారం స్థానిక ప్రముఖ ఆసుపత్రికి చెందిన డాక్టర్ రమేష్, కొంచె శివరాజ్ ఆధ్వర్యంలో బీఆరెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా రావు పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రజలలో బీఆరెస్ పార్టీపై నమ్మకం ఉన్నదని రాబోయే రోజుల్లో పార్టీ ఆదరణ పెరిగి అధికారంలోకి వస్తుందని అన్నారు. ఈకార్యక్రమంలో కిరణ్ కలిదిండి రోజా, కాసాని శ్రీధర్ కొంచ ప్రభాకర్ గోపరాజు శ్రీనివాస్ ఫారనంది నర్సింగరావు గుండె రాజు సుధాకర్ రాజు మల్లన్న చిన్న తదితరులు పాల్గొన్నారు.

# స్మశానవాటికకి స్థలం కేటాయించాలి..

-బీఆరెస్ నాయకులు కొంచె శివరాజ్..



**శేరిలింగంపల్లి : జూలై 22(పీపుల్స్ న్యూస్)** స్మశానవాటికగా కొనసాగుతున్న స్థలాన్ని దానికే కేటాయించాలని, మియపూర్ మక్త మహబూబ్ పెట్ బీఆరెస్ నాయకులు కొంచె శివరాజ్ అన్నారు. బుధవారం స్థానిక మక్త ప్రాంతానికి చెందిన మహిళ చనిపోగా, స్మశానవాటికలో ఖననం చేయడానికి వెళ్లిన వారిని అక్కడి వారు అడ్డుకున్నారని తెలుసుకున్న స్థానిక నాయకుడు కొంచె శివరాజ్ ఘటనాస్థలికి చేరుకొని, శేరిలింగంపల్లి తహశీల్దార్ తో మాట్లాడి, సామరస్యంగా మృతురాలి ఖననం చేపించి తాత్కాలిక సమస్యని పరిష్కరించచారు. స్థానిక సమస్యలపై ఎమ్మార్వో సానుకూలంగా స్పందించారని, సమస్యలను పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారని కొంచె శివరాజ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆరెస్ మహిళా నాయకులు రోజా, కిరణ్, కాసాని శ్రీధర్ కొంచ ప్రభాకర్ గోపరాజు శ్రీనివాస్ ఫారనంది నర్సింగరావు గుండె రాజు సుధాకర్ రాజు మల్లన్న చిన్న పలువురు స్థానికులు పాల్గొన్నారు.


# వర్షాభావంపై అప్రమత్తంగా ఉండాలి: మండల స్పెషల్ ఆఫీసర్ లింగస్వామి.

- గాజులపల్లి గ్రామసభలో అధికారుల సూచనలు.

**దౌల్తాబాద్, జూలై 22** ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో సంభవించే వర్షాభావ పరిస్థితులను ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులు సూచించారు. దౌల్తాబాద్ మండలం గాజులపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్ పంజా స్వామి, స్పెషలాఫీసర్ లింగస్వామి అధ్యక్షతన బుధవారం నిర్వహించిన గ్రామసభలో ఈ అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ నీటి వనరుల సంరక్షణ, వర్షపు నీటి నిల్వ, తక్కువ నీటితో సాగయ్యే పంటల ఎంపిక, వ్యవసాయంలో శాస్త్రీయ విధానాల అనుసరణపై రైతులకు అధికారులు అవగాహన కల్పించారు. గ్రామాభివృద్ధి కార్యక్రమాల్లో ప్రజల భాగస్వామ్యం కీలకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అఫ్జలొద్దిన్, ఉప సర్పంచ్ ప్రేమ్ కుమార్, పంచాయతీ కార్యదర్శి నర్సింలు ,వార్డు సభ్యులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఫీల్డ్ అసిస్టెంట్, వీవో లీడర్, టీఏ, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సనాతన నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం ఘనంగా

- సమాజ సేవే లక్ష్యంగా మరిన్ని సేవా కార్యక్రమాలు జ్యూట్ బ్యాగుల పంపిణీతో ప్లాస్టిక్ నిర్మూలనకు పిలుపు



**హైదరాబాద్, జూలై 21** లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సనాతన నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారోత్సవం మంగళవారం ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు లయన్ ఏ.వి. రెడ్డి, కార్యదర్శి టీ.వి. నర్సింహారావు, కోశాధికారి జి.వి. రెడ్డిలు పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య సలహాదారులుగా రిజన్ చైర్మన్ సంతోష్ కుమార్, లయన్ జి.వి. రమణారెడ్డి, లయన్ పుల్లారెడ్డితో పాటు క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా లయన్ కోటిరెడ్డి మాట్లాడుతూ, "ఈ ఏడాది మరింత ఉత్సాహంతో సేవా కార్యక్రమాలు చేపట్టి సమాజానికి ఉపయోగపడే విధంగా క్లబ్ సేవలను విస్తరించాలి. సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడమే మన ప్రధాన లక్ష్యం" అని పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తూ, ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రజల్లో అవగాహన కల్పించే ఉద్దేశంతో సనాతన క్లబ్ ఆధ్వర్యంలో జ్యూట్ బ్యాగులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం సేవా భావం, పర్యావరణ పరిరక్షణ, సామాజిక బాధ్యతలను ప్రతిబింబిస్తూ విజయవంతంగా ముగిసింది

# ఎవరెస్టు యాత్రకు ఘన వీడ్కోలు

- పర్వతారోహకులను సాగనంపిన కలెక్టర్
- జిల్లా యంత్రాంగం తరపున ఘన సత్కారం
- విజయవంతంగా తిరిగి రావాలని ఆకాంక్ష

**ఆదిలాబాద్, జూలై 22 :** ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించేందుకు పయనమవుతున్న పర్వతారోహకులు మాడవి కన్నీబాయి, కాట్లే ఆనందరావులను జిల్లా కలెక్టర్ రాజర్షి షా బుధవారం జిల్లా కేంద్రీయ ఐటీడీఏ సముదాయం నుంచి జెండా ఊపి ఘనంగా సాగనంపారు. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం తరపున ఇద్దరు పర్వతారోహకులను శాలు వాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించడం ప్రతి పర్వతారోహకుడి జీవితంలో అత్యున్నత లక్ష్యమని పేర్కొన్నారు. జిల్లా నుంచి అంతర్జాతీయ స్థాయి సాహస యాత్రకు వెళ్తున్న వీరు యువతకు ఆదర్శంగా



నిలుస్తారని, వారి విజయం జిల్లా ఖ్యాతిని మరింత పెంచుతుందని అన్నారు. మాడవి కన్నీబాయి, కాట్లే ఆనందరావులు కఠోర శ్రమ, అంకితభావంతో ఈ అవకాశాన్ని అందిపుచ్చుకున్నారని కలెక్టర్ కొనియాడారు. శారీరక, మానసిక దృఢత్వంతో సాహస యాత్రను విజయవంతంగా పూర్తి చేసి సురక్షితంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు.
జిల్లా యంత్రాంగం, ప్రజల ఆశీస్సులు తమ వెంట ఉంటాయని పేర్కొంటూ పర్వతారోహకులు ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎవరెస్టు శిఖరాన్ని అధిరోహించి జిల్లాకు, రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావడానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు. పర్వతారోహణ వంటి సాహస క్రీడలను ప్రోత్సహించడం ద్వారా యువతలో ఆత్మవిశ్వాసం, సాహసస్ఫూర్తి పెంపొందుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. ఇటువంటి ప్రతిభావంతులకు ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఐటీడీఏ సహాయ ప్రాజెక్టు అధికారులు నిసార్ వసంతరావు, బత్రం భాస్కర్, డిప్యూటీ జిల్లా వైద్య, ఆరోగ్య అధికారి గడ్డం చంద్రశేఖర్, జగన్, గిరిజన క్రీడల అధికారి పార్థసారథి, ప్రత్యేక విధుల అధికారులు మేస్రం, టి. దేవురావు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొని పర్వతారోహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

# శుద్ధ జల కేంద్రం ప్రారంభం

- శాంతినగర్‌లో వజ్రం ప్యూర్ ఫైర్ కేంద్రం ప్రారంభం
- సురక్షిత తాగునీటి అందుబాటుకు మరో అడుగు
- కలెక్టర్, ఎమ్మెల్యే సంయుక్తంగా ప్రారంభించిన కేంద్రం

**ఆదిలాబాద్, జూలై 22న:** ఉట్నూర్ మండలంలోని శాంతినగర్ గ్రామంలో నంది ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "వజ్రం ప్యూర్ ఫైర్" శుద్ధ జల కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాజర్షి షా, స్థానిక ఎమ్మెల్యే వెడ్మ బొజ్జుతో కలిసి బుధవారం ఘనంగా ప్రారంభించారు. గ్రామ ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షి షా మాట్లాడుతూ ప్రజారోగ్య పరిరక్షణలో స్వచ్ఛమైన తాగునీరు కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. కలుషిత నీటి వల్ల వచ్చే వ్యాధులను నివారించడంలో ఇలాంటి శుద్ధ జల కేంద్రాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. గ్రామ ప్రజలు ఈ




సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు ప్రతి కుటుంబానికి సురక్షిత తాగునీరు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థల సమన్వయంతో ప్రజలకు మరిన్ని సేవలు అందించేందుకు కృషి కొనసాగుతుందని చెప్పారు.
నంది ఫౌండేషన్ ప్రతినిధులు శుద్ధ జల కేంద్రం నిర్వహణ, నీటి శుద్ధి ప్రక్రియ, ప్రజలకు అందించే సేవలపై వివరించారు. గ్రామ ప్రజలకు తక్కువ వ్యయంతో నాణ్యమైన తాగునీరు అందించడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఈ కేంద్రం దోహదపడుతుందని తెలిపారు. గ్రామస్తులు శుద్ధ జల కేంద్రం ఏర్పాటుపై హర్షం వ్యక్తం చేశారు. ఇలాంటి సౌకర్యం అందుబాటులోకి రావడం వల్ల తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించడంతో పాటు ఆరోగ్య పరిరక్షణకు కూడా మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు పోలీసు అధికారి ఋత్విక్ సాయి కోటే, మండల అభివృద్ధి అధికారి రాయిస్ ఉద్దీన్, నంది ఫౌండేషన్ ప్రతినిధులు, స్థానిక సర్పంచ్ అనిత, మహిళా సమాఖ్య సభ్యులు, గ్రామ ప్రజలు, అధికారులు పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సురక్షిత తాగునీటి సౌకర్యాల విస్తరణకు మరింత ప్రాధాన్యం ఇవ్వాలని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు.

# విద్యార్థులకు ఎస్పీ ప్రోత్సాహం

- చర్ల మండలంలో ప్రాథమిక పాఠశాల ప్రారంభించిన ఎస్పీ
- విద్యార్థులకు పాఠశాల సంచుల పంపిణీ
- ఆరోగ్యం, రహదారి భద్రతపై అవగాహన

**కొత్తగూడెం, జూలై 22 :** విద్యే భవిష్యత్తుకు బలమైన పునాదని పేర్కొంటూ జిల్లా పోలీసు అధికారి రోహిత్ రాజు చర్ల మండలంలోని బక్కచింతలపాడు గ్రామంలో నూతన మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు, విద్యార్థులతో మమేకమై విద్య ప్రాధాన్యతను వివరించారు. పాఠశాల ప్రారంభోత్సవం అనంతరం విద్యార్థులకు పాఠశాల సంచులను పంపిణీ చేశారు. ప్రతి చిన్నారి నాణ్యమైన విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని తమ కుటుంబానికి, సమాజానికి




మంచి పేరు తీసుకురావాలని సూచించారు.
గ్రామస్తులతో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆరోగ్య పరిరక్షణ, వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రతపై ఎస్పీ ప్రత్యేకంగా వివరించారు. ముఖ్యంగా వర్షాకాలంలో వ్యాధుల బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, నిల్వ నీరు ఉండకుండా చూడాలని సూచించారు. రహదారి భద్రతపై కూడా గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా శిరస్త్రాణం ధరించాలని, వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని, నిర్లక్ష్యంగా వాహనాలు నడపకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో విద్యతో పాటు సామాజిక చైతన్యం పెంపొందించడం కూడా ఎంతో అవసరమని ఎస్పీ పేర్కొన్నారు. పోలీసులు ప్రజలకు భద్రత కల్పించడంతో పాటు సమాజాభివృద్ధికి తోడ్పడే కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు. విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత, రహదారి భద్రతపై ప్రజల్లో మరింత అవగాహన పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని
అధికారులు తెలిపారు.

# బాసర ఐఐఐటీలో నైపుణ్యాలకు ప్రాధాన్యం

- ఉపాధి అవకాశాలపై కలెక్టర్ దృష్టి
విద్యా ప్రణాళికలను
- మెరుగుపరచాలని సూచన
- ఐఐఐటి క్యాంపస్‌లో సమీక్ష సమావేశం

**నిర్మల్, జూలై 22 :** బాసర భారతీయ సమాచార సాంకేతిక విద్యాసంస్థలో చదువుతున్న విద్యార్థులు విద్య పూర్తిచేసి బయటకు వెళ్లే సమయానికే మెరుగైన ఉద్యోగ అవకాశాలు పొందేలా నైపుణ్యాభివృద్ధి ఆధారిత విద్యాబోధన చేపట్టాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అధికారులను ఆదేశించారు. బుధవారం బాసర ఐఐఐటి క్యాంపస్‌ను సందర్శించిన కలెక్టర్ విశ్వవిద్యాలయ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానం, సమాచార వినిమయ నైపుణ్యాలు, పరిశ్రమల అవసరాలకు అనుగుణమైన సామర్థ్యాలను పెంపొందించేలా




విద్యా ప్రణాళికలను రూపొందించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులు విద్యాభ్యాసంతో పాటు ఉద్యోగ విపణిలో పోటీపడే నైపుణ్యాలను కూడా అలవర ుచుకునేలా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని తెలిపారు. పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా పాఠ్య ప్రణాళికలను ఎప్పటికప్పుడు నవీకరించాలని, విద్యార్థులకు ఆచరణాత్మక శిక్షణ, పరిశ్రమల అనుసంధానం, నైపుణ్యాభివృద్ధి కార్య్ర కమాలను విస్తృతంగా నిర్వహించాలని అధికారులకు సూచించారు. దీనివల్ల విద్య పూర్తయ్యే సమయానికే ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.
విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి అవసరమైన అంశాలపై కూడా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. సాంకేతిక విద్యతో పాటు నాయకత్వ లక్షణాలు, సమస్యల పరిష్కార సామర్థ్యం, సమాచార వినిమయ నైపుణ్యాలను పెంపొందించే కార్యక్రమాలను అమలు చేయాలని సూచించారు. విశ్వవిద్యాలయంలో అందుబాటులో ఉన్న మౌలిక వసతులు, విద్యా ప్రమాణాలు, విద్యార్థులకు కల్పిస్తున్న సౌకర్యాలపై కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పరిశ్రమలకు అవసరమైన నైపుణ్యాలను అందించే దిశగా నిరంతరం కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో భైంసా ఉప కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఐఐఐటి ఉపకులపతి గోవర్ధన్, ప్రత్యేక విధుల అధికారి మురళీ దర్శన్, తహసీల్దార్ పవన్ చంద్ర, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఉపాధి ఆధారిత విద్యా విధానాలను మరింత సమర్థంగా అమలు చేయాలని సమావేశంలో నిర్ణయించారు.

# ప్రత్యేక ఓటరు సవరణ పరిశీలన

- ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీని పరిశీలించిన కలెక్టర్
- ఆగస్టు 3లోపు ఫారాలు సమర్పించాలని సూచన
సేకరణ, డిజిటైజేషన్ వేగవంతం చేయాలని ఆదేశం

**జగిత్యాల, జూలై 22 :** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లాలో కొనసాగుతున్న ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) ప్రక్రియను జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. బుధవారం జగిత్యాల రూరల్ మండలం పొలాస గ్రామంలో బూత్ స్థాయి అధికారులు ఇంటింటికీ వెళ్లి పంపిణీ చేస్తున్న ఎన్యూమరేషన్ ఫారాలను పరిశీలించి ప్రక్రియ పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రతి అర్హత కలిగిన ఓటరు ఆగస్టు 3లోపు ఎన్యూమరేషన్ ఫారాలను పూర్తిగా నింపి సంబంధిత బూత్ స్థాయి అధికారులకు అందజేయాలని కలెక్టర్ సూచించారు. ఓటరు జాబితా సవరణ ప్రక్రియలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, నిర్దేశించిన గడువులోగా



ఫారాలు సమర్పించాలని కోరారు. ఫారాలు నింపే సమయంలో ఏవైనా సందేహాలు ఎదురైతే బూత్ స్థాయి అధికారులు లేదా ఎన్నికల అధికారులను సంప్రదించాలని కలెక్టర్ తెలిపారు. సరైన వివరాలతో ఫారాలను నింపడం ద్వారా ఓటరు జాబితా మరింత ఖచ్చితత్వంతో సిద్ధమవుతుందని పేర్కొన్నారు.
చిరునామా మారిన వారు లేదా వేరే ప్రాంతంలో ఓటు నమోదై ఉన్న వారు ఆ వివరాలను ఫారంలో తప్పనిసరిగా నమోదు చేయాలని సూచించారు. అవసరమైన సమాచారం ఇవ్వకపోతే ఓటరు జాబితా నుంచి పేరు తొలగిపోయే అవకాశం ఉండవచ్చని ప్రజలను అప్రమత్తం చేశారు. ఎన్యూమరేషన్ ఫారాల పంపిణీ, సేకరణ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. సేకరించిన వివరాల డిజిటైజేషన్‌ను కూడా త్వరితగతిన పూర్తి చేసి ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులను తప్పకుండా పాటించాలని సూచించారు. ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియ విజయవంతం కావాలంటే అధికారులు, బూత్ స్థాయి సిబ్బందితో పాటు ప్రజలు కూడా పూర్తి సహకారం అందించాలని కలెక్టర్ బి. సత్యప్రసాద్ కోరారు. అర్హులైన ప్రతి ఓటరు పేరు జాబితాలో ఉండేలా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# సందీప్ కుటుంబానికి రాజ్‌గోపాల్ పరామర్శ

- ప్రమాదంలో మృతిచెందిన సందీప్‌కు నివాళి
- యాదయ్య దంపతులను ఓదార్చిన మునుగోడు ఎమ్మెల్యే
- రాజకీయాలకు అతీతంగా మానవత్వంతో వచ్చానన్న రాజ్‌గోపాల్



**యాదాద్రి భువనగిరి, జూలై 22 :** మోత్కూరు మండలం దత్తప్పగూడెంలో ఇటీవల జరిగిన ప్రమాదంలో మృతిచెందిన మాజీ ఎంపీటీసీ ఎలుగు యాదయ్య, పార్వతమ్మ దంపతుల కుమారుడు సందీప్ నివాసానికి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్‌గోపాల్ రెడ్డి వెళ్లి నివాళులర్పించారు. సందీప్ చిత్రపటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించిన అనంతరం యాదయ్య దంపతులను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ సందర్భంగా తీవ్ర భావోద్వేగానికి గురైన రాజ్‌గోపాల్ రెడ్డి, యాదయ్య కుటుంబంతో తనకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. నల్గొండ జిల్లా ఎమ్మెల్సీగా పనిచేసిన రోజుల నుంచే యాదయ్యతో తనకు సన్నిహిత పరిచయం ఉందని, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తగా ఆయన ఎంతో నిబద్ధతతో పనిచేశారని పేర్కొన్నారు. సందీప్ ఎంతో మంచివాడని, అతను ప్రమాదంలో మరణించడం అత్యంత దురదృష్టకరమని రాజ్‌గోపాల్ రెడ్డి అన్నారు. ప్రమాదం జరిగిన క్షణం నుంచి అతడిని కాపాడేందుకు అన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ ఫలితం లేకపోవడం బాధాకరమని చెప్పారు. సందీప్ మృతి తన కుటుంబ సభ్యుడిని కోల్పోయినంత బాధ కలిగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో కుమార్తెను, ఇప్పుడు కుమారుడిని కోల్పోయిన యాదయ్య, పార్వతమ్మ దంపతుల బాధ వర్ణనాతీతమని ఎమ్మెల్యే అన్నారు. అలాంటి దుఃఖాన్ని ఎవ్వరూ తీర్చలేరని, ఆ కుటుంబానికి ధైర్యం చెప్పేందుకే తాను వచ్చానని తెలిపారు. ఈ పరామర్శలో ఎలాంటి రాజకీయాలు లేవని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ఎవరూ ఆందోళన చెందవద్దని రాజ్‌గోపాల్ రెడ్డి సూచించారు. అందరూ సమన్వయంతో, ఐకమత్యంతో కలిసి పనిచేయాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ పరామర్శ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొ న్నారు. సందీప్‌కు నివాళులర్పించి, యాదయ్య కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ఈ కష్టకాలంలో అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

# సీసీటీవీ నెట్‌వర్క్ బలోపేతం



"నేను సైతం" కార్యక్రమంపై సమీక్ష నిర్వహించిన సీపీ
జియో ట్యాగింగ్, కేంద్ర పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి
ప్రజల భాగస్వామ్యంతో భద్రతా వ్యవస్థ విస్తరణకు చర్యలు

**హైదరాబాద్, జూలై 22 :** "నేను సైతం" కార్యక్రమంలో భాగంగా సైబరాబాద్ పోలీసు కమిషనర్ డాక్టర్ ఎం. రమేష్ ఆధ్వర్యంలో జిల్లాలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల జియో ట్యాగింగ్ పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రజల భాగస్వావ ్యంతో సీసీటీవీ నెట్‌వర్క్‌ను మరింత బలోపేతం చేసి భద్రతా వ్యవస్థను ఆధునికీక రించే అంశాలపై అధికారులతో చర్చించారు. సమావేశంలో ప్రస్తుతం అమలులో ఉన్న సీసీటీవీ వ్యవస్థ పనితీరును సమీక్షించిన సీపీ, డిజిటల్ వీడియో రికార్డర్‌ల స్థానంలో నెట్‌వర్క్ వీడియో రికార్డర్‌లను ఏర్పాటు చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఆధునిక సాంకేతికతను వినియోగించడం ద్వారా నిఘా వ్యవస్థ సామర్థ్యం మరింత పెరుగుతుందని తెలిపారు. సీసీటీవీ కెమెరాల జియో ట్యాగింగ్ ప్రక్రియను సమర్థవంతంగా పూర్తి చేయాలని సీపీ ఆదేశించారు. కెమెరాల ఖచ్చితమైన స్థాన వివరాలు నమోదు చేయడం వల్ల అవసరమైన సమయంలో పర్యవేక్షణ, విచారణ ప్రక్రియలు మరింత వేగంగా నిర్వహించే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. అన్ని సీసీటీవీ కెమెరాలను కేంద్ర స్థాయి పర్యవేక్షణ వ్యవస్థతో అనుసంధానం చేసే చర్యలను వేగవంతం చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమగ్ర పర్యవేక్షణ ద్వారా నేరాల నివారణతో పాటు అత్యవసర పరిస్థితుల్లో తక్షణ స్పందన అందించేందుకు ఈ వ్యవస్థ ఉపయోగపడుతుందని వివరించారు.
ప్రజల భాగస్వామ్యంతో సీసీటీవీ నెట్‌వర్క్‌ను విస్తరించడం పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని డాక్టర్ ఎం. రమేష్ తెలిపారు. వ్యాపార సంస్థలు, నివాస సముదాయాలు, ప్రజా ప్రదేశాల్లో మరిన్ని సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి ప్రజలు ముందుకు రావాలని కోరారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థంగా వినియోగిస్తూ ప్రజల సహకారంతో సురక్షిత సమాజ నిర్మాణానికి సైబరాబాద్ పోలీసులు కట్టుబడి ఉన్నారని సీపీ స్పష్టం చేశారు. "నేను సైతం" కార్యక్రమం ద్వారా భద్రతా వ్యవస్థను మరింత పటిష్ఠం చేసి నేరాల నియంత్రణలో మెరుగైన ఫలితాలు సాధించే దిశగా చర్యలు కొనసాగుతాయని తెలిపారు.

# 'మీ సురక్ష--సహచరి'పై అవగాహన

- స్వయం సహాయక సంఘం సభ్యుల పోలీస్ స్టేషన్ సందర్శన
- సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలపై అవగాహన
- ప్రజల భాగస్వామ్యంతో సురక్షిత సమాజ నిర్మాణమే లక్ష్యం




**హైదరాబాద్, జూలై 22 :** మల్కాజిగిరి పోలీసు కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "మీ సురక్ష--సహచరి" కార్యక్ర మంలో భాగంగా కొత్తపేట్ ప్రాంతానికి చెందిన "శ్రీ వైష్ణవి ఏఎల్ఎఫ్ఎస్" స్వయం సహాయక సంఘం సభ్యులు చైతన్యపురి పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు వారికి పోలీస్ స్టేషన్ విధులు, ప్రజలకు అందిస్తున్న సేవల గురించి వివరి ంచారు. సందర్శన సందర్భంగా సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాల్సిన అవసరంపై సభ్యులకు అవగాహన కల్పించారు. తెలియని వ్యక్తుల ఫోన్ కాల్స్, సందేశాలు, మోసపూరిత వెబ్‌సైట్లు, నకిలీ పెట్టుబడి పథకాల విషయ ంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. వ్యక్తిగత, బ్యాంకు వివరాలను ఎవరికీ వెల్లడించవద్దని హెచ్చరించారు.
మాదకద్రవ్యాల దుష్ప్రభావాలు, యువతపై వాటి ప్రభావం, సమాజంపై కలిగే ప్రతికూల పరిణామాల గురించి కూడా వివరించారు. మాదకద్రవ్యాల నిర్మూలనలో ప్రజల సహకారం ఎంతో అవసరమని, అనుమానాస్పద కార్యకల ాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. ఈవ్ టీజింగ్ వంటి ఘటనలను అరికట్టేందుకు మహిళలు నిర్భయంగా ఫిర్యాదు చేయాలని అధికారులు సూచి ంచారు. అత్యవసర పరిస్థితుల్లో విని యోగించాల్సిన సహాయ కేంద్రాల నంబర్లు, మహిళల భద్రతకు అందుబాటులో ఉన్న సేవల గురించి కూడా సభ్యులకు అవగాహన కల్పించారు. మల్కాజిగిరి పోలీసు కమిషనరేట్ ప్రజలకు చేరువయ్యే లక్ష్యంతో "మీ సురక్ష--సహచరి" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు అధిక ారులు తెలిపారు. ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై భద్రత, చట్టాలపై అవగాహన పెంపొ ందించడం ద్వారా నేరాల నివారణకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని పేర్కొన్నారు. ప్రజల భాగస్వామ్యంతో బాధ్యతాయుతమైన పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేసి సురక్షిత సమాజ నిర్మాణమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని అధికారులు తెలిపారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలను వివిధ ప్రాంతాల్లో నిరంతరం నిర్వహిస్తూ ప్రజల్లో భద్రతపై చైతన్యం పెంపొందించేందుకు చర్యలు కొనస ాగిస్తామని వెల్లడించారు.

# తిరిగి జట్టులోకి వచ్చిన కమిన్స్, హేజిల్‌వుడ్, లైయాన్

**• బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్‌కు**

**ఆస్ట్రేలియా జట్టు ప్రకటన**

ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ర్యాంకింగ్స్‌లో అగ్రస్థానంలో కొనసాగుతున్న ఆస్ట్రేలియా.. వరుసగా మూడోసారి డబ్ల్యూటీసీ ఫైనల్ చేరేందుకు ప్రణాళికలు రచిస్తోంది. ఇందులో భాగంగా స్వదేశంలో బంగ్లాదేశ్‌తో జరిగే రెండు టెస్టుల సిరీస్ కోసం బలమైన జట్టును బరిలోకి దింపుతోంది. వచ్చే నెలలో జరగనున్న ఈ మ్యాచ్‌లకు సంబంధించి క్రికెట్ ఆస్ట్రేలియా తాజాగా జట్టును ప్రకటించింది. ప్యాట్ కమిన్స్ సారథ్యంలో 13 మంది ఆటగాళ్లను ఎంపిక చేసింది. గాయం నుంచి కోలుకున్న జోష్ హేజిల్‌వుడ్, స్పిన్నర్ నాథన్ లైయాన్ తిరిగి జట్టులోకి వచ్చారు. ఆస్ట్రేలియా డబ్ల్యూటీసీ 2025–27లో భాగంగా స్వదేశంలో బంగ్లాదేశ్‌తో టెస్టు సిరీస్ ఆడనుంది. ఈ సిరీస్‌తో ఆ జట్టు సీనియర్లు పునరాగమనం చేయనున్నారు. గాయాల కారణంగా సుదీర్ఘ ఫార్మాట్‌కు దూరమైన ప్యాట్ కమిన్స్, జోష్ హేజిల్‌వుడ్, నాథన్ లైయాన్ బంగ్లా సిరీస్‌తో ఎంట్రీ ఇవ్వనున్నారు. ప్రస్తుతానికి 13 మందితో స్క్వాడ్‌ను ఎంపిక చేశామని, అవసరాన్ని బట్టి మార్పులు చేస్తామని, అందుకోసం తమ వద్ద చాలా ఆప్షన్లు ఉన్నాయని చీఫ్ సెలెక్టర్ జార్జ్ బెయిలీ పేర్కొన్నాడు.ప్రస్తుతం జరుగుతున్న ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ సైకిల్‌లో ఆస్ట్రేలియా, ఎనిమిది మ్యాచ్‌లలో ఏడు విజయాలు, ఒక ఓటమితో, 87.50 విజయ శాతంతో పాయింట్స్ టేబుల్‌లో అగ్రస్థానంలో ఉంది. బంగ్లాదేశ్ సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేసి.. అగ్రపీఠాన్ని మరింత పదిలం చేసుకోవాలని ఆ జట్టు భావిస్తోంది. ఆస్ట్రేలియా వచ్చే 8 నెలల వ్యవధిలో 14 టెస్టులు ఆడనుంది. ఇందులో భారత్ వేదికగా బోర్డర్ గవాస్కర్ ట్రోఫీ కూడా జరగనుంది. మరోవైపు బంగ్లాదేశ్ జట్టు 18 ఏళ్ల తర్వాత టెస్టులు



ఆడేందుకు ఆస్ట్రేలియాకు వెళ్తోంది. ఆగస్టు 13 నుంచి ఆగస్టు 26 వరకు ఇరుజట్ల మధ్య రెండు టెస్టుల సిరీస్ జరుగనుంది.బంగ్లాదేశ్‌తో టెస్ట్ సిరీస్ కోసం ఆస్ట్రేలియా జట్టు: ప్యాట్‌పాట్ కమిన్స్ (కెప్టెన్), స్కాట్ బోలాండ్, అలెక్స్ కేరీ, కామెరూన్ గ్రీన్, జోష్ హేజిల్‌వుడ్, ట్రావిస్ హెడ్, జోష్ ఇంగ్లిస్, మార్నస్ లాబుషేన్, నాథన్ లియాన్, స్టీవ్ స్మిత్, మిచెల్ స్టార్క్, జేక్ వెదరాల్డ్, బ్యూ వెబ్‌స్టర్

# కేఎల్ రాహుల్ బ్యాటింగ్ ఆర్డర్ మార్పుపై విమర్శలు

**• టీమిండియాపై**

**మాజీ కెప్టెన్ క్రిస్ శ్రీకాంత్ ఆగ్రహం**

లార్డ్స్ వేదికగా ఇంగ్లాండ్‌తో జరిగిన మూడో వన్డేలో కేఎల్ రాహుల్‌ను నంబర్ 6 స్థానంలో బ్యాటింగ్‌కు పంపడంపై భారత మాజీ కెప్టెన్ క్రిస్ శ్రీకాంత్ అసహనం వ్యక్తం చేశారు. ఈ మ్యాచ్‌లో 388 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో భారత్ 27 పరుగుల తేడాతో ఓడిపోయింది. దీంతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌ను 1–2తో కోల్పోయింది. తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడిన ఆయన.. రాహుల్ బ్యాటింగ్ స్థానాన్ని మార్చడంపై ప్రశ్నలు లేవనెత్తారు. "అంత భారీ లక్ష్యాన్ని ఛేదించేటప్పుడు ఎవరైనా కేఎల్ రాహుల్‌ను నంబర్ 6 స్థానంలో పంపుతారా? క్లిష్టమైన పరిస్థితుల్లో లక్ష్య ఛేదనలో అతడు జట్టుకు ఎన్నో విజయాలు అందించాడు కదా. రాహుల్ నంబర్ 6 లేదా 7 స్థానంలో బ్యాటింగ్ చేసే ఆటగాడా? ఇది చాలా అన్యాయం. అతడి బాడీ లాంగ్వేజ్ కూడా ఏదో ఆందోళనలో ఉన్నట్లుగా అనిపించింది" అని క్రిస్ శ్రీకాంత్ పేర్కొన్నారు. సంజూ శాంసన్, వైభవ్ సూర్యవంశీల విషయంలో ఎలాగైతే తప్పులు చేశారో ఇప్పుడు కేఎల్ రాహుల్ విషయంలోనూ అలాగే చేస్తున్నారు. ఒకవేళ లార్డ్స్ వన్డేలో కేఎల్ రాహుల్ నాలుగో స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చి ఉంటే 2023 ప్రపంచకప్ మాదిరిగా విరాట్ కోహ్లీకి తోడుగా నిలిచేవాడు. రాహుల్ వేగంగా పరుగులు రాబడతాడు. కానీ, మ్యాచ్ దాదాపు ముగిసిపోయిన తర్వాత అతడిని బ్యాటింగ్‌కు పంపారు. ఓవర్‌కు 15 పరుగులు అవసరమైనప్పుడు అక్షర్ పటేల్‌తో కలిసి రాహుల్ మ్యాచ్‌ను గెలిపిస్తాడా?" అని శ్రీకాంత్



ప్రశ్నించారు. కాగా భారత్ స్కోరు 304/4 వద్ద ఉన్నప్పుడు రాహుల్ బ్యాటింగ్‌కు వచ్చాడు. అప్పటికి ఓవర్‌కు దాదాపు 15 పరుగులు అవసరమయ్యాయి. ఈ సమయంలో జోఫ్రా ఆర్చర్ బౌలింగ్‌లో రాహుల్ ఔట్ అయ్యాడు. 12 బంతుల్లో 8 పరుగులు చేసి పెవిలియన్ చేరాడు. ఈ వన్డే సిరీస్‌లో రాహుల్ కేవలం రెండు మ్యాచ్‌లు మాత్రమే ఆడారు. తొలి వన్డేలో ఒక పరుగు చేసిన అతడు, లార్డ్స్‌లో జరిగిన సిరీస్ నిర్ణయాత్మక మ్యాచ్‌లో 12 పరుగులు చేశారు. గాయం కారణంగా రెండో వన్డేకు దూరమయ్యాడు.

# యూకే పిచ్‌లు సవాల్ విసురుతాయి

**అందుకే అక్కడ మేం ఓడిపోయాం**

**భారత యువ క్రికెటర్ తిలక్ వర్మ**

భారత క్రికెట్ జట్టులో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుని, ప్రస్తుతం జింబాబ్వే పర్యటనలో వైస్ కెప్టెన్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్న తెలుగు కుర్రాడు తిలక్ వర్మ విదేశీ పర్యటనలపై ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. అంతర్జాతీయ స్థాయిలో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తున్నప్పుడు అభిమానుల నుంచి భారీ అంచనాలు ఉంటాయని చెప్పాడు. ఇదే సమయంలో జట్టు యాజమాన్యం నుంచి బాధ్యతలు ఉంటాయని తెలిపాడు. ఇటీవల ముగిసిన ఐర్లాండ్, ఇంగ్లాండ్ పర్యటనలలో వాతావరణం, పిచ్ పరిస్థితులు ఎంతో భిన్నంగా ఉన్నాయని తిలక్ అభిప్రాయపడ్డాడు. కాగా గత రెండేళ్లలో అంటే టీ20 ప్రపంచకప్ 2024 జరిగిన తర్వాత, భారత జట్టు ఆడిన మ్యాచ్‌లలో మెజారిటీ ఆసియా ఖండంలోనే జరిగాయి. ఈ పరిస్థితుల్లో స్వదేశీ పిచ్‌లతో పాటు ఉపఖండంలోని అనుకూలమైన మైదానాల్లో



ఎక్కువగా ఆడిన తర్వాత, నేరుగా విదేశీ పరిస్థితులకు మారి అక్కడ ఆడటం సవాల్‌తో కూడుకున్న విషయమని తిలక్ వర్మ అన్నాడు. ముఖ్యంగా ఇంగ్లాండ్, ఐర్లాండ్ వంటి దేశాల్లో బంతి అనూహ్యంగా స్వింగ్ అవ్వడం, సీమ్ కావడం వల్ల బ్యాటర్లు తమ శైలిని మార్చుకోవాల్సి వస్తుందని అతడు వెల్లడించాడు. ఇదే సమయంలో ఇంగ్లాండ్ జట్టును తిలక్ వర్మ ప్రశంసించాడు. టీ20 ప్రపంచకప్ సెమీఫైనల్స్ వరకు వెళ్లిన ఇంగ్లాండ్ ఎంత అత్యుత్తమమైన జట్టో అందరం చూశామని అతడు గుర్తు చేశాడు. అంతటి పటిష్టమైన జట్టును, వారి సొంత గడ్డపై ఎదుర్కోవడం సవాల్ విసురుతుందని వివరించాడు. విదేశీ వేదికలపై అగ్రశ్రేణి జట్లతో ఆడేటప్పుడు దక్కే అనుభవం యువ ఆటగాళ్లకు భవిష్యత్‌లో ఉపయోగపడుతుందని.. సవాళ్లను ఎదుర్కొనే మానసిక దృఢత్వాన్ని పెంచుతుందని పేర్కొన్నాడు. ప్రస్తుతం జింబాబ్వే పర్యటనలో ఉన్న భారత యువ జట్టుకు తిలక్ వర్మ వైస్ కెప్టెన్‌గా ఉన్నాడు. ఈ పర్యటన ద్వారా మళ్లీ పాత ఫామ్‌ను అందుకోవాలని చూస్తున్నాడు. విదేశీ పర్యటనలలో ఎదురైన ఓటములు, కష్టమైన పరిస్థితుల నుంచి పాఠాలు నేర్చుకుని.. మెరుగ్గా రాణిస్తామని ధీమా వ్యక్తం చేశాడు. ఐర్లాండ్ చేతిలో 0–2, ఇంగ్లాండ్ చేతిలో 0–4 తేడాతో భారత్.. టీ20 సిరీస్‌లలో




# వైభవ్ ఆటగాడిని చూడలేదు

**• సూర్యవంశీపై హర్భజన్ సింగ్ ప్రశంసల జల్లు**

టీమిండియా టీనేజ్ సెన్సేషన్ వైభవ్ సూర్యవంశీపై మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్ ప్రశంసల జల్లు కురిపించాడు. వైభవ్ లాంటి ఆటగాడిని తాను ఇప్పటివరకు చూడలేదని కొనియాడాడు. వైభవ్ అత్యంత ప్రతిభావంతమైన ఆటగాడని, గతంలో ఏ ఆటగాడు సాధించని ఘనతను అందుకుంటున్నాడని కితాబిచ్చాడు.ఇంగ్లండ్ పర్యటనలో అంతర్జాతీయ అరంగేట్రం చేసిన వైభవ్ సూర్యవంశీ మరో కీలక పోరుకు సిద్ధమయ్యాడు. ఇంగ్లండ్‌తో వరుసగా మూడు మ్యాచ్‌ల్లో విఫలమైన వైభవ్.. జింబాబ్వేతో మూడు టీ20ల సిరీస్‌లో బరిలోకి దిగనున్నాడు. గురువారం హరారే వేదికగా జరిగే మ్యాచ్‌తో ఈ సిరీస్‌కు తెరలేవనుంది. ఈ సిరీస్ నేపథ్యంలో జియోస్టార్ షోలో మాట్లాడిన హర్భజన్ సింగ్.. వైభవ్ సూర్యవంశీ ఫియర్‌లెస్ బ్యాటింగ్ గురించి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు.ప్రస్తుతం వైభవ్ సూర్యవంశీ ఆడుతున్నట్లు గతంలో ఎవరూ ఆడలేదు. అతను అసాధారణ నైపుణ్యం కలిగిన ప్లేయర్. ఇలాంటి ఆటగాడిని నేను ఇప్పటి వరకు చూడలేదు. ఒకప్పటి యువతకు.. ఇప్పటి కుర్రాళ్లకు మధ్య ఉన్న ప్రధాన వ్యత్యాసం మీడియా, సోషల్ మీడియా. అప్పట్లో కూడా ఇలాంటి ఆటగాళ్లు ఉన్నారేమో. కానీ ఈ రోజుల్లో సోషల్ మీడియా ద్వారా ఎక్కువగా వెలుగులోకి వస్తున్నారు.ఫియర్‌లెస్ మనస్తత్వం, తమకు నచ్చే విధంగా ఆడే ఆటగాళ్లను జనాలు అంగీకరించడమే ఆటలో వచ్చిన అతి పెద్ద మార్పు.'అని హర్భజన్ సింగ్ పేర్కొన్నాడు.వైభవ్ ఐపీఎల్ అరంగేట్రానికి ముందు జరిగిన ఓ సంఘటనను కూడా హర్భజన్ సింగ్ ఈ సందర్భంగా గుర్తు చేశాడు. 'రాజస్థాన్ రాయల్స్ కోచ్‌గా రాహుల్ ద్రవిడ్ ఉన్న సమయంలో వైభవ్ సూర్యవంశీని తొలి బంతిని ఎలా ఆడుతావు? అని అడిగాడు. దానికి వైభవ్.. అది నా జోన్‌లో ఉంటే సిక్స్ బాదుతానని బదులిచ్చాడు. అన్నట్లుగానే శార్దూల్ ఠాకూర్ బౌలింగ్‌లో తొలి బంతినే సిక్స్ బాది తన ఐపీఎల్ కెరీర్‌ను ఘనంగా ప్రారంభించాడు. ఇది వైభవ్ ఫియర్‌లెస్ మనస్తత్వాన్ని తెలియజేస్తోంది'అని తెలిపాడు. తన కెరీర్‌లో సచిన్ టెండూల్కర్ ఇచ్చిన సలహాను ఎప్పటికీ మర్చిపోనని హర్భజన్ సింగ్ గుర్తు చేసుకున్నాడు. 'క్రికెట్ గాడ్ సచిన్ టెండూల్కర్ నాకు ఇచ్చిన సలహాను నేను ఎప్పటికీ మర్చిపోను.'నీ క్రికెట్ ప్రయాణంలో ఎన్నో ఆటంకాలు ఎదురవుతాయి. ఎన్నో విషయాలు నీ దారిలోకి వస్తాయి. కానీ ఎటువైపు నీ మనసును మళ్లించకుండా ఆటపై మాత్రమే దృష్టిని పెట్టాలి. ఇలా కొనసాగితేనే ఈ ప్రపంచంలో నిన్ను ఎవరూ ఆపలేరు. నువ్వు ఏది అవ్వాలనుకున్నా.. ఏది చేయాలనుకున్నా.. నువ్వు సరైన మార్గంలో నడిస్తేనే.. అన్ని రకాల గౌరవం, కీర్తిని పొందుతావు.'అని సచిన్ పాజీ నాకు చెప్పాడు.'అని హర్భజన్ సింగ్ పేర్కొన్నాడు. ఇదే సలహాను వైభవ్ సూర్యవంశీతో పాటు ఈ తరం యువ ఆటగాళ్లకు ఇవ్వాలనుకుంటున్నాను. 'ఆటపైనే ఫోకస్ పెట్టాలి. ఆట కంటే మనం పెద్ద కాదనే విషయాన్ని గ్రహించాలి. ఈ ఆట వల్లే మనం ఈ స్థాయికి వచ్చామనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. నీ వైఖరి సరిగ్గా లేకపోతే.. ఈ ఆట ఏంత ఇచ్చిందో అంతే వేగంగా వెనక్కి తీసుకుంటుంది.'అని హర్భజన్ సింగ్ హెచ్చరించాడు.

# నేటి నుంచి కామన్‌వెల్త్ క్రీడలు

**• 11 రోజులు, 10 క్రీడాంశాలు, 215 మెడల్ ఈవెంట్స్**




**గ్లాస్గో (స్కాట్లాండ్) :** స్కాట్లాండ్‌లోని పోర్ట్‌నగరం కామన్‌వెల్త్ క్రీడలకు స్పోర్ట్స్ క్యాపిటల్‌గా మారింది!. 2014లో కామన్‌వెల్త్ క్రీడలకు ఆతిథ్యం ఇచ్చిన గ్లాస్గో నగరం.. 2026 క్రీడల ఆతిథ్యం నుంచి ఆస్ట్రేలియా తప్పుకోవటం మరోసారి నిర్వహణ బాధ్యతలను తీసుకుంది. ఆర్థిక సవాళ్లు, నిర్వహణ వ్యయ భారం కామన్‌వెల్త్ క్రీడలను కళ తప్పేలా చేశాయి. 11 రోజులు, 10 క్రీడాంశాలు, 215 మెడల్ ఈవెంట్లతో నేటి నుంచి కామన్‌వెల్త్ క్రీడలు ఆరంభం కానున్నాయి. బ్రిటీష్ పాలిత దేశాలు పోటీపడే ఈ క్రీడల్లో ఈసారి 74 దేశాల నుంచి సుమారు 3 వేల మంది క్రీడాకారులు పోటీపడుతున్నారు. నేటి ఆరంభ వేడుకలతో పోటీలు ప్రారంభం కానుండగా.. ఆగస్టు 2న ముగింపు వేడుకలతో క్రీడలు ముగియనున్నాయి. 2022లో బర్మింగ్‌హామ్ కామన్‌వెల్త్ క్రీడల్లో 20 క్రీడాంశాలు ఉండగా.. తాజాగా గ్లాస్గోలో వాటిని 10కు కుదించారు. బాస్కెట్‌బాల్, ఆర్టిస్టిక్స్ జిమ్నాస్టిక్స్, అథ్లెటిక్స్, బౌల్స్, బాక్సింగ్, జూడో, నెట్‌బాల్, స్విమ్మింగ్, ట్రాక్ సైక్లింగ్, వెయిట్‌లిఫ్టింగ్‌లో 74 దేశాల క్రీడాకారులు పోటీపడనున్నారు. పారా విభాగంలో ఆరు క్రీడాంశాల్లో పోటీలు జరుగుతాయి. తొలి రోజు పోటీల్లో బౌల్స్, పారా బౌల్స్ ఈవెంట్లు జరుగనున్నాయి. గ్లాస్గో కామన్‌వెల్త్ క్రీడలకు భారత్ 125 మందితో కూడిన బలమైన జట్టును పంపిస్తోంది. ఒలింపిక్ పతక విజేతలు నీరజ్ చోప్రా, మీరాబాయి చాను వంటి మేటి అథ్లెట్లు గ్లాస్గోలో బరిలోకి దిగుతున్నారు.




# సింధు, సేన్ ముందంజ

**చాంగ్జౌ :** జపాన్ ఓపెన్ టైటిల్ గెలిచిన జోష్‌లో ఉన్న స్టార్ షట్లర్ పీవీ సింధు.. చైనా ఓపెన్‌నూ విజయంతో ఆరంభించింది. మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో సింధు.. 21–14, 9–21, 21–10తో భారత్‌కే చెందిన యువ షట్లర్ ఉన్నతి హుడాను ఓడించి ప్రిక్వార్టర్స్‌కు చేరుకుంది.పురుషుల సింగిల్స్‌లో లక్ష్యసేన్.. 22–20, 15–21, 21–14తో యుశి టనాక (జపాన్)ను చిత్తుచేశాడు. మరో పోరులో భారత యువ సంచలనం ఆయుష్ శెట్టి.. 21–17, 5–21, 21–17తో ప్రపంచ 11వ ర్యాంకర్ అల్వి ఫర్హాన్ (ఇండోనేషియా)కు షాకిచ్చాడు. మిక్స్‌డ్ డబుల్స్‌లో ధ్రువ్ కపిల–తనీషా క్రాస్టో జంటతో పాటు మెన్స్ డబుల్స్‌లో అర్జున్–హరిహరన్ జోడీ తొలి రౌండ్‌కే ఇంటిబాట పట్టింది.

# ఇంటర్‌లోనే లవ్‌లో పడ్డ రాజమౌళి

స్టార్ డైరెక్టర్‌గా ఉన్నత శిఖరాలకి ఎదిగిన రాజమౌళి కూడా ఒకప్పుడు సాధారణ విద్యార్థే. అయితే ఆయన గతంలో చెప్పిన తన తొలి ప్రేమ జ్ఞాపకాలు మరోసారి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.ఒక పాత ఇంటర్వ్యూలో రాజమౌళి తన ఇంటర్ రోజుల గురించి ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న సమయంలో తన క్లాస్‌లో ఉన్న ఓ అమ్మాయిని ఎంతో ఇష్టపడినట్లు ఆయన వెల్లడించారు. అయితే ఆమెపై ఉన్న అభిమానాన్ని లేదా ప్రేమను నేరుగా చెప్పే ధైర్యం మాత్రం తనకు ఎప్పుడూ రాలేదని చెప్పారు.తనకు ఆ అమ్మాయి అంటే ఇష్టమని క్లాస్‌లోని దాదాపు అందరికీ తెలుసని, స్నేహితులు కూడా ఆ విషయంపై తనను ఆటపట్టించేవారని గుర్తుచేసుకున్నారు. అయినప్పటికీ ఏడాది మొత్తం గడిచిపోయే వరకు ఆమెతో మాట్లాడే అవకాశం రాలేదని తెలిపారు.చివరికి విద్యా సంవత్సరం ముగిసే సమయానికి ఒక్కసారి ధైర్యం చేసి ఆమెతో మాట్లాడానని చెప్పారు. తన ముందు కూర్చున్న ఆ అమ్మాయిని పేరు పెట్టి పిలుస్తూ 'ట్యూషన్ ఫీజు కట్టావా?' అని మాత్రమే అడిగానని తెలిపారు. ఆమె ఒక్కసారిగా వెనక్కి తిరిగి తన వైపు చూసిన ఆ క్షణం ఇప్పటికీ తన మదిలో నిలిచిపోయిందని, ఆ ఒక్క చూపు కోసం చాలా రోజులుగా ఎదురుచూశానని రాజమౌళి భావోద్వేగంగా చెప్పుకొచ్చారు.ఆ సంఘటన జరిగినప్పుడు రాజమౌళి ఏలూరులో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్నారని తెలుస్తోంది. అనంతరం కొంతకాలం చదువుకు విరామం ఇచ్చిన ఆయన, తర్వాత ఇంటర్ రెండో సంవత్సరం పూర్తి చేశారు. ఆ తర్వాత సినీ రంగంలో అడుగుపెట్టి రచయితగా, దర్శకుడిగా తన ప్రయాణాన్ని ప్రారంభించారు. సినీ పరిశ్రమలో స్థిరపడిన తర్వాత తమ కుటుంబానికి సన్నిహితంగా ఉన్న కుటుంబానికి చెందిన ఫ్యాషన్ డిజైనర్ రమను ప్రేమ వివాహం చేసుకున్నారు. అప్పటి నుంచి రమ ఆయన వ్యక్తిగత జీవితంలోనే కాకుండా వృత్తిపరమైన ప్రయాణంలోనూ ఎంతో సపోర్ట్‌గా నిలుస్తున్నారు.






# రంభ ఊర్వశి మేనక నుంచి సాంగ్ విడుదల

అల్లరి నరేశ్ ప్రధానపాత్రలో తెరకెక్కుతోన్న చిత్రం 'రంభ ఊర్వశీ మేనక'. చంద్రమోహన్ చింతడ దర్శకత్వంలో రానున్న ఈ సినిమాలో సురభి కథానాయికగా కనిపించనున్నారు. సెప్టెంబర్ 4న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా ఈ సినిమాలోని 'నా కంటి మీద కునుకే'అంటూ సాగే పాటను విడుదల చేశారు. భాస్కరభట్ల రవికుమార్ లిరిక్స్ అందించిన ఈ పాటను ధనుంజయ్ ఆలపించారు.

# స్పిరిట్ 40శాతం షూటింగ్ పూర్తి


## కీలక అప్‌డేట్ ఇచ్చిన సందీప్ వంగా




పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ హీరోగా దర్శకుడు సందీప్ రెడ్డి వంగా తెరకెక్కిస్తున్న అత్యంత ప్రతిష్ఠాత్మక చిత్రం స్పిరిట్ పై అభిమానుల్లో రోజురోజుకూ అంచనాలు పెరుగుతున్నాయి. సినిమా ప్రకటించిన నాటి నుంచి ప్రతి అప్డేట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, తాజాగా దర్శకుడు సందీప్ రెడ్డి వంగా షూటింగ్ పురోగతిపై కీలక సమాచారం వెల్లడించారు. అమెరికాలోని నార్త్ కరోలినాలో జరిగిన తెలంగాణ అమెరికన్ తెలుగు అసోసియేషన్ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సందీప్ రెడ్డి వంగా, అభిమానులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 'స్పిరిట్' అప్డేట్‌ను పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ దర్శకుడు రామ్ గోపాల్ వర్మ కూడా పాల్గొన్నారు. వేదికపై మాట్లాడిన సందీప్ రెడ్డి వంగా, 'స్పిరిట్' చిత్రీకరణ ఇప్పటికే 40 శాతం పూర్తయిందని వెల్లడించారు. అంతేకాదు, ఈ సినిమా ప్రతి ప్రేక్షకుడికి నచ్చేలా రూపొందిస్తున్నామని, ప్రభాస్ అభిమానుల అంచనాలకు ఏమాత్రం తగ్గకుండా ఉంటుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. సందీప్ చేసిన ఈ ప్రకటనతో ప్రభాస్ అభిమానులు సోషల్ మీడియాలో సంబరాలు చేసుకుంటున్నారు. సినిమా షూటింగ్ వేగంగా సాగుతుండటంతో విడుదలపై కూడా త్వరలో మరిన్ని అధికారిక ప్రకటనలు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ చిత్రంలో ప్రభాస్ ఓ పవర్‌ఫుల్ ఐపీఎస్ అధికారిగా కనిపించనున్నట్లు సమాచారం. అకాడమీ టాపర్‌గా ఎదిగిన ఓ పోలీస్ అధికారి జీవితంలో జరిగే అనూహ్య పరిణామాలు, అతనిపై వచ్చిన ఆరోపణలు, వాటి వెనుక ఉన్న అసలు నిజం కథలో కీలకంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. ప్రభాస్ సరసన బాలీవుడ్ నటి తృప్తి డిమ్రి హీరోయిన్‌గా నటిస్తుండగా, ప్రకాష్ రాజ్, వివేక్ ఒబెరాయ్, కాంచన తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. టీ-సిరీస్, భద్రకాళి పిక్చర్స్ సంస్థలు సంయుక్తంగా ఈ భారీ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి.

# సంక్రాంతి బరి నుంచి చిరు తప్పుకున్నారా ?

ఒకప్పుడు సంక్రాంతి అంటే తెలుగు సినీ పరిశ్రమకు పెద్ద పండుగగా భావించేవారు. ఆ సీజన్‌లో సినిమా విడుదలైతే భారీ వసూళ్లు ఖాయమనే నమ్మకం నిర్మాతలు, డిస్ట్రిబ్యూటర్లలో ఉండేది. కానీ గత కొన్నేళ్లుగా పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. ఒకేసారి పలువురు స్టార్ హీరోల సినిమాలు బరిలోకి దిగుతుండటంతో థియేటర్ల కోసం తీవ్ర పోటీ నెలకొంటోంది. ఫలితంగా స్క్రీన్లు పంచు కోవాల్సి రావడం, కలెక్షన్లు విడిపోవడం వల్ల ఆశించిన స్థాయిలో లాభాలు రావడం లేదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో మెగాస్టార్ చిరంజీవి హీరోగా దర్శకుడు బాబీ తెరకెక్కిస్తున్న భారీ చిత్రంపై ఓ ఆసక్తికర ప్రచారం సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతోంది. మొదట ఈ సినిమాను సంక్రాంతి కానుకగా విడుదల చేయాలని చిత్రబృందం భావించినప్పటికీ, ప్రస్తుతం ఆ నిర్ణయాన్ని పునఃసమీక్షిస్తున్నట్లు టాలీవుడ్‌లో వార్తలు వినిపిస్తున్నాయి. భారీ బడ్జెట్‌తో రూపొందుతున్న ఈ చిత్రానికి బాక్సాఫీస్ వద్ద గరిష్ట స్థాయిలో వసూళ్లు రావాలంటే పోటీ లేకుండా సోలోగా విడుదల చేయడం ఉత్తమమనే ఆలోచనలో నిర్మాతలు ఉన్నట్లు సమాచారం. సంక్రాంతి సమయంలో కనీసం రెండు లేదా మూడు పెద్ద సినిమాలు విడుదలయ్యే అవకాశాలు ఉండటంతో, కలెక్షన్లపై ప్రభావం పడే అవకాశం ఉందని విశ్లేషిస్తున్నారట. అందుకే సంక్రాంతి రేసు నుంచి తప్పుకుని సమ్మర్ లేదా మరో అనుకూలమైన ఫెస్టివల్ సీజన్‌లో సినిమాను విడుదల చేసే అంశంపై అంతర్గతంగా చర్చలు జరుగుతున్నాయని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ వినిపిస్తోంది. అయితే ఈ ప్రచారాలపై చిత్రబృందం నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.



# వారానికి 4 రోజులే పనా?.. భారతదేశానికి అది సాధ్యం కాదు: నటుడు విక్రాంత్ మాస్సే


ఉత్తర యూరప్ దేశాల్లో మాదిరిగా వారానికి నాలుగు రోజులే పనిచేసే 'ఫోర్-డే వర్క్ వీక్' నమూనా ప్రస్తుతానికి భారతదేశానికి అస్సలు సరిపడదని ప్రముఖ నటుడు విక్రాంత్ మాస్సే అభిప్రాయపడ్డారు. తన రాబోయే వెబ్ సిరీస్ 'ముసాఫిర్ కేఫ్' ప్రమోషన్ల సందర్భంగా ఇచ్చిన ఒక ఇంటర్వ్యూలో ఆయన పనివేళలు, వర్క్ లైఫ్ బ్యాలెన్స్‌పై తన స్పష్టమైన అభిప్రాయాలను పంచుకున్నారు. మనది ఇంకా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ అని, యువ ప్రతిభ కలిగిన ఈ ప్రజాస్వామ్య దేశం అనుకున్న లక్ష్యాలను చేరుకోవడానికి వచ్చే 40 నుంచి 50 ఏళ్ల పాటు ఎంతో కష్టపడి పనిచేయాల్సిన అవసరం ఉందని ఆయన నొక్కి చెప్పారు.ముఖ్యంగా వినోద పరిశ్రమ గురించి మాట్లాడిన విక్రాంత్, సినీ నిర్మాణం అత్యంత వ్యయంతో కూడుకున్న వ్యవహారమని వ్యాఖ్యానించారు. షూటింగ్‌లో 12 గంటల షిఫ్ట్ ఉన్నప్పటికీ, నిజానికి కేవలం నాలుగు లేదా ఐదు గంటలు మాత్రమే కెమెరా ముందు పనిచేస్తామని వివరించారు. బడ్జెట్ పరిమితులు, ప్రాక్టికల్ పరిస్థితుల కారణంగా కొన్నిసార్లు 16 నుంచి 17 గంటలు కూడా పనిచేయాల్సి వస్తుందని తెలిపారు. రుచిర్ అరుణ్ దర్శకత్వంలో మహిమా మక్వానా, వేదిక పింటోలతో కలిసి విక్రాంత్ నటించిన ప్రేమకథా చిత్రం 'ముసాఫిర్ కేఫ్' జులై 24న నెట్‌ఫ్లిక్స్ ఓటీటీలో విడుదల కానుంది. ఇందులో చందర్ పాత్రలో తన నటన కొత్త భావోద్వేగాలను ఆవిష్కరిస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.



# విజయ్ 'జన నాయగన్'పై అనిల్ రావిపూడి ఆసక్తికర వ్యాఖ్యలు


తమిళనాడు ముఖ్యమంత్రి, స్టార్ హీరో విజయ్ నటించిన పొలిటికల్ డ్రామా 'జన నాయగన్' చిత్రంపై టాలీవుడ్ ప్రముఖ దర్శకుడు అనిల్ రావిపూడి చేసిన వ్యాఖ్యలు ప్రస్తుతం తెలుగు, తమిళ సినీ వర్గాల్లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. ఈ సినిమాపై ఆయన తన అభిప్రాయాలను పంచుకోవడంతో సోషల్ మీడియా వేదికగా నెటిజన్లు దీనిపై జోరుగా చర్చిస్తున్నారు.అనిల్ రావిపూడి మాట్లాడుతూ, 'జన నాయగన్' చిత్రంపై తనకున్న అంచనాలను వెల్లడించారు. ఈ ప్రాజెక్టుకు సంబంధించిన పలు అంశాలు ప్రేక్షకుల్లో తీవ్ర కుతూహలాన్ని పెంచుతున్నాయని ఆయన అభిప్రాయపడ్డారు. విజయ్ సినిమాపై మరో పరిశ్రమకు చెందిన ప్రముఖ దర్శకుడు ఈ విధంగా స్పందించడం ప్రాధాన్యత సంతరించుకుంది. నందమూరి బాలకృష్ణ, అనిల్ రావిపూడి కాంబినేషన్‌లో వచ్చిన 'భగవంత్ కేసరి' చిత్రమే ఈ సినిమాకు స్ఫూర్తి అని దర్శకుడు హెచ్. వినోద్ పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యలపై స్పందించిన అనిల్ రావిపూడి భగవంత్ కేసరిలోని కొన్ని సన్నివేశాలను మాత్రమే 'జన నాయగన్' కోసం తీసుకున్నారని స్పష్టం చేశారు. విజయ్ స్టార్‌డమ్‌కు తగిన రీతిలో దర్శకుడు వినోద్ ఈ చిత్రాన్ని అత్యద్భుతంగా తెరకెక్కించారని ఆయన కొనియాడారు.






# నన్ను అపార్థం చేసుకున్నారు

## నాకెలాంటి సర్జరీ జరగలేదన్న బిగ్‌బి



బాలీవుడ్ మెగాస్టార్ అమితాబ్ బచ్చన్ ఇటీవల చేసిన సోషల్ మీడియా పోస్ట్ దేశవ్యాప్తంగా ఆందోళనకు గురిచేసిన సంగతి తెలిసిందే. శస్త్రచికిత్స, ఐసీయూ, కోలుకునే పక్రియ గురించి ఆయన చేసిన వ్యాఖ్యలతో అమితాబ్‌కు సర్జరీ జరిగిందని అభిమానులు భావించారు. అయితే ఈ ప్రచారాలపై తాజాగా ఆయన స్వయంగా స్పందిస్తూ పూర్తి క్లారిటీ ఇచ్చారు. బిగ్ బీ తన బ్లాగ్‌లో శస్త్రచికిత్స అనంతరం కోలుకోవడం ఎంత కష్టమో వివరిస్తూ ఓ పోస్ట్ చేశారు. దీంతో ఆయన ఇటీవల ఆస్పత్రిలో చికిత్స పొందారని, సర్జరీ చేయించుకున్నారని వార్తలు వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఆ పోస్టు వెనుక అసలు ఉద్దేశాన్ని అమితాబ్ వివరించారు. నాకు ఎలాంటి శస్త్రచికిత్స జరగలేదు. నేను పూర్తిగా ఆరోగ్యంగానే ఉన్నాను. నా పోస్ట్‌ను చాలా మంది తప్పుగా అర్థం చేసుకున్నారు అని ఆయన స్పష్టం చేశారు. శస్త్రచికిత్స తర్వాత ఐసీయూ నుంచి ఇంటికి వచ్చిన వ్యక్తి ఎదుర్కొనే క్లిష్ట పరిస్థితులను కేవలం ఒక ఉదాహరణగా మాత్రమే ప్రస్తావించానని చెప్పారు. ఇటీవల జరిగిన అర్జెంటీనా?స్పెయిన్ ఫిఫా మ్యాచ్‌ను ఉద్దేశించే ఆ వ్యాఖ్యలు చేశానని అమితాబ్ వెల్లడించారు. ఒక ఛాంపియన్ ఓడిపోయిన తర్వాత తిరిగి నిలబడటం ఎంత కష్టమో చెప్పాలనుకున్నాను. ఫిఫా ఫైనల్‌లో స్పెయిన్ చేతిలో అర్జెంటీనా ఓడిన తర్వాత మెస్సి పరిస్థితిని ఊహించుకుని ఆ పోస్ట్ రాశాను. కానీ, అది నా ఆరోగ్యానికి సంబంధించినదిగా అందరూ భావించారు అని వివరించారు. అమితాబ్ ఇచ్చిన ఈ వివరణతో అభిమానులు ఊపిరిపీల్చుకున్నారు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com